/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | శనివారం • 11-2-2023 • సంపుటి:7 • సంచిక:12 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

మాఘ మాసం, శనివారం, తిథి : పంచమి ఉ.9.08 వరకు, నక్షత్రం: చిత్తా ,మ :12.18 వరకు, వర్జ్యం: ఉ.07.27-09.06 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.19-09.05 వరకు, రాహుకాలం: మ.9.39-11.04 వరకు

## ఇస్రో శాస్త్రవేత్తల మరో ఘనత

**నింగిలోకి దూసుకెళ్లిన ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్**

**ప్రయోగం విజయవంతం అయినట్లు ప్రకటన**



2

## ఆపరేషన్ దోస్త్

- భూకంప ప్రాంతాల్లో జోరుగా సహాయక చర్యలు
- నిరంతరంగా శ్రమిస్తున్న భారత బృందాలు
- భారత్ ఆర్మీ సేవలను కొనియాడిన టర్కీ మహిళ



2

## రాజస్థాన్ అసెంబ్లీలో గందరగోళం

**పాత బడ్జెట్‌ను చదివిన సీఎం**

**సీఎం గెహ్లాట్ బడ్జెట్ ప్రసంగంపై బిజెపి విమర్శలు**

**పాత బడ్జెట్ కాపీని చదువుతున్నారని ఎద్దేవా**



జయపుర, ఫిబ్రవరి 10 : రాజస్తాన్ అసెం బ్లీ శుక్రవారం రసాభాసగా మారింది. రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రతిపక్ష బిజెపి నిరసనలు వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి గెహ్లాట్ బడ్జెట్‌ను చదువుతుండగా.. అది పాత బడ్జెట్ అం టూ బిజెపి ఆరోపిస్తూ.. ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేశారు. ముఖ్య మంత్రి తప్ప మరెవరూ బడ్జెట్ కాపీని పొందకూ డదని, అయితే బడ్జెట్ ..మిగతా 2లో

# గిరిజనుల హక్కులు కాపాడాల్సిందే

- పోడుభూములపై తమది ప్రత్యేక విధానం
- నెలాఖరులో పోడు భూముల పంపిణీ ప్రారంభిస్తాం
- పంపిణీ చేశాక రైతుబంధు, విద్యుత్, సాగునీటి సౌకర్యం కల్పిస్తాం
- అడవులను నరికి ఎడారిగా మారుస్తున్నారు
- గుత్తికోయలతో అడవులను నరికి వేయిస్తున్నారు
- 11.5 లక్షల ఎకరాల పోడు పంపిణీకి సిద్ధం
- దళితబంధు తరహాలో గిరిజనబంధు
- అసెంబ్లీలో వెల్లడించిన సీఎం కేసీఆర్



హైదరాబాద్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) : పోడు భూములపై తమకు ప్రత్యేక విధానం ఉందని సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో 66 లక్షల ఎకరాల అటవీ భూములు ఉన్నాయని చెప్పారు. అటవీ భూములపై ఇప్పటికే నివేదికలు సిద్ధమయ్యాయని వెల్లడించారు. అన్ని పార్టీల నేతలు ఒప్పుకుంటే 11.5 లక్షల ఎకరాలు పంపిణీ చేస్తామన్నారు. గుత్తికోయలను తీసుకువచ్చి అడవులను నరికివేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అటవీ అధికారులపై దాడులు సరికాదన్నారు. గిరిజను లకు గత పాలకులు చేసిన మోసాలు అందరికీ తెలుసన్నారు. పోడుభూములపై ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభలో ప్రకటన చేశారు. పోడుభూములపై ప్రతి సారి రాజకీయం చేయడం సరికాదని ముఖ్యమంత్రి సూచించారు. పోడు భూములు అనేవి హక్కు కాదు దురాక్రమణ అని స్పష్టం చేశారు ..మిగతా 2లో

## డబుల్ ధమాకా

- ఒకేసారి పట్టాలెక్కిన రెండు వందే భారత్ రైళ్లు!
- పచ్చజెండా ఊపిన ప్రధాని



ముంబయి, ఫిబ్రవరి 10 : దేశంలోని పలు ముఖ్య నగరాల మధ్య రైల్వేశాఖ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నడుపుతున్నవందే భారత్ రైళ్లకు విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఎనిమిది సెమీ హైస్పీడ్ రైళ్లను ప్రారంభించగా.. తాజాగా ఒకే రోజు రెండు రైళ్లకు ప్రధాని నరేంద్ర మోదీ పచ్చజెండా ఊపారు. అత్యాధునిక హంగులు, విమానం తరహాలో పలు సేవలందిస్తున్న ఈ వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లను మహారాష్ట్రలోని ముంబయిలో ఛత్రపతి శివాజీ మహా రాజ్ టెర్మినస్ నుంచి ప్రధాని ప్రారంభించారు. ముంబయి-పుణె-సోలాపూర్ మధ్య ఒక రైలు సేవలందించనుండగా.. ముంబయి-నాసిక్ రోడ్- షిర్డీకి మరో రైలు నడవనుంది. ఈ రైళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహారాష్ట్ర సీఎం ఏక్నాథ్ శిందే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్, కేంద్ర ..మిగతా 2లో

## మోదీ డాక్యుమెంటరీ వివాదం

**బీబీసీ బ్యాన్‌కు నో చెప్పిన సుప్రీంకోర్టు**




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 : ప్రధాని నరేంద్ర మోదీపై బీబీసీ ప్రసారం చేసిన ఓ డాక్యు మెంటరీ రాజకీయం పెను దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. కేంద్రం ఆ డాక్యుమెంటరీని, దానికి సంబంధించిన లింకులను భారత్లో బ్లాక్ చేసింది. దీంతో, ఈ వ్యవహారం సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. తాజాగా పిటిష్న విచారణ చేపట్టిన ధర్మా సనం కీలక వ్యాఖ్యలు చేసింది. అదే సమయంలో భారత్లో ..మిగతా 2లో

## వైద్యరంగంలో విప్లవాత్మక నిర్ణయాలు

**జిల్లాకో మెడిక్, నర్సింగ్ కాలేజీ**

**850 నుంచి 2790 ఎంబిబిఎస్ సీట్ల సంఖ్య**

**అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి హరీష్ జవాబు**



హైదరాబాద్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): వైద్యరంగంలో తెలంగాణ పురోగమిస్తోందని, ఆదర్శంగా నిలిచామని మంత్రి హరీశ్ రావు అన్నారు. జిల్లాకో మెడికల కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తున్న ఘనత తమదని అన్నారు. రాష్ట్రం ఏర్పడేనాటికి తెలంగాణలో 3 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయని, తాము ఒక్క ఏడాదిలోనే 8 వైద్య కళాశాలలు ప్రారంభించామన్నారు. నాడు 850 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే తెలంగాణ ఏర్పాటు తర్వాత 2790కి పెంచుకున్నామని వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసనసభలో మెడికల్ కాలేజీలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి హరీశ్ రావు సమాధానమిచ్చారు. వైద్యం విషయంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మంత్రి హరీశ్ రావు అన్నారు. 60 ఏండ్లలో చేయని పనిని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరేండ్లలో చేసి చూపించారని తెలిపారు. వైద్యరంగాన్ని బలోపేతం చేశారని చెప్పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే 4 మెడికల్ కాలేజీలు వచ్చాయని, వరంగల్ జిల్లాలో 5 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తిలో మెడికల్ కాలేజీలు ఏర్పాటుచేస్తా మన్నా రు. ప్రతిపక్ష సభ్యులన్న సంగారెడ్డి, ములుగులోనూ ..మిగతా 2లో

## బొగ్గు దిగుమతి ఎవరి కోసం

**తుక్కుగా విశాఖ ఉక్కును ఎందుకు అమ్ముతున్నారు**

**సింగరేణిని అమ్మే ప్రయత్నాలు ఎందుకు చేస్తున్నారు**

**బిజెపి విధానాలను తూర్పారబట్టిన కేటీఆర్**

**గుజరాత్‌కు ఇస్తరు.. తెలంగాణకివ్వరు ఎందుకు?**



**సింగరేణికి గనులు ఎందుకివ్వరో ఈటల కేంద్రాన్ని నిలదీయాలి : కేటీఆర్**

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): దేశంలో అవసరాలకు తగ్గట్లుగా బొగ్గు నిల్వలు ఉన్నా కూడా దిగుమతులు చేసుకోవడం ఎవరి కోసమని.. పరోక్షంగా బిజెపిని ఉద్దేశించి ఐటీ పరిశ్రమల మంత్రి కేటీఆర్ విమర్శలు గుప్పించారు. తన అనుయాయులకు బొగ్గు గనులను అప్పగిస్తెన్న తీరు దేశానికి అంతా తెలుసని కూడా అన్నారు. కేంద్రం ఆధీనంలోని కోల్ ఇండియా కంటే సింగరేణి మెరుగైన ఫలితాలు సాధిస్తున్న మాట వాస్తవం కాదా?.. సింగరేణి ఆధ్వర్యంలో పని చేస్తున్న జెన్‌కో, బొగ్గు ఉత్పత్తి కేంద్రాలు 91.6 శాతం పీఎల్ ఎఫ్‌తో భారతదేశంలో ప్రైవేటు విద్యుత్ కేంద్రాలు, కోల్ ఇండియా సంస్థల కంటే అత్యధిక పీఎల్ఎఫ్ సాధిస్తూ వరుసగా ఆరుసార్లు అవార్డు సాధించడం వాస్తం కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. సింగరేణి గనులు ఎందు కివ్వరో కేంద్రాన్ని నిలదీయాలంటూ బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు రాష్ట్ర ఐటీ ..మిగతా 2లో

## దేశంలో అదానీ - హిండెన్‌బర్గ్ ప్రకంపనలు

**సుప్రీంకోర్టు కీలక నిర్ణయం**




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 : అదానీ గ్రూప్‌పై హిండెన్ బర్గ్ చేసిన ఆరోపణలతో స్టాక్ మా ర్కెట్లోని పెట్టు బడిదారులు తీవ్రంగా నష్ట పో యారు. అదానీ గ్రూపు ఆర్థిక అవకతవకలపై చర్చించాలని ప్రతిపక్షాలు ఉభయ సభల్లో వాయిదా తీర్మానాలను ప్రవేశపెట్టాయి. ఆదా నీ ప్రకంపనలు ఇంకా పార్లమెంట్‌లో కొనసా గుతున్నాయి. చివరికి ఈ వ్యవహారం సుప్రీం కోర్టుకు చేరింది. అదానీ - హిండెన్ బర్గ్ వివాదంపై జోక్యం చేసుకోవాలంటూ దేశ అ త్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖ లైంది. దీనిపై సుప్రీంకోర్టు ..మిగతా 2లో

## టెర్రరిస్టు విధానాలకు కాంగ్రెస్ వ్యతిరేకం

**మీడియా చిట్‌చాట్‌లో ఎమ్మెల్యే జగ్గారెడ్డి**



హైదరాబాద్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): టెర్రరిస్టు విధానాలకు కాం గ్రెస్ వ్యతిరేకమని ఎమ్మెల్యే జగ్గారెడ్డి స్ప ష్టం చేశారు. టెర్రరిస్టులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాలు ఉన్నా యన్నారు. నక్సలైట్లు జనజీవన స్రవం తిలో కలిసే విధంగా తీసుకున్న నిర్ణయా లు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ విధానాలను విమర్శించే వారు ఈ రెండింటి మధ్య తేడా తెలుసుకోవాలని జగ్గారెడ్డి హితవుపలికారు. శుక్రవారం సీఎల్పీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ...దేశ ప్రజల భద్రత కోసం తీసుకున్న నిర్ణయాల కారణంగానే ఇంధిరాగాంధీ , రాజీవ్ గాంధీ బలయ్యారన్నారు. నక్సలైట్లు కూడా ప్రజల కోసం చేసే పోరాటం చూసి.. జన జీవన స్రవంతిలో కలవాలని కాంగ్రెస్ ప్రభుత్వం చర్చలు జరిపిందని గుర్తుచేశారు. సోనియా గాంధీ నేతృత్వంలో రాజశేఖర్ రెడ్డి .. నక్సలైట్లు జనజీవన స్రవంతిలో ..మిగతా 2లో

## మిషన్ 90 టార్గెట్‌గా బిజెపి ప్లాన్

**కార్నర్ మీటింగ్‌లతో ప్రజల్లోకి**


**25 నుంచి బండి నియోజకవర్గాల పర్యటన**



హైదరాబాద్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): మిషన్ 90' టార్గెట్‌గా బీజేపీ ఎన్ని కలకు సన్నద్ధమవుతోంది. పక్కా వ్యూహా లతో ప్రజల్లోకి వెళుతోంది. ఇందులో భాగం గా ప్రజా సమస్యలు తెలుసుకోవడం, కేసీ ఆర్ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు అధికారంలోకి వస్తే ఏం చేస్తామ న్న అంశాలను వివరిస్తూ కార్నర్ మీటింగ్ నిర్వ హిస్తోంది. శుక్రవారం నుంచి పలు ప్రాం తాల్లో ఆయా నేతలు ఇందులో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ ఈ నెల 25 నుంచి నియోజ కవర్గాల పర్యటనలకు సిద్ధమయ్యారు. పార్టీ జాతీయ స్థాయి నేతలతో ..మిగతా 2లో

## హైదరాబాద్‌కు ఈ రేసింగ్

**కేటీఆర్‌ను అభినందించిన రామ్‌చరణ్, ఆనంద్ మహీంద్రా**




హైదరాబాద్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు టాలీవుడ్ స్టార్ నటుడు రామ్ చరణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేటీఆర్, మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ ..మిగతా 2లో

### మంచిమాట

నీ మొదటి విజయం తరువాత
అలక్ష్యం ప్రదర్శించవద్దు,
ఎందుకంటే నీ రెండవ
ప్రయత్నంలో కనుక నువ్వు
ఓడిపోతే, నీ మొదటి గెలుపు
అదృష్టం కొద్దీ వచ్చింది అని
చెప్పడానికి చాలా మంది
ఎదురుచూస్తు ఉంటారు.

శుభోదయం

## పవర్ ప్రాజెక్టుల పేరుతో దోపిడీ

**విద్యుత్ అవినీతిపై పూర్తిస్థాయి విచారణ జరగాలి**

**మీడియాతో పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి**



ఖమ్మం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో వేల కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నార ని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. పవర్ ప్రాజె క్టుల నిర్మాణం, విద్యుత్ కొనుగోళ్ళపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత రంగంలో పూర్తి అవినీతి నెలకొందన్నారు. పాదయాత్రలో భాగంగా ఇక్కడ శుక్రవారం మీడియాతో మా ట్లాడుతూ... కేసీఆర్ ధనదాహంతో విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేస్తు న్నారన్నారు. తెలంగాణలో అతిపెద్ద కుంభ కోణం పవర్ ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో జరిగిందని ఆరోపించారు. ప్రభాకరరావు, ..మిగతా 2లో

## మీ నోరు డెటాల్‌తో కడుక్కోండి

**కాంగ్రెస్‌పై నిర్మలమ్మ విమర్శలు**



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 : కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా భాజపా ప్రభుత్వంపై కాంగ్రెస్ చేస్తున్న అవినీతి ఆరోపణలకు ..మిగతా 2లో

## తమిళనాడు పర్యటనలో ఎమ్మెల్సీ కవిత

**నటుడు అర్జున్ నిర్మించిన ఆలయంలో పూజలు**



హైదరాబాద్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెన్నైలో ప్రముఖ నటుడు సినీ హీరో అర్జున్ సర్జ నిర్మించిన హనుమాన్ దేవాలయాన్ని శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ ఆంగ్ల పత్రిక నిర్వహించనున్న సదస్సులో పాల్గొన డానికి చెన్నైలో పర్యటిస్తున్న కవితకు అర్జున్ దంపతులు ఘనస్వాగ తం పలికారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. దేశంలోని అతిపెద్ద హనుమాన్ దేవాలయాన్ని నిర్మించినందుకు ..మిగతా 2లో

# గిరిజనుల హక్కులు కాపాడాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

విచక్షణారహితంగా అడవులను నరికేయడం సరికాదన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రపంచవ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. పోడు, అటవీ భూములు పలువురికి ఆటవస్తువులా తయారయ్యాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. గిరిజనులపై దౌర్జన్యం జరుగకుండా చూడాలని సూచించారు. కొందరు అగ్ర కులస్థులు గిరిజన యువతులను పెండ్లి చేసుకుంటున్నారని చెప్పారు. ఖమ్మం జిల్లాలో పలువురు ఉన్నత కులాలవారు అటవీ భూములను కబ్జాచేశారన్నారు. 10, 20 ఎకరాల పోడు భూములు ఎవరికైనా ఉంటాయా అని ప్రశ్నించారు.

**గిరిజనుల హక్కులు కాపాడాల్సిందే..**

గిరిజనుల హక్కులు కాపాడాల్సిందేనని, అందులో ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశారు. పోడుభూముల దురాక్రమణ జరుగుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అటవీ సంపద ఉండాలా, కనుమరుగు కావాలా అని ప్రశ్నించారు. నర్సాపూర్ అడవి ఎలా ఎడారైందో మనమంతా చూశామన్నారు. అడవుల పునరజ్జీవనం చేసే ప్రక్రియ కొనసాగుతున్నదని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో 7.8 శాతం గ్రీన్ కవర్ పెరిగిందని ప్రశంసలు వస్తున్నాయని చెప్పారు.

**దళితబంధు తరహాలోనే గిరిజన బంధు**

పోడు భూముల విషయంలో తమకు స్పష్టత ఉందన్నారు. పోడు భూముల సర్వే పూర్తయిందని వెల్లడించారు. ఈ నెలాఖరులో పోడు భూముల పంపిణీ ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. పంపిణీ చేశాక రైతుబంధు, విద్యుత్, సాగునీటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఇప్పుడు సాగుచేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని వెల్లడించారు. అయితే భూములు తీసుకున్న గిరిజనులు ఇకనుంచి పోడు భూములను రక్షిస్తామని హామీ ఇవ్వాలన్నారు. చెట్లు నరకబోమని సంతకాలు పెడితేనే భూములు పంచుతామని చెప్పారు. తీర్మానానికి ముందుకురాని గ్రామాలకు పట్టాలిచ్చేది లేదన్నారు. భూముల పంపిణీ పూర్తయ్యాక అటవీ ప్రాంతాలను ఆక్రమిస్తే ఊరుకునేది లేదని, పట్టాలను రద్దుచేస్తామని స్పష్టం చేశారు. భూమిలేని గిరిజన బిడ్డలకు దళితబంధు తరహాలోనే గిరిజన బంధు ఇచ్చి సాయం చేస్తామన్నారు.

**సాయుధ దళాలతో పహారా**

గిరిజనులపై పోలీసులు, అటవీ అధికారులు దాడిచేయవద్దని సూచించారు. అదేసమయంలో అధికారులపైనా గిరిజనుల దాడులు సహించబోమన్నారు. గుత్తికోయల గూండాగిరి మంచిది కాదని చెప్పారు. అడవిని నరికేసి భూములు ఇవ్వండని అడగడం సబబుకాదని వెల్లడించారు. ఇకనుంచి అటవీ ప్రాంతంలోని ఒక్క చెట్టును కూడా కొట్టనివ్వమని చెప్పారు. అడవుల నరికివేతకు ఎక్కడోచోట ఫుల్‌స్టాప్ పడాలన్నారు. గజం అటవీ భూమి కూడా ఆక్రమణకు గురికావొద్దని, ఆక్రమణను సర్కార్ సహించదని తెలిపారు. అటవీ సరిహద్దులు పెట్టి సాయుధ దళాలతో పహారా ఏర్పాటుచేస్తామని తెలిపారు. గిరిజనుల పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు. అడవుల రక్షణ అనేది మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు.

వాల్మీకి బోయలు, బేదర్, కిరాతక, నిషాధి, పెద్దబోయలు, తలయారి, చుండువాళ్లు, ఖయితీ లంబాడ, భాట్ మధురాలు, చమర్ మధురాలను ఎస్టీ జాబితాలో చేర్చాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అంతకుముందు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డికి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

# బొగ్గు దిగుమతి ఎవరి కోసం

(మొదటిపేజీ తరువాయి)

పరిశ్రమల మంత్రి కేటీఆర్ చురకలంటించారు. రాష్ట్ర అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై చర్చల్లో సింగరేణిపై ఈటల చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'సింగరేణికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నాలుగైదు మైన్స్ ప్రైవేటు వ్యక్తులకు కాకుండా సింగరేణితో మైనింగ్ చేయించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఆయన బీజేపీ పార్టీలో ఉన్నారు, ఆ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్నది. ఆయన మాట్లాడే ప్రతీమాట సంయమనం, ఆలోచించి.. ఒకటి రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం విధానం ఏంది? కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుంది? బొగ్గు గనుల విషయంలో ఏం చేస్తుంది ? ప్రైవేటు వ్యక్తుల విషయంలో ఏం చేస్తుంది? దిగుమతి బొగ్గు విషయంలో ఏం చేస్తుందో అవగాహన ఉందని అనుకుంటున్నా అని కెటిఆర్ అన్నారు. ప్రధాని హైదరాబాద్‌కు వచ్చే ముందు యశ్వంత్ సిన్హా రాష్ట్రపతి అభ్యర్థిగా ఇక్కడకు వస్తే శాసనసభ సభ్యుల సమావేశం పెట్టి సీఎం కేసీఆర్ సూటిగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్రం రాష్ట్రాలు, డిస్కంలకు ఉత్తరాలు రాసి దేశీయ బొగ్గును కొనవద్దని చెప్పింది. 25శాతం ఖర్చయితే మాత్రం కూడా దాన్ని పక్కనబెట్టి విదేశాల నుంచి ఖచ్చితంగా దిగుమతి చేసుకోవాలని, నాలుగు రెట్లు విలువైన బొగ్గును దిగుమతి చేసుకోవాలని ఎవరి కోసం? ఎవరి ప్రయోజనం కోసం చేసింది చెప్పాలి. ప్రధాని ఆస్ట్రేలియాకు పోగానే ఆయన దోస్తుకు పెద్ద బొగ్గు గని రెండునెలల్లోనే వస్తుంది. ఇండోనేషియాకు ప్రధాని పోగానే.. నెల రోజుల్లోనే మళ్లీ దోస్తుపోగానే బొగ్గు గనులు వస్తయ్. ఇవాళ దేశంలో ఏం జరుగుతుందో వారి మనసుకు కూడా తెలుసు. ఒకరి కోసం పని చేసే ప్రభుత్వం ఇక్కడ లేదు. బొగ్గు గనుల కోసం ఆవేదన చెబుతున్నారని అన్నారు. ఇవాళ కొంత మంది వారి ప్రభుత్వాలు పల్లకీ మోస్తుండవచ్చు, పెద్దవాళ్లను చేస్తుండవచ్చు. ప్రపంచంలో ఒక వ్యక్తి కుబేరుడైన దేశమంతా బాగుపడ్డది అనుకోవచ్చు, కానీ మేమం అట్ల అనుకుంటలేం. ఈటల హృదయానికే తెలుసు ఏం జరుగుతుందో దేశంలో.. ఎవరి వల్ల.. ఎవరి ఒత్తిడితో అవసరం లేకుపోయినా బొగ్గు దిగుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇస్తున్నది. జాగ్రత్తగా ఆలోచించి మాట్లాడాలి. ఆ పార్టీ విధానం, ఆ పార్టీ విధానంలో లోపాలు, ఎవరి కోసం పని చేస్తుందో ఆలోచించి సంయమనం మాట్లాడాలి. ప్రైవేటీకరణ చేసే ఆలోచన మాకు లేదు.. కేంద్రమంత్రిని అడిగిన ఆయన చెప్పండి.. ప్రధాని స్వయంగా చెప్పారని ఈటల రాజేందర్ చెబుతున్నారు. మరి ఇవాళ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని తుక్కుకింద అమ్ముతున్నది ఎవరు కేంద్ర ప్రభుత్వం కాదా?.. ఏ కారణంతో అమ్మాల్సి వస్తుంది విశాఖ ఉక్కు. మొదట గనులు అలాట్ చేయకుండా మొదట కట్ చేస్తారు. 'మొదట ఆక్సిజన్ కట్ చేస్తరు. కట్ చేసినంక ఆఖరికి పేషెంట్ సిక్ అయ్యాడని అమ్మేస్తరు'.. ఇదిగూడ ఇదే కథ' అంటూ విమర్శించారు. విశాఖ ఉక్కును తుక్కుకింద అమ్మే క్రమంలో ప్రభుత్వ విధానం అనుసరించిన విధానం.. గనులు ఇవ్వకుండా నష్టాల్లో పడిందని, దివాళా తీసిందని ఓ బోర్డు తగిలించి.. ఓ కుక్కను చంపేముందు పిచ్చికుక్క అని ముద్రేసినట్లు అదే వ్యూహంతో సింగరేణి విషయంలో కేంద్రం అవలంబిస్తున్నదని మండిపడ్డారు. గుజరాత్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు గనులు నామినేషన్ బేసిస్ ఇస్తరు.. తెలంగాణ సింగరేణికి ఎందుకు ఇవ్వరు? మీకింత చిత్తశుద్ధి ఉంటే.. కేంద్రాన్ని నిలదీసి అడగండి. గుజరాత్‌కు ఎందుకు ఇస్తున్నరు? తెలంగాణకు ఎందుకు ఇవ్వరని అడగండి. అలాగే విశాఖ ఉక్కును ఎందుకు అమ్ముతున్నరో అడండి.. గనులు ఎందుకివ్వకుండా నిర్వీర్యం చేశారని అడండి. ఇక్కడ ప్రేమకురిపిస్తూ.. కేంద్రంలో చేతల్లో ఇంకోలా చేస్తే మా పార్టీని, మీ నాయకత్వాని తెలంగాణ ప్రజలు, సింగరేణి కార్మికులు ఎట్టిపరిస్థితుల్లో ఆమోదించరు.. అంగీకరించరు' అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## పవర్ ప్రాజెక్టుల పేరుతో దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)

రఘుమారావు, గోపాలరావులను అడ్డంపెట్టుకుని కేసీఆర్ వేలకోట్ల దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఎవరూ ఏసీడీ ఒక్క రూపాయి కూడా ఛార్జీలను చెల్లించకండి అంటూ తెలంగాణ సమాజానికి విజ్ఞప్తి చేశారు. అందరం కలసి పోరాడదామని.. కేసీఆర్ మెడలు వంచుదామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏసీడీ ఛార్జీలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ వైఫల్యంతోనే రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం ఏర్పడిందన్నారు. రాష్టంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కేసీఆర్ ప్రభుత్వం దోపిడీకి పాల్పుడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విద్యుత్ కుంభకోణంపై విచారణ జరుపుతామని తెలిపారు. ప్రభాకరరావు, రఘుమారావు, గోపాలరావులను ఊచలు లెక్కబెట్టిస్తామన్నారు. ఈ కుంభకోణంలో భాగస్వాములైన తారకరామారావు, హరీష్ రావు, కవితారావు, సంతోష్ రావులకు శిక్ష తప్పదని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

## తమిళనాడు పర్యటనలో ఎమ్మెల్సీ కవిత

(మొదటిపేజీ తరువాయి)

అర్జున్‌కు కవిత అభినందనలు తెలిపారు. చెన్నైలో పర్యటించడం తనకు ఎప్పుడూ ఆనందంగా ఉంటుందని అన్నారు. తమిళనాడు అస్తిత్వం చాలా గొప్పదని, ఇక్కడి ప్రజలు స్ఫూర్తిదాయకంగా ఉంటారని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలు తమ సంస్కృతి, భాష, చరిత్ర, వారసత్వం పట్ల గర్వంగా ఉంటారని, ప్రతి ఒక్కరికి ఆ గౌరవభావం ఉండాలని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆలోచన తత్వం భారతీయులను ఐక్యంగా ఉంచుతుండడం గర్వంగా ఉందని తెలిపారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ




కరీంనగర్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) : మానవ హక్కుల పరిరక్షణ ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కరీంనగర్ సిపి ఎల్ సుబ్బారాయుడు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు నార్త్ జోన్ ఇంచార్జ్ ఆకుల చందు, జిల్లా అధ్యక్షులు పుల్కం నర్సయ్య, కార్యదర్శి మొగిలి సతీష్, ఉపాధ్యక్షులు మిలుకూరి తిరుపతిరెడ్డి, సురభి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి గోవిందా క్షేత్రానికి వేళాయే

**ఫిబ్రవరి 11నుంచి16వరకు మహాకుంభాభిషేకం వేడుకలు**

**ఏర్పాట్లలో నిమగ్నమైన ఆలయ కమిటీ సభ్యులు**





భువనగిరి, ఫిబ్రవరి 10(మనం న్యూస్)ః భువనగిరి పట్టణంలోని రైల్వే ట్రాక్ పక్కన శ్రీరామ్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ సీతా రామచంద్ర గోవింద క్షేత్రము ఆధ్యాత్మికంగా ఆకట్టుకోంటుంది. ఎన్నో ఏళ్ల క్రితం నుంచి భువనగిరి పట్టణంలోనే గోవిందాక్షేత్రాన్ని శ్రీరామ్‌నగర్ కేంద్రంగా నిర్మించారు. ఆలయ దాతలు, భక్తుల సహకా రంతో కోట్ల వ్యయంతో ప్రస్తుతం నూతనంగా శ్రీ సీతారామచంద్ర, కల్యాణ వెంకటేశ్వస్వామి ఆలయం అత్యంత సుందరంగా నిర్మిస్తున్నారు. పనులన్నీ పూర్తి కావడంతో నేడు అంగరంగ వైభవంగా ఆలయాన్ని ప్రారంభిం చనున్నారు. ఈ నేపథ్యంలో ఆయల నిర్మాణాన్ని స్థానిక కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్, ఇతర దాతలు, భక్తులు, ఆలయ పర్యవేక్షణలో నిర్మాణ పనులు ప్రారంభం కాగా వివిధ ప్రాంతాలకు చెందిన శిల్పులు, ఆలయ ప్రాకారాలను శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రారంభోత్సవం జరిపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నాయిని కృష్ణ, వైస్ చైర్మన్ సరగడ వెంకటేశ్వర్లు, పసుపునూరి నాగభూషణం, పొద్దుటూరి నాగేందర్, వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్, వార్డు అధ్యక్షులు గాదె శ్రీనివాస్ తెలిపారు.

**16న శ్రీవారి ఆలయానికి మహా కుంభాభిషేకం, 17న కల్యాణం...**

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో నూతనంగా నిర్మించిన శ్రీవారి ఆలయానికి మహాకుంభాబిషేకం నేటి నుంచి 16గురువారం వరకు నిర్వహించడం జరుగుతుంది. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి స్వహస్తములచే గర్తపూజ, యంత్రముల ప్రతిష్టాపన, ధ్వజస్తంభం, ఆలయముల శిఖర ప్రతిష్ట నిర్వహించనున్నారు. తెల్లవారుజామున శుక్రవారం 17వ తేదీ భువనగిరి మార్కెట్ యార్డునందు కల్యాణ వేదిక వద్ద పంచమూర్తుల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు, భగవంతుని దర్శనం అన్ని పాపాలను తొలగిస్తుందని ఆలయ కమిటీ చైర్మన్ నాయిని కృష్ణ తెలిపారు.

## ఇస్రో శాస్త్రవేత్తల మరో ఘనత

బెంగళూరు, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో మరో రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఉదయం 9.18 నిమిషాలకు ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. తెల్లవారుజామున 6.30 గంటల కౌంట్ డౌన్ అనంతరం.. షార్ లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్ ప్రయోగించబడింది. 2022 ఆగస్టు 7న ఇస్రో ప్రయోగాత్మకంగా నిర్మించి ప్రయోగించిన ఎస్ఎస్ఎల్వి డి1 రాకెట్ సాంకేతిక కారణాలతో విఫలమైంది. ఉపగ్రహాల్ని కక్షలోకి ప్రవేశపెట్టలేకపోయింది. తాజాగా లోపాల్ని సరిదిద్ది ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్ రూపొందించి ప్రయోగిం చారు. డి2 రాకెట్ మొత్తం పొడవు 34 మీటర్లు, వెడల్పు2 మీటర్లు, బరువు 119 టన్నులు. 450 కిలో మీటర్ల ఎత్తులో 785 సెకన్ల వ్యవధిలో 156.3 కిలోల బరువున్న ఈవోఎస్07, 8.7 కిలోల బరువున్న ఆజాదీ శాట్ 02 ఉపగ్రహం, అమెరికాలోని అంటారిస్ సంస్థకు చెందిన 11.5 కిలోల బరువున్న జానుస్01 ఉపగ్రహాన్ని రోదసీలోకి పంపారు. ఈ ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో అతి తక్కువ ఖర్చుతో అంతరిక్షంలోకి ఉపగ్రహాలను పంపించిన దేశంగా ఇస్రో సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రపంచ అంతరిక్ష వాణిజ్య మార్కెట్ లో భారత్ దూసుకుపోనుంది. తక్కువ ఖర్చుతో ప్రపంచ దేశాలుకు సంబంధించిన చిన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన ఘనత ఇస్రో సాధించింది.

## ఆపరేషన్ దోస్త్

(మొదటిపేజీ తరువాయి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 : తుర్కియే, సిరియా దేశాల సరిహద్దుల్లో సంభవించిన భారీ భూకంపం ఎంత నష్టాన్ని మిగిల్చిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ ఘోర విపత్తులో ఇప్పటి వరకు 20వేల మందికిపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. వేలాది మంది శిథిలాల కిందే చిక్కుకున్నారు. భూకంపం ధాటికి విలవిల్లాడుతున్న ఆ రెండు దేశాలకు ప్రపంచదేశాలు ఆపన్నహస్తం అందిస్తున్నాయి. ఈ దీనస్థితిని గమనించిన భారత్.. ఆ రెండు దేశాలకూ సాయం చేసేందుకు ముందుకొచ్చిన విషయం తెలిసిందే. 'ఆపరేషన్ దోస్త్' పేరిట సహాయక చర్యలు అందిస్తోంది. ఇందులో భాగంగా మందులు, ఇతర వైద్య పరికరాలు, సిబ్బందిని అక్కడికి పంపింది. సందర్భంగా భారత సైన్యం భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. క్షతగాత్రులకు అవసరమైన వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఈ తరుణంలో ఇండియన్ ఆర్మీ మనసుల్ని హత్తుకునే ఫోటో ఒకటి షేర్ చేసింది. కృతజ్ఞతతో కూడిన టర్కిష్ మహిళ.. సహాయక చర్యల్లో ఉన్న భారత మహిళా సైనికురాలిని హత్తుకుని.. ముద్దు పెట్టింది. ఈ ఫొటో షేర్ చేసిన ఇండియన్ ఆర్మీ 'వి కేర్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు ఇండియన్ ఆర్మీకి సెల్యూట్ చేస్తున్నారు. ఆర్మీ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ కామెంట్లు పెడుతున్నారు. 'వారు యద్ధం కోసమే కాదు. సొంత దేశ ప్రజలను.. అవసరమైతే ఇతర దేశాలను రక్షించేందుకు ముందుంటారు. బిగ్ కుడోస్ టు టీమ్' అంటూ రాసుకొస్తున్నారు.

## రాజస్థాన్ అసెంబ్లీలో గందరగోళం

(మొదటిపేజీ తరువాయి)

కాపీని కోసం రాష్ట్ర ప్రభుత్వ అధికారులు హడావిడీ చేయడంతో నలుగురైదుగురు చేతుల్లోకి మారిందని బిజెపి ఛబ్రా ఎమ్మెల్యే గులాబ్ చంద్ కటారియా, బిజెపి నేత ప్రతాప్ సింగ్ సంఘ్వీలు ఆరోపించారు. బడ్జెట్ లీకైందని, ముఖ్యమంత్రి కొత్త బడ్జెట్‌ను తీసుకురావాలని డిమాడ్ చేశారు. సభ తిరిగి ప్రారంభం కాగానే .. ఈ ఆరోపణలను ముఖ్యమంత్రి గెహ్లాట్ తోసిపుచ్చారు. బడ్జెట్ లీక్ కాలేదని, గతేడాది బడ్జెట్‌కు చెందిన అదనపు పేజీ సూచనల కోసం తాజా బడ్జెట్ పత్రాలలో చేర్చారని అన్నారు. బిజెపి ఆరోపణలపై గెహ్లాట్ విరుచుకుపడ్డారు. రాజస్తాన్ అభివృద్ధికి, ప్రగతికి వ్యతిరేకమని చూపించాలనుకుంటుందని అన్నారు. చిల్లర రాజకీయాల కోసం బిజెపి బ్జడెట్‌ను కూడా విడిచిపెట్టడం లేదని మండిపడ్డారు. పొదుపు, ఉపశమనం, పురోగతి ఈ ఏడాది రాష్ట్ర బ్జడెట్ థీమ్ అని, అది బిజెపికి అడ్డంకిగా మారిందని అన్నారు. అయితే మొదట అశోక్ గెహ్లాట్ 202324 బడ్జెట్‌కు బదులుగా పట్టణ ఉపాధి మరియు కృషి బడ్జెట్‌పై మునుపటి బ్జడెట్‌ను చదివారు. గతేడాది బడ్జెట్‌లో రెండు ప్రకటనలు చేసిన వెంటనే .. బిజెపి సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లారు.

## మోదీ డాక్యుమెంటరీ వివాదం

(మొదటిపేజీ తరువాయి)

బీబీసీ ఛానల్ ప్రసారం కాకుండా బ్యాన్ చేయాలని వేసిన పిటిషన్ను సుప్రీంకోర్టు కొట్టి వేసింది. కాగా, ఇండియా ద మోదీ క్వశ్చన్ పేరిట బీబీసీ డాక్యుమెంటరీని విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక, గుజరాత్ అల్లర్లతో పాటు ప్రధాని మోదీకి సంబంధించిన ఈ డాక్యుమెంటరీ తప్పుదోవ పట్టిస్తోందంటూ కేంద్రం బ్యాన్ విధించింది. సోషల్ మీడియాలోనూ ఎక్కడా ఈ వీడియో క్లిప్పు కనిపించకుండా సెన్సార్ విధించింది. ఈ క్రమంలోనే హిందూ సేన అసలు బీబీసీ ఛానల్నే సెన్సార్ చేయాలంటూ సుప్రీం కోర్టుని ఆశ్రయించింది. దీనిపై అసహనం వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు చివరకు ఆ పిటిషన్ను తిరస్కరించింది. అంతకుముందు అత్యున్నత న్యాయ స్థానం.. కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఆ డాక్యుమెంటరీకి సంబంధించిన ఒరిజినల్ రికార్డులను సమర్పించాలని ఆదేశించింది. మూడు వారాల్లో కేంద్రం సమాధానం ఇవ్వాలని తేల్చి చెప్పింది. ఏప్రిల్కు విచారణను వాయిదా వేసింది.

## దేశంలో అదానీ - హిండెన్‌బర్గ్ ప్రకంపనలు

(మొదటిపేజీ తరువాయి)

విచారణ చేపట్టింది. సీజేఐ చంద్రచూడ్, జస్టిస్ పీఎస్. నరసింహ, జస్టిస్ జేబీ. పార్థివాలాతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఇన్వెస్టర్ల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు.. నిపుణలతో కమిటీ వేస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. హిండెన్‌బర్గ్ నివేదిక వివాదంపై సెబీ, కేంద్రం అభిప్రాయం కోరింది. అదానీ గ్రూప్‌పై వస్తున్న ఆరోపణలను పరిశీలించాలని, జడ్జీతో కూడిన నిపుణులైన ప్యానల్ బృందాన్ని ఏర్పాటు చేయాలని కోర్టు సూచించింది. అదానీ అంశంలో కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తే వివాదంలోని ప్రస్తుత పరిస్థితులు, పరిశీలన కోసం నిపుణుల కమిటీని ఏర్పాటుకు సూచించామని సీజేఐ చెప్పారు. ఆ కమిటీలో న్యాయమూర్తి, సంబంధిత నిపుణులను చేర్చవలసిందిగా తెలిపారు. రెగ్యులేటరీ ప్రక్రియపై ఆందోళన, గత రెండు వారాల్లో జరిగిన ఈ సంఘటనతో దేశ పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపేందుకు కృషి చేయాలని సొలిసిటర్ జనరల్కు సూచించినట్లు పేర్కొన్నారు. తదుపరి విచారణను ఫిబ్రవరి13కు వాయిదా వేసింది.

## మీ నోరు డెటాల్‌తో కడుక్కోండి

(మొదటిపేజీ తరువాయి)

ఘాటుగా స్పందించారు. విపక్ష నేతలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ''అవినీతి గురించి కాంగ్రెస్ మాట్లాడుతుండటం ఆశ్చర్యంగా ఉంది. మీరు మీ నోళ్లను డెటాల్తో శుభ్రం చేసుకోండి భయ్యా. ఒకవేళ అలా చేసుకున్నా మీ నోళ్లు శుభ్రం కావు'' అంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కొన్ని నెలల కిందట హిమాచల్ ప్రదేశ్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్.. అధికారంలోకి రాగానే పెట్రోల్ ధరలపై వ్యాట్ పెంచేసిందని ఆర్థిక మంత్రి దుయ్యబట్టారు. దీంతో అక్కడ ఇంధన ధరలు పెరిగాయన్నారు. ''కాంగ్రెస్ సంప్రదాయం ఇదే. ఆరోపణలు చేస్తారు. సభ నుంచి వాకౌట్ చేస్తారు. అంతేగానీ ఎవరి మాటా వినరు'' అంటూ నిర్మలా సీతారామన్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ బడ్జెట్ ప్రసంగంలో తప్పుల గురించి కూడా నిర్మలమ్మ ప్రస్తావించారు. ''రాజస్థాన్ కష్టాల్లో ఉంది. తప్పులు ఎవరైనా చేస్తారు. కానీ గతేడాది బడ్జెట్ చదవాల్సిన పరిస్థితి ఎవరికీ రాకుండా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా'' అంటూ వ్యంగ్యంగా అన్నారు. రాజస్థాన్ అసెంబ్లీలో శుక్రవారం బడ్జెట్ ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి గహ్లోత్.. కొంతసేపు గతేడాది పద్దులోని విషయాలనే చదవడం గందరగోళానికి దారితీసింది. ఈ తప్పిదాన్ని ఓ కాంగ్రెస్ మంత్రి గుర్తించి ప్రసంగాన్ని ఆపించారు.

## డబుల్ ధమాకా

(మొదటిపేజీ తరువాయి)

మంత్రులు అశ్వినీ వైష్ణవ్, నారాయణ్ రణే, రాందాస్ అథవాలే తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. గతంలో ఎంపీలు తమ పరిధిలోని రైల్వే స్టేషన్లలో రైళ్లను ఒకట్రెండు నిమిషాల పాటు నిలపాలంటూ లేఖలు రాసేవారని.. కానీ ఇప్పుడు వందే భారత్ రైళ్ల కోసం డిమాండ్లు చేస్తున్నారన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ మధ్యతరగతి ప్రజల్ని బలోపేతం చేసేదిగా ఉందన్నారు. యూపీయే హాయంలో పన్నులతో పోలిస్తే తమ బడ్జెట్ జీరో ట్యాక్సు ఉంటూ వేతన జీవులు, వ్యాపారాలు చేసుకొనే మధ్యతరగతి ప్రజల్ని సంతోషపరిచేలా ఉందని అన్నారు. ముంబయి రైల్వే స్టేషన్ నుంచి పుణెకు కేవలం మూడు గంటల వ్యవధిలోనే వందే భారత్ రైలు చేరుకోనుంది. అలాగే, షిర్డీకి 6 గంటలు, షోలాపూర్కు 5.30 గంటల్లో ప్రయాణికులు ఇకపై చేరుకోవచ్చు. ముంబయి-షిర్డీ రైలు ఉదయం 6.20 గంటలకు ముంబయిలో బయల్దేరి షిర్డీకి ఉదయం 11.40 గంటలకు చేరుకుంటుంది. ఆ తర్వాత షిర్డీలో సాయంత్రం 5.25 గంటలకు బయల్దేరి తిరిగి ముంబయి నగరానికి రాత్రి 10.50 గంటలకు చేరుకుంటుంది. ముంబయి-పుణె-సోలాపూర్ వందే భారత్ రైలు ముంబయిలో సాయంత్రం 4.05 గంటలకు బయల్దేరి.. రాత్రి 7.10 గంటలకు పుణె చేరుకుంటుంది. అక్కడి నుంచి రాత్రి 10.40 గంటలకు షోలాపూర్ వెళ్తుంది. తిరిగి షోలాపూర్లో ఉదయాన్నే 6.05 గంటలకు బయల్దేరి ఉదయం 9.20 గంటలకు పుణె; మధ్యాహ్నం 12.35 గంటలకు ముంబయికి చేరుకుంటుంది. దేశంలో ఇప్పటివరకు ఎనిమిది వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పట్టాలు ఎక్కాయి. తాజాగా ప్రారంభమైన రెండు రైళ్లతో ఆ సంఖ్య 10కి చేరింది. వీటిలో ముంబయి-షోలాపూర్ వందే భారత్ రైలు తొమ్మిదోది కాగా.. ముంబయి-సాయినగర్ షిర్డీ వందే భారత్ రైలు పదోది. మహారాష్ట్రలోని నాసిక్, త్రయంబకేశ్వర్, షిర్డీ, శని సింగనాపూర్ తదితర ఆధ్యాత్మిక క్షేత్రాలకు కనెక్టివిటీని పెంచనుంది.

## వైద్యరంగంలో విప్లవాత్మక నిర్ణయాలు

(మొదటిపేజీ తరువాయి)

మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 150 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నదని, కానీ రాష్ట్రానికి మాత్రం ఒక్క కాలేజీని కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రానికి ఎయిమ్స్ మంజూరు చేశారు. అక్కడ వసతులు లేవని విమర్శించారు. ఐపీ లేదు, ఓపీ లేదు, ఆపరేషన్లు చేయరన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని భువనగిరి జిల్లా దవాఖానలో ప్రాక్టికల్స్ చేసే అవకాశం కల్పించామని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెడికల్ కాలేజీల్లో సీట్లు మూడింతలు పెరిగాయన్నారు. జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని చెప్పారు. ప్రతి జిల్లాలో నర్సింగ్ కాలేజీ, పారామెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. పారామెడికల్ కాలేజీల్లో అనేక కోర్సులు ప్రవేశపెడుతున్నామని తెలిపారు. అన్ని ప్రభుత్వ దవాఖానలో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్పొరేట్ దవాఖానల్లో ఉపయోగించే ఎయిర్ సాంలార్స్‌ను సర్కారు హాస్పిటళ్లలో ఉపయోగిస్తున్నామని చెప్పారు. నెల రోజుల్లోగా 1457 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీచేసి, మెడికల్ కాలేజీల్లో ఒక్క ఖాళీ లేకుండా చూస్తామన్నారు. ఈ ఏడాదిలోనే మెదక్‌కు మెడికల్ కాలేజీ మంజూరు చేయనున్నామని వెల్లడించారు. అవసరమైన ప్రతిచోట పల్లె, బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## టెర్రరిస్టు విధానాలకు కాంగ్రెస్ వ్యతిరేకం

(మొదటిపేజీ తరువాయి)

కలిసే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. చట్ట పరిధిలో ఉద్యమాలు చేయకపోవడం వల్లే నక్సలైట్లు అడవుల్లో ఉండి సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. రాజకీయ నాయకులు, నక్సలైట్లు కూడా ప్రజల మంచి కోసమే పోరాడుతున్నారని అన్నారు. రాజకీయ నాయకులు చట్ట పరిధిలో పనిచేస్తున్నారన్నారు. నక్సలైట్లు చట్టం పరిధి దాటి పనిచేయడం వల్ల సమాజానికి దూరంగా ఉంటున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న పాదయాత్రలపై ఎమ్మెల్యే జగ్గారెడ్డి తనదైన స్టైల్‌లో స్పందించారు. పాదయాత్ర లు ఎవరైనా చేసుకోవచ్చన్నారు. అసెంబ్లీ తర్వాత ఎవరి నియోజకవర్గాల్లో వారు పాదయాత్ర చేస్తారన్నారు. నన్ను ఇతర సెగ్మెంట్‌ల నేతలు పిలిస్తే.. వారి నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తా.. నా జీవితం ముత్యాల ముగ్గు సినిమాలోని హీరోయిన్ బతుకే అంటూ జగ్గారెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## మిషన్ 90 టార్గెట్‌గా బిజెపి ప్లాన్

(మొదటిపేజీ తరువాయి)

ఒక్కో నియోజకవర్గంలో బహిరంగ సభ నిర్వ హించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ నెల 25 నాటికి బీజేపీ చేపట్టిన 11వేల కార్నర్ మీటింగ్స్ పూర్తి కానున్నాయి. ఆ వెంటనే నియోజకవర్గాల్లో బహిరంగ సభలు నిర్వహించేలా ప్లాన్ రూపొందిస్తున్నారు. దీనికి సంబంధించి బండి సంజయ్ ఇప్పటికే పార్టీ హైకమాండ్ పర్మిషన్ తీసుకున్నారు. నియోజకవర్గాల పర్యటన అనంతరం ఉమ్మడి 10 జిల్లాల్లో బీజేపీ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని బీజేపీ భావిస్తోంది. ఈ పబ్లిక్ మీటింగ్ లకు ప్రధాని నరేంద్ర మోడీ, పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్ షా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తో పాటు పలువురు జాతీయ నేతలు హాజరుకానున్నారు.


## హైదరాబాద్‌కు ఈ రేసింగ్

(మొదటిపేజీ తరువాయి)

మహీంద్రాను రామ్ చరణ్ గురువారం ప్రత్యేకంగా కలిశారు. హైదరాబాద్ హైటెక్ సిటీలోని టెక్ మహీంద్రా ఇన్ఫో సిటీ క్యాంపస్‌లో నిర్వహించిన మహీంద్రా ఈరేసింగ్ జనరేషన్ త్రీ కారు ప్రదర్శనలో కేటీఆర్, ఆనంద్ మహీంద్రాతో కలిసి రామ్ చరణ్ పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను శుక్రవారం ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా, టెక్ మహీంద్రా సీఎండీ సీపీ గుర్నానితో సమావేశం అద్భుతంగా జరిగింది. ఫార్ములా ఈ రేసింగ్‌లో గొప్ప విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నా. హైదరాబాద్ నగరానికి ఇంతటి అద్భుతమైన కార్యక్రమాలను తీసుకువస్తున్నందుకు మంత్రి కేటీఆర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు' అంటూ రామ్ చరణ్ ట్వీట్ చేశారు.

## గిరిజనులు లేకుంటే అడవులు ఏమయ్యేవో,,?

**కేసీఆర్ వ్యాఖ్యలపై ప్రవీణ్ కుమార్ మండిపాటు**



హైదరాబాద్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): గిరిజనులను అటవీ దురాక్రమణదారులని సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. కేసీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. గిరిజనులే లేకపోతే అటవీ భూములన్నీ ఆగమవుతుండే అని అన్నారు. నిజం ముందు వంద అబద్ధాలైనా నిలబడలేవని ట్వీట్ చేశారు. గిరిజనులను అటవీ దురాక్రమణదారులని సీఎం కేసీఆర్ దూషించడాన్ని బీఎస్పీ తీవ్రంగా ఖండిస్తున్నది. వాళ్లే లేకపోతే వీటిని ఎప్పుడో అదానీ, బ్రదర్ అనీల్, గాలి జనార్ధన్ రెడ్డి, వేదాంత, మీ బినామీ కంపెనీలు, మీరు.. అసైన్డ్ భూములను గుంజుకుంటున్నట్లుగా మింగెటోళ్లు అని ట్వీట్ చేశారు.

## కంటివెలుగు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్



పెన్‌పహడ్, ఫిబ్రవరి 10, మనం న్యూస్: కంటివెలుగు కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించాలని అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని మాచారం గ్రామంలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని, గ్రామంలో ప్రజా ప్రతినిధులు, విద్యావంతులు విస్తృత ప్రచారం చేసి, తెలియనివారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బాణాల శ్రీనివాస్, సర్పంచ్ బొల్లక సైదమ్మ, వైద్యాధికారి స్రవంతి, పంచాయితీ కార్యదర్శి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభోత్సవం



హుజూర్‌నగర్, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : హుజూర్‌నగర్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టును ప్రస్తుతం పనిచేస్తున్న భవనం నుండి బార్ అసోసియేషన్ పాత హాల్‌లోనికి శుక్రవారం మంత్రోచ్ఛారణల మధ్య పూజలు నిర్వహించి మార్చారు. కోర్టు హాల్‌ను సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి సాకేత్ మిత్రలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ ఇటీవల హుజూర్‌నగర్‌కు జిల్లా న్యాయస్థానం మంజూరు అయినందున దాని ఏర్పాటు కొరకు ప్రస్తుత జూనియర్ సివిల్ జడ్జి హాలను జిల్లా కోర్టుకి కేటాయించి, పాత బార్ అసోసియేషన్ హాలులోనికి జూనియర్ సివిల్ జడ్జి కోర్టును జిల్లా మరియు హైకోర్టుల న్యాయమూర్తుల ఆదేశాల మేరకు మార్చామన్నారు. ఇక నుండి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కార్యకలాపాలు ఈ హాల్లోనే నిర్వస్తారని న్యాయవాదులు, కక్షిదారులకు విషయాన్ని తెలిపి ఇక్కడ హాజరు కావడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామి రెడ్డి, న్యాయవాదులు అంబటి శ్రీనివాస్‌రెడ్డి, కాల్వ శ్రీనివాస్‌రావు, ఏజిపి విజికే మూర్తి, యాదగిరి, ప్రవీన్,రమణారెడ్డి, అంజయ్య, కుక్కడపు సైదులు, మీసాల అంజయ్య, గొట్టె ప్రశాంత్, చక్రాల వెంకటేశ్వర్లు, రామినేని వెంకటేశ్వర్లు, మునగపాటి గోపినాథ్, శ్రీనునాయక్, శంకర్ నాయక్, వెంకటేష్‌నాయక్, సురేష్‌నాయక్, జక్కుల వీరయ్య, శ్రీనివాస్ రావు, చల్లా కృష్ణయ్య, నాగార్జున, శ్రీనివాస్‌రావు, నవీన్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సూపరింటెండెంట్‌లు తాటి విజయ్‌భాస్కర్‌రెడ్డి, సైదానాయక్, కోర్టు సిబ్బంది,వివిధ పోలీసు స్టేషన్ల కోర్టు కానిస్టేబుల్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది సమన్వయంతో పని చేశారు

- ఎస్పీ రాజేంద్ర ప్రసాద్



సూర్యాపేట, ఫిబ్రవరి 10, మనం ప్రతినిధి: రాష్ట్రంలో పేరొందిన పెద్దగట్టు లింగమంతుల జాతర ఈ నెల 5 నుండి 9 వరకు జరిగిందని, అయితే ఈ జాతరలో ఏటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా, భక్తులకు అసౌకర్యాలు జరగకుండా విధులు నిర్వహించిన పోలీస్ సిబ్బంది ఎంతో సమన్వయంతో పని చేశారని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా... జాతరలో తొలిసారిగా ఆత్యాధునిక ఫెషియల్ రికగ్నైజేషన్ సిస్టమ్ సాంకేతికతను వినిగించడం జరిగిందని, ప్రత్యేక ప్రణాళికతో నూతన మార్గాల్లో వాహనాల మళ్లింపు చేపట్టి, దూర ప్రాంతాలకు వెళ్లే గూడ్స్ వాహనాలకు సమస్యలు రాకుండా రద్దీని క్రమబద్ధికరించామని, 24 గంటలు విధులను చేపట్టి నేరాలు, ప్రమాదాలు, రక్షణ బందోబస్తు నిర్వహించారని తెలిపారు. మఫ్టీ షీ, క్రైమ్, బాంబ్ స్క్వాడ్స్, డాగ్ స్క్వాడ్, కమ్యూనికేషన్, టెక్నికల్ టీమ్స్ ప్రోటోకాల్ ప్రకారం విధులు నిర్వహించారు. మొత్తం పోలీస్ సిబ్బంది 1850 మంది, మూడు విడుతలుగా విభజితమై 5 రోజుల పాటు భక్తులకు భారీ బందోబస్తును నిర్వహించారు. జాతర సమయంలో తమ వంతుగా విలేకరులు కూడా ఎంతో శ్రమించారని వారికి ధన్యవాదాలు తెలిపారు. జాతరలో విధి నిర్వహణలో డీఎస్పీలు నాగభుషణం, వెంకటేశ్వర్‌రెడ్డి, రవి, సిఐలు రాజ శేఖర్, సోమ్‌నారాయణ్ సింగ్, నాగార్జున, ఆంజనేయులు, రామలింగరెడ్డి, శివ శంకర్, రాజేష్, ఎస్సైలు, ఆర్‌ఐలు, పిఎన్‌డీలు, ఇతర పోలీస్ సిబ్బందికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో కంటి వెలుగు-2 వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ

- జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు



నల్లగొండ, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి): తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు - 2 వైద్య శిబిర కార్యక్రమాన్ని ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ అధికారుల, సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత కంటి పరీక్షలు చేపడుతున్నారని, ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.18 సంవత్సరాల పై బడిన ప్రతి ఒక్కరూ టెస్టుల చేయించుకోవాలని అన్నారు.ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కొండల్ రావు గారి ఆద్వర్యంలో పోలీస్ కార్యాలయ సిబ్బంది అందరికీ కంటి పరీక్షలు జరిపి కంటి సమస్యలు ఉన్నవారికి వెంటనే అద్దాలను అందించడం అవసరం ఉన్న వారికి ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.యస్.పి లు నరసింహ రెడ్డి, రమేష్, ఏ.ఓ మంజు భార్గవి, సిఐలు ఆది రెడ్డి,వీర రాఘవులు, మహేశ్వర్, సత్యం ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, హరిబాబు, శ్రీను,సంతోష్, పోలీస్ యూనిట్ హాస్పిటల్ డాక్టర్ ప్రదీప్తా కుమార్,పోలీస్ అధికారుల సంఘం నాయకులు సోమయ్య, సిబ్బంది మరియు పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రేపటి ప్రపంచాన్ని ఏలేది నేటి విద్యార్థులే

- తెలంగాణ రాష్ట్ర ఇన్‌కంటాక్స్ కమీషనర్ లావుడియా జీవన్ లాల్
- గీతం యూనివర్సిటీ ఆధ్వర్యంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించిన జీవన్ లాల్
- రెసిడెన్షియల్ పాఠశాలలు కమ్యూనల్ సిస్టంను నేర్పుతాయి
- 'ఐ యాం సన్ ఆఫ్ కానిస్టేబుల్'
- జీవన్ లాల్ (ఐఆర్ఎస్) ఇన్స్పిరేషనల్ స్పీచ్



కొత్తగూడెం/జూలూరుపాడు, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి) : రేపటి ప్రపంచాన్ని ఏలేది నేటి విద్యార్థులేనని తెలంగాణ రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడీయా జీవన్ లాల్ విద్యార్థినులకు స్ఫూర్తిదాయకమైన ప్రసంగాన్ని అందించారు. శుక్రవారం జూలూరుపాడు మండల పరిధిలోని పడమటి నర్సాపురం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో గీతం యూనివర్సిటీ ఆధ్వర్యంలో కెమిస్ట్రీ ప్రొఫెసర్ రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని జీవన్ లాల్ ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, సమాజంలో చదువు అనేది విజ్ఞానం నేర్పుతుందని విజ్ఞానం మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని, మనం ప్రస్తుతం గొప్ప వారిగా చెప్పుకునే మన ముందు తరం మేధావులంతా చదువులో రాణించి మనకు మార్గదర్శకులుగా ఉన్నారని జీవన్ లాల్ గుర్తు చేశారు.

**విద్యార్థి దశ ఒక మరపురాని ఘట్టం.....**

విద్యార్థి దశ అనేది, ఒక మరపురాని ఘట్టం అని ప్రతి విద్యార్థి జీవితంలో విద్యార్థి దశ బ్రతికినంత కాలం గుర్తుండిపోయే మరపురాని అనుభూతులను మిగులుస్తుందని జీవన్ లాల్ తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలలో చదువు విద్యార్థి దశలో వందల వేల మంది స్నేహితులను ఇస్తుందని, సామాజికపరంగా మనం ఆలోచనలతో ముందుకు సాగడానికి ఈ స్నేహాలు ఈ చదువులు ఎంతగానో దోహదపడతాయని జీవన్ లాల్ తెలిపారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ విలువైన సమయాన్ని చదువు నేర్చుకునేందుకే కేటాయించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి కుటుంబానికి, గ్రామానికి, దేశానికే వన్నె తెచ్చే విధంగా చదువుకోవాలని జీవన్ లాల్ విద్యార్థులకు ఉద్బోధించారు. 'ఐ యాం సన్నాఫ్ కానిస్టేబుల్ ... వందల మంది విద్యార్థులు, గీతం యూనివర్సిటీకి చెందిన సైంటిస్టు, ప్రొఫెసర్ లు ఆశ్రమ పాఠశాల బోధన సిబ్బంది సమక్షంలో తెలంగాణ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ 'ఐయాం సన్నాఫ్ కానిస్టేబుల్ అంటూ చెప్పడంతో హర్షధ్వానాలు మిన్నంటాయి. తన తండ్రి ప్రస్తుత వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ కానిస్టేబుల్ గా పని చేశారని ఆ సమయంలో తమను చదివించేందుకు స్తోమత ఉన్నప్పటికీ, తమను తమ ఉన్నతిని ఆశించి రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించారని, అప్పటినుండి కష్టపడి చదివి, దేశంలో సివిల్ సర్వీసెస్ లో భాగమైన ఐఆర్ఎస్ అధికారిగా పదవిని చేపట్టి ప్రస్తుతం తెలంగాణ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ గా మీ ముందుకు వచ్చానంటూ హర్షద్వానాల మధ్య జీవన్ లాల్ తెలిపారు. ఇక్కడ విద్యనభ్యసిస్తున్న ప్రతి ఒక్క విద్యార్థిని కష్టపడి చదివితే తనలా సివిల్ సర్వీసెస్ లో గాని అంతకంటే ఎక్కువ స్థాయిని చేరుకోవడం కష్టమైన పనేమీ కాదని జీవన్ లాల్ స్ఫూర్తిదాయకంగా విద్యార్థినులకు ఉద్బోధించారు.

**గీతం యూనివర్సిటీ వారికి కృతజ్ఞతలు...**

తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా గిరిజన విద్యార్థులకు సైన్స్ లో సృజనాత్మకతను పెంపొందించడం కోసం ప్రొఫెసర్ల ద్వారా విద్యార్థులకు పదునుపెట్టే కార్యక్రమాలను నిర్వహించడంతో గీతం యూనివర్సిటీ వారికి జీవల్లాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**3 లక్షల రూపాయల వ్యయంతో సైన్స్ ఫెయిర్ నిర్వహణ...**

గిరిజన విద్యార్థులలో సైన్స్ పట్ల, ఆసక్తి పెంచేందుకు ప్రయోగాలు ఇతర కార్యక్రమాల కోసం గీతం యూనివర్సిటీ ఆధ్వర్యంలో సుమారు మూడు లక్షల రూపాయల వ్యయంతో పడమటి నరసాపురం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగిందని, కార్యక్రమం గీతం యూనివర్సిటీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ గుళ్ళ రాంబాబు, డాక్టర్ బాలాజీ రావు, అసోసియేట్ ప్రొఫెసర్ ఎం సురేంద్ర బాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్ నరేష్ కుమార్ కొఠారి, ఇతరుల ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ నిర్వహించినట్లు, లంబాడి జన వేదిక రాష్ట్ర అధ్యక్షులు భూక్యా సోములు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ లు మండల విద్యాధికారి గుగులోత్ వెంకట్, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల బోధన సిబ్బంది, జూలూరుపాడు సిఐ వసంత్ కుమార్, ఎంపీపీ లావుడియా సోని, జడ్పిటిసి భూక్య కళావతి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పొన్నెకంటి సతీష్, నాయకులు లకావత్ గిరిబాబు, ఎల్లంకి సత్యనారాయణ, నున్న రంగారావు, రైతు సమితి అధ్యక్షులు ఎదళ్ళపల్లి వీరభద్రం, కారేపల్లి నాయకులు అజ్మీర వీరన్న, ఉమా శంకర్, సర్పంచులు ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

### మాటల గారడీతో నేడు గెలుపు నీదవ్వొచ్చు కానీ...

# అంతిమ విజయం ధర్మానిదే

- అవిశ్వాసం ప్రకటించిన కౌన్సిలర్లు
- ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు
- నిజస్వరూపాన్ని (ఒక్కో నిజాన్ని) బయటపెడుతున్న
- విసిగి వేసారిన కౌన్సెలర్లు



ఇల్లందు, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): ఇల్లందు మున్సిపల్ పాలక వర్గంలో గత కొంతకాలంగా మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు పై కౌన్సిలర్ల తిరుగుబాటు కొనసాగుతుంది. అది కాస్త చిలికి చిలికి గాలి వాన అయిన విధంగా నేడు రాష్ట్రంలో ముఖ్యంగా టిఆర్ఎస్ పార్టీలో దుమారం లేపుతున్న పరిస్థితి నెలకొని ఉంది. ఈ సందర్భంగా శుక్రవారం పాలకవర్గం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కౌన్సిలర్లుగా కొనసాగుతున్న వారు మున్సిపల్ చైర్మన్ దమ్మరపాటి వెంకటేశ్వరరావు జీవనశైలి తన విధి విధానాలను తెలుపుతూ శుక్రవారం పత్రిక ప్రకటనలు విడుదల చేశారు. ఆ ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం ఇల్లందు పట్టణ ప్రజలకు, పురప్రముఖులకు, పెద్దలకు ముఖ్యంగా మాపై నమ్మకంతో మాకు ఓటు వేసి గెలిపించిన ఓటరు దేవుళ్ళకు నమస్కారం.. గత 3 సం' లనుండి ఈరోజు వరకు ఇల్లందులో జరుగుతున్న (మునిసిపల్ చైర్మన్ వ్యవహారం) మీకు అందరికి తెలుసు మునిసిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు డివి గురించి కొన్ని అణిముత్యాలు మారుమూల గ్రామంలో (ఎట్టిబొడు మాణిక్యరం, కారేపల్లి మండలం) పుట్టి, పొట్టచేత పట్టుకోని ఇల్లందు పట్టణంకు వచ్చి నీకు తెలిసిన విద్యను వ్యాపారంగా చేసావు అవునా కాదా ? మిస్టర్ డివి కూటికి గతిలేని నిన్ను చేరదీసి స్కూల్ లు,కాలేజీలు పెట్టించిన గురువుకు (నాగిరెడ్డి సర్)కు పంగాణమాలు పెట్టింది నువ్ కాదా ? మిస్టర్ డివి నువ్ మహిళలను గౌరవించడం అనేది ఎంత వరకు కరెక్ట్ అనేది నువ్ నడిపిన స్కూల్, కాలేజ్ లో పని చేసి వెళ్లిన మహిళ టీచర్స్ అడుగుతే తెలుస్తుంది ? మిస్టర్ డివి ని వలన ఒక కుటుంబం నిలువునా మంటల్లో కాలింది నిజం కాదా ? మిస్టర్ డివి నీవు స్త్రీ లోలిడివి కాదా ? పేకాట పాపారావు కాదా ? పక్క రాష్ట్రం లలో గోవా,ఢిల్లీ, బెంగుళూరు హైదరాబాద్ లో నెలకు ఒకసారి వెళ్లి చేసే పాడు పనులు ఏమిటి అనేది తెలియదా ? మిస్టర్ డివి ఇంటిపై జరిగిన, జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు ప్రజలకు తెలియదా ? మిస్టర్ డివి క్కడో ఉన్న నిన్ను (విద్య వ్యాపారం చేసుకునే నిన్ను) తీసుకొని వచ్చి మునిసిపల్ చైర్మన్ చేసిన గౌరవ ఎంఎల్ఏ భర్త ఏ ఎం సి చైర్మన్ హరిసింగ్ పై నువ్ నీకు అనుకూల (కుల)పత్రికలలో షాడో ఎమ్మెల్యే ప్రోద్భలంతో మేము అవిశ్వాస తీర్మానం పెట్టాము అని ప్రచారం చేయించడం లేదా ? మిస్టర్ డివి జిల్లా కు సంభందం లేని నికులం వాడు ఉన్నాడు అని అహంతో ఈరోజు గిరిజన ఎమ్మెల్యే కుటుంబం ను బ్లాక్ మెయిల్ చేస్తున్నది నీవు కాదా ? మిస్టర్ డివి ముఖ్యమంత్రి తో మంత్రులు కేటీఆర్ పువ్వాడ తో నియోజకవర్గ పట్టణ సమస్యలు చెప్పి అభివృద్ధి గురించి నిధులు ఎంఎల్ఏ తెస్తే అది నువ్ తెచ్చినట్లు,అభివృద్ధికి నిసొంత డబ్బులు ఖర్చు చేస్తున్నట్లు ని సొంత డబ్బా కొట్టుకుంటూ మెసేజ్ లు సోషల్ మీడియాలో పెట్టుకొని ప్రచారం చేసుకుంటుంది నిజం కాదా ? మిస్టర్ డివి.నీకు నిజంగా ఎం.ఎల్.ఎ పై గౌరవం ఉంటే, బిఆర్ఎస్ పార్టీ గురించి నువ్ కష్టపడేది అయితే,చదువుకున్న వాడివి కదా,3 సం' చైర్మన్ పదవి అనుభవించావు కదా, నా వలన ఎమ్మెల్ ఏ దంపతులకు బి ఆర్ఎస్ పార్టీకి కానీ నష్టం కలగ కూడదు అని రాజీనామా ఎందుకు చేయడం లేదు ?

మిస్టర్ డివి,మునిసిపల్ లో జరుగుతున్న అభివృద్ధి పనులలో ని బినామీ (గడిపర్తి శ్రీను) ఉన్నది నిజం కాదా ? మిస్టర్ డివి..నీవు చైర్మన్ అయిన తరువాత వచ్చిన అక్రమ సంపాదన తో నీకు అహం పెరగడంతో నీకు ఉన్న సన్నిహితులు దూరం అయినది నిజం కాదా ? మిస్టర్ డివి .ఇంకా చెప్పుకుంటూ పోతే చదవడానికి,వ్రాయడానికి పుస్తకం పడుతుంది,నీకు ఇప్పటికి అయిన గౌరవ ఎంఎల్ఏ దంపతుల పై, బి ఆర్ ఎస్ పార్టీ పై గౌరవం ఉంటే,వారి శ్రేయస్సు కోరుకునేవాడివే అయితే మహిళల పట్ల గాని, ఎస్సీ, ఎస్ టి, బి సి, లపై నీకు గౌరవం ఉంటే ఇప్పటికి పోయింది ఏమి లేదు రాజీనామా చేయి,అంతే కాని ఆత్మగౌరవం కోసం గత ఏడాది నుండి నిపై పోరాడుతున్న మమ్ములను కించపరిచేలా డబ్బులకు అమ్ముడు పోయాము అని,మా వెనుకాల షాడో ఎం.ఎల్.ఎ ఉన్నారు అని ప్రచారం చేస్తున్నావు, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలకు ఏమనాలో తెలియడం లేదు ఎందుకంటే. డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్ కల్పించిన రాజ్యాంగ పరమైన హక్కులు అమలు జరగడం లేదు ఇంకా అగ్రకులాల క్రింద అణిచివేయబడుతున్నాము కాదా ? చెప్పండి, ఎందుకు అంటున్నాము అంటే ఈ మాట ప్రజల చేత ఎన్నుకోబడ్డ శాసనసభ సభ్యులకు ఎం.ఎల్.ఎ కి) అధికారం ఉపాయిగించుకునే అవకాశం లేదు, ఎందుకంటే వారు గిరిజనులు కాబట్టి (ఒకరు జిల్లా పార్టీ అధ్యక్షులు, మరొకరు మన ఎంఎల్ఏ ),కానీ జిల్లా కానీ అతను శాసనమండలి సభ్యుడు ( ఎమ్మెల్ సి) పెత్తనం చేయవచ్చు (కమ్మ కాబట్టి) ఇంకా దౌర్భాగ్యం ఏమిటి అంటే అట్టి అహంకారిని పదవి నుండి కాపాడుకోవడానికి

1) ఒకడు ముందు ఉండి(పట్టణ కార్యదర్శి పరుచూరి) బి సి, వైశ్య ల ఇండ్ల ముందు ధర్నా చేయిస్తాడు,దానికి ఒక్క వైశ్యుడు బిసి, లు స్పందించం2) వారిని కాపాడుకోవడానికి ఒకడు (యలమద్ది రవి) ఇష్టం వచ్చినట్లు సోషల్ మీడియా లో పోస్టులు పెడతాడు,మనం ఒక్కరు కూడా ఖండించం,3) వారిని కాపాడుకోవడానికి ఒకడు (తుమ్మలపల్లి ప్రసాద్) వారికి అనుకూలమైన వార్తలు వ్రాస్తాడు,కానీ దానిని ఖండించం

4) అతని బినామీ గడిపర్తి శ్రీను గ్యాంగ్ లు దింపుతాడు,అందులో అందరూ మనవాళ్లే ( ఎస్సీ, ఎస్టీ, బీసీ,) మైనారిటీ లు)కానీ మన వాళ్ళు మన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లు అయిన అజాం అన్న,వార రవి అన్న, అబ్దుల్ నబీ అన్న,అంకాపాక నవీన్ అన్న,మేకల శ్యామ్ అన్న,నెమలి ధనలక్ష్మి, మోగిలి లక్ష్మి అక్క,కాల్వల సుధాకర్ (లాయర్)అన్న, మెరుగు కార్తిక్ తమ్ముడు ఇలా మన వాళ్ళు మన ఇండ్ల ముందు ధర్నా లు,కోడి గుడ్లతో దాడులు చేస్తారు,వారు వేస్తున్న రాజకీయ కుట్రలలో మనవాళ్ళతో మనల్నే శాశిస్తున్నారు అది గమనించండి సోదరులారా, రానున్న రోజుల్లో ఏదయితే పట్టణ ప్రజలు నిన్ను డివి సర్ అని గౌరవం ఇచ్చారో,అదే ప్రజలు తగిన బుద్ధి చెప్తారు. గుర్తుపెట్టుకో,చిట్ట చివరిగా ఒకమాట ఈరోజు నువ్ అధర్మంగా గెలవొచ్చు కానీ ఏరోజుకు అయిన ధర్మందే గెలుపు అవుతుంది గుర్తుపెట్టుకో...బాధిత మహిళ ఎస్సీ, ఎస్ టి, బిసి, కౌన్సిలర్స్, ఇల్లందు.

## యానాం టు కాటారం తూర్పున మద్యం వీరప్పన్ హల్చల్

- ప్రేక్షక పాత్ర వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు




కాటారం, ఫిబ్రవరి 10, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలో అక్రమ మద్యం వ్యాపారం ఏరులై పారుతుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.కేంద్ర పాలిత ప్రాంతమైన యానం నుండి కాటారం సబ్ డివిజన్ పరిధిలోకి అక్రమ నకిలీ మద్యం జోరుగా సరఫరా అవుతున్నట్లు మద్యం ప్రియులు,స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో నెలరోజుల పాటు కురిసిన భారీ వర్షాల సమయంలో యానాము నుండి లారీలో వస్తున్న నకిలీ మద్యంతో వస్తున్న లోడు లారీ మహాముత్తారం-యామనపల్లి మధ్యలో వాగులో కొట్టుకుపోయినట్లు ఆనాడు స్థానికులు తెలిపారు. ప్రభుత్వం నిబంధనలు, సంబంధిత ఆబ్కారిశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలను తుంగలో తొక్కిన ఆ మద్యం సిండికేట్ వ్యాపారి కనుసన్నల్లోనే నిత్యం నకిలీ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.పూర్వ వరంగల్ జిల్లా పరిధితో పాటు కాటారం సబ్ డివిజన్లో ఆ మద్యం కింగ్ వ్యాపారికి 100కు పైగా మద్యం షాపులు ఉండడంతో ఆ వీరప్పన్ ఆడిందే ఆటగా పాడిందే పాటగా వ్యవహారం నడుస్తోంది.ప్రభుత్వ అధికారులు,ఎక్సైజ్ అధికారులు,ప్రజాప్రతినిధులు నకిలీ మద్యం వ్యాపారం జోరుగా సాగిస్తున్న ఆ యజమానికే వత్తాసు పలకడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

నిబంధనలను పాతర పెట్టి కాటారం సబ్ డివిజన్లో సిండికేట్ అయిన మద్యం దుకాణ వ్యాపారుల ఆగడాలకు అంతే లేదని,అధిక ధరలకు విక్రయిస్తున్నారని మద్యం ప్రియులు,స్థానికులు ఆరోపిస్తున్నారు.పేరున్న మద్యం బ్రాండ్లను బ్లాక్ చేసి స్టాకు లేదని కుంటి సాకులు చెప్తున్నారని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదని మద్యం ప్రియులు ఆరోపించారు. మద్యం వ్యాపారుల ఆగడాలకు అంతే లేదని,కాటారంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటీవల ధర్నా కార్యక్రమం చేపట్టిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని సర్వత్ర ఆరోపణలు ఉన్నాయి. ఏమి చేసినా చెల్లుతుందనే ధీమాతో మద్యం వీరప్పన్ ఆగడాలకు అంతే లేదని అనుకుంటున్నారు. మద్యంప్రియుల కోసం అనుకూలంగా కాటారం సబ్ డివిజన్ పరిధిలో రెండు,మూడు మద్యం దుకాణాల యజమానులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా క్రయ,విక్రయాలు నిర్వహిస్తున్న క్రమంలో వారిపై ఎక్సైజ్ ఉన్నతాధికారులకు ఆ మద్యం వీరప్పన్ ఫిర్యాదులు చేయడంతో విదిలేని పరిస్థితిలో ఆ మద్యం దుకాణ యజమానులు ఇతనికే ఆ షాపులు అప్పజెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ ప్రాంత మద్యం దుకాణాలకు మంచిర్యాల జిల్లా నుండి మద్యం సరఫరా చేస్తుండగ నిబంధనలకు విరుద్ధంగా కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం నుండి అక్రమ నకిలీ మద్యాన్ని సరఫరా చేసి మద్యం ప్రియుల, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆ తూర్పు వీరప్పన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.తానే అంటే తందాన అన్నట్లు ఆ మద్యం వీరప్పన్ కు స్థానికంగా మద్యం షాపులు నిర్వహిస్తున్న యజమానులు తమ ఇష్టం వచ్చిన రీతిలో మద్యం అమ్ముతూ తమకేమీ కాదన్న ధీమాతో గ్రామాలకు సరఫరా చేసి అక్రమంగా లక్షలు గడుస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.నకిలీ మద్యానికి ఎన్నడూ సంకెళ్ల పడతాయోనని స్థానికులు ప్రభుత్వ యంత్రాంగం తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు.

## ఇష్టారాజ్యంగా మన ఊరు- మన బడి కార్యక్రమం

- పనులు చేయకుండా కాలం గడుపుతున్న సంబంధిత కాంట్రాక్టర్
- గుంతలు తీశారు... మరిచారు
- పట్టించుకోని సంబంధిత అధికారులు



అనంతగిరి, ఫిబ్రవరి 10, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుంది పల్లెల్లోని పాఠశాలలను అందంగా తీర్చిదిద్దుతుంది శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను కూల్చి నూతన భవన నిర్మాణ లతో పాటు చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణాల కోసం అదనపు తరగతుల కోసం కోట్ల రూపాయలను ప్రభుత్వం వెచ్చిస్తుంది మన ఊరు మన బడి పథకాన్ని ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా, అన్ని పనులను వేగంగా అమలు చేయడంకోసం పాఠశాల నిర్వహణ కమిటీ లకు బాధ్యతలు అప్పగించడం జరిగింది ఇద్దరు ఎస్ఎంసీ సభ్యులు, గ్రామ సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సభ్యులుగా ఏర్పాటు చేసి విధివిధానాలను రూపొందించింది రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం దిశగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారుల తీరు వలన ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనం ఊరు మన బడి కార్యక్రమం అభాసుపాలవుతుంది

గుంతలు తీశారు మరిచారు....!

మన ఊరు మన బడి కార్యక్రమం లో భాగంగా మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల ఎంపికైంది పాఠశాలలోని అదనపు తరగతి కోసం ప్రహరీ గోడ త్రాగు నీటి సదుపాయం విద్యుద్దీకరణ చిన్న పెద్ద మరమ్మతుల కోసం పాఠశాలకు సుమారు 21 లక్షల 50 వేలు రూపాయలు ప్రభుత్వం అంచనా వేసింది పనులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది సంబంధిత కాంట్రాక్టర్ మాత్రం తమకేమీ పట్టనట్లు పాఠశాలలోని విద్యుద్దికరణ పనులను మాత్రమే చేసి తనకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు అని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతలు పూడ్చి వేసేలా చర్యలు తీసుకోవాలని అంటున్నారు మన ఊరు మన బడి నిర్మాణ పనులు త్వరగతిన పూర్తి చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

పాఠశాల వైపు కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు...?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మన ఊరు మన బడి కార్యక్రమం సంబంధిత అధికారుల వలన అబాసుపాలవుతుంది పాఠశాలలో జరిగే నిర్మాణాల వైపు సంబంధిత అధికారులు కన్నెత్తి చూడటం లేదని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు.

అధికారులు స్పందించి యుద్ద ప్రాతిపడికన పనులు పూర్తి చేయాలి: వంగవీటి శ్రీనివాస రావు

వాయిల సింగారం గ్రామంలో మన ఊరు మన బడి పథకం కింద గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల ఎంపిక అయినది సంబంధిత అధికారులు పాఠశాల యాజమాన్యం పాఠశాల నిర్వహణ కమిటీ వారు పనుల నిర్మాణంలో అలసత్వం వహిస్తున్నారు ఇప్పటి వరకు పాఠశాలలో పనుల ప్రారంభం కాకపోవడం విడ్డూరం అలాగే పాఠశా లలోని అదనపు తరగతి కోసం త్రవ్విన గుంతలను వెంటనే పూడ్చలి చిన్న పిల్లలు గుంతల్లో పడే అవకాశం ఉన్నందున అధికారులు వెంటనే గుంతలు పూడ్చాలి

కాంట్రాక్టర్ దగ్గర పైసలు లేకనే పనులలో జాప్యం: ఎఈ హర్ష

ఈ విషయంపై ఎఈ హర్షను వివరణ కోరగా సంబంధిత కాంట్రాక్టర్ దగ్గర పైసలు లేవని సాకుతో పనులలో జాప్యం జరుగుతోంది అని అన్నారు వారం రోజులలో పనులలో పురోగతి లేకపోతే నోటీసులు జారీ చేసి అగ్రిమెంట్ రద్దు చేయడం జరుగుతుంది అని అన్నారు ఈ నివేదికను పై అధికారులకు అందజేసి నూతన కాంట్రాక్టర్ కు పనులను అందించటం జరుగుతుంది.

## సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఏసిపి



వరంగల్, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : నూతనంగా వరంగల్ ఏసిపి గా బాధ్యతలు స్వీకరించిన బోనాల కిషన్ శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చల అందజేశారు.

## వరంగల్ కమిషనరేట్ పరిధిలో మరో ఎస్సై సస్పెన్షన్




నల్లబెల్లి,ఫిబ్రవరి 10, మనం న్యూస్ : వరంగల్ కమిషనరేట్ పరిధిలో మరో పోలీస్ ఆఫీసర్‌పై వేటు పడింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఎస్సైని సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఎన్.రాజారావు నల్లబెల్లి సబ్ ఇన్ స్పెక్టర్ గా పని చేస్తున్నాడు. ఈయనపై అవినీతి ఆరోపణలు రావడంతో సీపీ ఏ.వీ రంగనాథ్ విచారణ చేపట్టారు. అవినీతి ఆరోపణలు రుజువు కావడంతో గురువారం సస్పెండ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వద్దుడు మృతి



బచ్చన్నపేట, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : ప్రమాదవశాత్తు బావిలో పడి వద్దుడు మృతి చెందిన సంఘటన మండల లోని లింగంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. శుక్రవారం పోలీసులకు మతుడి మేనల్లడు జంగిటి బాలకష్ణ అందించిన ఫిర్యాదు మేరకు మేన మామ నాగపురి బాలయ్య (75) దంపతులు పడమటి కేశవపూర్ వాస్తవ్యులు, కాని వారికి తోడునీడ ఎవరు లేకపోవడంతో నా దగ్గరే నివసిస్తున్నారు ప్రతి రోజు స్నానానికి దగ్గర్లోని వ్యవసాయ బావి దగ్గరకు వెళ్లి బట్టలు ఉతుక్కొని, స్నానం చేసేవాడని తెలిపారు. రోజు వారీగా గురువారం ఉదయం స్నానికి వెళ్లి తిరిగి రాలేదు మేము సాయంత్రం వెళ్లి చూడగా బావి గడ్డమీద బట్టలు ఉండడంతో అనుమానం వచ్చి బావిలోని నీళ్ల తోడి కొంకెండ్ల సహాయంతో వెతకగా మా మామ బాలయ్య మత దేహం బయటపడిందని పేర్కొన్నారు. మా మామ ప్రమాదవశాత్తు బావిలోపడి మతి చెంది ఉంటాడని తెలిపారు. ఫిర్యాదు అందుకున్న ఎస్సై సజన్ కుమార్ దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి




లింగాల ఘనపురం, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : ఆడపిల్లలు చదువుతో పాటు నైపుణ్యం కలిగివుండాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సావిత్రి అన్నారు. మండలంలోని బండ్లగూడెం గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో లైఫ్ స్కిల్స్‌పై విద్యార్థినిలకు అవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి మాట్లాడుతూ ఆడపిల్లు ఆత్మవిశ్వాసం తో ముందుడుగు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీటిసి రంగు కుమార్ గౌడ్



రాయపర్తి, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేశాలు మేరకు రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంట సోమయ్య రేణుక కూతురు వివాహం కడిపికొండ ఫంక్షన్ హాల్లో శుక్రవారం జరుగగా ఈ వేడుకలో రాయపర్తి మండల జడ్పీటీసి రంగు కుమార్ గౌడ్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు దేవస్థాన డైరెక్టర్ చిన్నల ఉప్పలయ్య, రాయపర్తి మాజీ ఎంపీటీసి కుంట వినోద, పార్టీ నాయకులు కుంట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జీడికల్ అంగడి వేలం వాయిదా

లింగాల ఘనపురం, ప్రిబ్రవరి 10, మనం న్యూస్ : గత సంవత్సరం కంటే తక్కువ ఆదాయం రావడంతో అంగడి వేలం వాయిదా వేసినట్లు ఈఓ శేషు భారతి తెలిపారు శుక్రవారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సుప్రసిద్ధ ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరాచల రామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే అంగడి రహదారుల విక్రయ వేలం ఈ టెండర్ నిర్వహించినట్లు తెలిపారు కాగా ఈ వేలం పాటలో గిలి కత్తుల రమేష్ అనే వ్యక్తి ఒక్కరే పాల్గొని 13 లక్షల రూపాయలకు కోడ్ చేసినట్టు తెలిపారు గత సంవత్సరం అంగడివేలము 16 లక్షల 51,111 రూపాయల పాట రాగ ఈసారి 13 లక్షల రూపాయల పాట రావడంతో సరియైన ఆదాయం రాకపోవడంతో అంగడి వేలం వాయిదా వేసినట్టు తెలిపారు కాగా తిరిగి ఈనెల 23 న కలెక్టర్ కార్యాలయంలో ఈ టెండర్, సీల్ టెండర్, బహిరంగ వేలం ద్వారా అంగడి రహదారుల విక్రయ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ కొండబోయిన రాములు సిబ్బంది పాల్గొన్నారు

# ఆడబిడ్డలకు 'కల్యాణ లక్ష్మి' ఒక వరం

**ఎమ్మెల్యే చల్లా**

**కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే చల్లా**



వరంగల్, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఒక వరమని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా గీసుగొండ, సంగెం మండలాలకు చెందిన 86 మంది లబ్దిదారులకు 86,09,976/ రూపాయలు విలువ చేసే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను హనుమకొండలోని వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెండ్లీలు చేయడం కోసం ఆ



కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా తిరుగుతూ చూసిన సీఎం కేసీఆర్ రాష్ట్రం ఏర్పడిన వెంటనే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ పథకంతో ఎంతో మంది పేదలు పెండ్లీలు చేసి ఆర్థికంగా ఇబ్బందులు లేకుండా జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో పాటు రైతు బంధు, రైతు బీమా లాంటి పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీ లకు అతీతంగా అర్హులైనా ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. ఇలాంటి పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటిదన్నారు. గ్రామాల్లో అసత్య ప్రచారం చేస్తున్న ప్రతి పక్ష నాయకులకు కూడా ఈ పథకాలు అందజేస్తున్నామన్నారు. లబ్ధిదారుల వివరాలు గీసుగొండ మండలం(45) 45,05,220/-, సంగెం (41) 41,04,756/-. ఈ కార్యక్రమంలో మండలాల ముఖ్య నాయకులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కథలు కాదు కష్టాలు తీరుస్తా..

**- వైయస్సార్ టిపి అధ్యక్షురాలు షర్మిల**





నర్మెట్ట, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుంది విద్యా ఉద్యోగాలు ఉపాధి కరువై నిరుద్యోగులు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు నాయకులు చేస్తూ ప్రజలకు భద్రత కరువై తెలంగాణలో అరాచక రాజ్యం కొనసాగు తుందని పిట్ట కథలు కాదు గెలిపిస్తే పేదల కష్టాలు తీరుస్తానని వైయస్ఆర్ టిపి అధ్యక్షురాలు షర్మిల అన్నారు ప్రజా ప్రస్థానం పాదయాత్రలో భాగంగా మండలంలోని మచ్చుపాడు శుక్రవారం ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ మహిళలతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటిలో రాయి తీయలేనోడు ఏట్లో రాయితీస్తా అన్నట్లుగా ఇక్కడి రైతుల రుణమాఫీ లేదు 24 గంటల కరెంటు లేదు మహిళలకు 0 వడ్డీలు రుణాలు లేవు ఫీజు రియంబర్స్మెంట్ లేదు కేజీ టు పీజీ విద్య లేదు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేవు దళిత బంధు లేదు ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు అందవు ఇవన్నీ వదిలిపెట్టి దేశాన్ని ఉద్ధరిస్తానంటూ దున్నపోతు మీద వాన పడినట్లుగా పిట్టకథలు చెబుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ను ఏమనాలి అంటూ ఆమె ప్రశ్నించారు ప్రజలు తనను ఆశీర్వదిస్తే అర్హులైన వారందరికీ పెన్షన్లు నిరుద్యోగ భతి పేదలకు ఇండ్లు దళితులకు భూములు డబుల్ బెడ్ రూములు అందిస్తానని తెలిపారు.

# బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించని రాష్ట్ర ప్రభుత్వం


**తోట సురేందర్**

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంకు ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వికలాంగుల సంక్షేమం కోసం నిధుల కేటాయింపులో తీవ్ర నిర్లక్షం చేసిందని జనగామ జిల్లా కమిటీ ఆరోపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నదని ఎన్పిఆర్డి జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్ తీవ్రంగా విమర్శించారు మండల గౌరవ అధ్యక్షులు పిట్టల కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 2,90,396 వార్షిక బడ్జెట్లో రెవెన్యూ వ్యయం 2,11,685 కోట్లు ప్రతిపాదించింది రెవెన్యూ వ్యయంలో 2016 పిఆర్‌డి చట్టం ప్రకారం 5 శాతం నిధులు అంటే 10,584.25 కోట్లు కేటాయించాలి గత సంవత్సరం 89 కోట్లు మాత్రమే కేటాయించింది. కానీ ఈ బడ్జెట్లో 20 లక్షల మంది ఉన్న వికలాంగుల సంక్షేమం కోసం ఎందుకు నిధులు కెట్టాయించలేదు. ఆటిజంతో 5 లక్షల మంది చిన్నారులు బాధపడుతున్నారు. వినికిడి లోపంతో బాధపడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా క్లియర్ ఇంప్లాంటేశన్ ఆపరేషన్స్ చేస్తున్నామని చెప్పుతున్నారు కానీ ఈ బడ్జెట్లో నిధులు మాత్రం కేటాయించలేదు మానసిక వికలాంగుల సంరక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నరో బడ్జెట్ ప్రసంగంలో ఎందుకు లేదు ఈ సంవత్సరం మంజూరు చేసిన 8,96,592 పెన్షన్లకు ఈ బడ్జెట్లో నిధులు ఎందుకు కేటాయించలేదు. ఆసరా పెన్షన్లు లబ్ధిదారుల సంఖ్య పెంచిన ప్రభుత్వం బడ్జెట్లో నిధులను ఎందుకు ఇవ్వలేదు. మహిళా, శిశు సంక్షేమ శాఖకు 2,131 కోట్లు మాత్రమే కేటాయించింది. అన్ని వర్గాల ప్రజలు సంక్షేమం కోసం బడ్జెట్లో నిధులు కేటాయించి వికలాంగుల సంక్షేమం కోసం మాత్రం పైసా కేటాయించలేదు. వికలాంగుల వివాహ ప్రోత్సాహకం, స్వయం ఉపాధి రుణాల కోసం, పరికరాల కోసం ఎందుకు నిధులు కేటాయించలేదు. అన్ని శాఖలో ఉద్యోగ నియామకాలు చేస్తున్న ప్రభుత్వం వికలాంగుల సంక్షేమ శాఖలో ఉద్యోగ నియామకాల గురించి బడ్జెట్లో ఎందుకు పెట్టలేదు. పౌష్ఠిక ఆహారం అందించడమే మా లక్ష్యమని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్లో నిధులు ఎందుకు కేటాయించలేదు తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు, వారి సహాయకులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని 2016 ఆర్‌పిడి చట్టంలో ఉన్నప్పటికి ఈ బడ్జెట్లో ఎలాంటి ప్రస్తావన లేదు ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ 10,000 లకు పెంచేందుకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయిపులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు రఘునాథ్‌పల్లి మండల నాయ కుడు బడికే కుమార్, స్టేషన్ గణపురం మండల అధ్యక్షురాలు రమాదేవి, మండల నాయకుడు కె శ్రీనివాస్, గోవర్ధనగిరి గ్రామ ఉపాధ్యక్షుడు వలబోజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి


**వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్ డీజిల్ అందించాలి**

**ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్ రావు**



రాయపర్తి, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : రాయపర్తి మండల కేంద్రంలోనీ వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక ఫ్యూయల్స్ (హెచ్‌పి పెట్రోల్ పంప్) ను శుక్రవారం గ్రామీణ అభివద్ధి గ్రామీణ నీటిపారుదల శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు పెట్రోల్ పంపు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు అలాగే యాజమాన్యం పెట్రోల్ డీజిల్ లో కల్తీలకు పాటుపడకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి మండల ప్రజలకు నాణ్యమైనపెట్రోల్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనిమిరెడ్డి, జెడ్పీటిసి రవికుమార్ గౌడ్, రైతుబంధు మండల సమన్వయ సమితి కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, రాయపర్తి గ్రామ సర్పంచ్, ఎంపిటిసి రామచందర్, ఎంపీటీసి బిల్లా రాధికా సుభాష్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసి లు, నాయకులు, యాజమాన్యం సతీష్ రెడ్డి, నాగిరెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న హాథ్ సే హాత్ జోడయాత్ర



కాటారం, ఫిబ్రవరి 10 మనం న్యూస్: జయశంకర్ భూ పాలపల్లి జిల్లా కాటారం మండ లంలో హాథ్ సే హాత్ యాత్ర జోరుగా కొనసాగుతున్నది. శుక్ర వారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో యాత్ర నిర్వహించారు. మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి,మంథని ఎమ్మెల్యే డి.శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జాదురావుపేట,గూడూరు గ్రామాలలో హత్ సే హత్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధి గురించి వివరించారు. మహిళ గ్రామ కమిటీ అధ్యక్షురాలు కోట వినోద, ఉపాధ్యక్షురాలు దుర్గం బాలక్క, ప్రధాన కార్యదర్శి పర్శవేని లావణ్య,కార్యదర్శి నీలారపు పద్మ, కోశాధికారి అరకిల రమాదేవి, అధికార ప్రతినిధి అనుమాల రజిత, గౌరవ అధ్యక్షురాలు కోట వినోద, ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షులుగా కలవల వెంకటయ్యను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునురి ప్రభాకర్ రెడ్డి,ఎంపీపీ పంతకాని సమ్మయ్య,మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి,డీసీసీ ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న, మహిళా కాంగ్రెస్ కార్యదర్శి అంగోతు సుగుణ,మండల అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి, గ్రామ సర్పంచి ఆత్మకూరి రాజయ్య యాదవ్,మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సంపత్,చీమల రాజు, పరుశవెని మహేష్,కొమ్ము మహేష్, కొమ్ము రవి,తోట రవి, ఆరేళ్ల రవి,దుర్గం శంకరయ్య, చీకట్ల తిరుపతి, మహేష్ పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా

## డీఎస్ఓను సన్మానించిన ఆర్టీఐ అధ్యక్షులు నిమ్మల భద్రయ్య



మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : ఉత్తమ అవార్డు పొందిన పౌరసరఫరాల శాఖ లో పనిచేస్తున్న డీఎస్ఓ మొహమ్మద్ వాజిద్ అలీ లను ఆర్టి ఐ అధ్యక్షులు నిమ్మల భద్రయ్య,సభ్యులు సన్మానించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ జిల్లా అధ్యక్షులు నిమ్మల భద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కట్కూరి ఐలయ్య శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మహమ్మద్ వాజిదాహలి డిఎస్ఓ అనంతరం డి టి సి ఎస్ లు అబ్దుల్ రజాక్, అనిల్ కుమార్ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజల అవసరాలకు అందుబాటులో ఉంటూ పౌరసరఫరాల శాఖలో రైతుల అవసరాలకు దృష్టిలో పెట్టుకొని జాప్యం లేకుండా విధులు నిర్వహిస్తున్న వీరికి ఉత్తమ అధికారి అవార్డు రావడం జిల్లాకి గర్వకారణం అని వారు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు వారి వారి విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా సక్రమ మార్గంలో పాలన పారదర్శకంగా పనులు పూర్తి చేయాలని సూచించారు.

## అంగన్‌వాడీ బిల్డింగును ప్రారంభించిన జడ్పిటిసి, ఎంపీపీ



మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 10, మనం న్యూస్: మండలంలోని పిడిసిల్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి వన్ సెంటర్ ను స్థానిక సర్పంచ్ నైనాకంటి ప్రభాకర్ తో కలిసి జడ్పిటిసి జోరుక సదయ్య, ఎంపీపీ యారా సుజాత సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి దండ వెంకటేశ్వర రెడ్డి, అంగన్వాడి టీచర్లు గంట స్వరూప, శ్రీమతి, శ్యామల, అంగన్వాడి సూపర్వైజర్ మాధవి, కట్కూరి ఐలయ్య, మాదం సురేష్, తదితరులు ఉన్నారు.

## వ్యాపారంలో నష్టంతో వ్యక్తి ఆత్మహత్య



మల్హార్, ఫిబ్రవరి 10, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రం తాడిచర్ల గ్రామంలో కిరాణా దుకాణం నిర్వహిస్తున్న వ్యక్తి వ్యాపారం సరిగా జరగకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన శుక్రవారం నాడు చోటు చేసుకుంది. కొయ్యూరు ఏఎస్ఐ కుమార స్వామి తెలిపిన వివరాల ప్రకారం పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన రామని రమేష్ (38) గత 15 సంవత్సరాలుగా తాడిచెర్ల గ్రామంలో కిరాణా దుకాణం నిర్వహిస్తున్నాడు. కాలక్రమంలో కిరాణా వ్యాపారం సరిగా నడపకపోవడంతో తన అత్తగారిల్లు అయిన హన్మకొండ లోని గోపాలపూర్ కు తన భార్యను తీసుకెళ్లి అక్కడే ఒక సూపర్ మార్కెట్లో పనికి కుదిర్చాడు. భవిష్యత్తు పైన భయాందోళనకు గురైన రామని రమేష్ శుక్రవారం ఉదయం పురుగుమందు త్రాగాడు. గమనించిన ఇంటి ప్రక్కల వారు అతని తండ్రికి సమాచారం ఇచ్చి మంథని ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య కూతురు ఉన్నారు. మృతుని తండ్రి రామని రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కుమార స్వామి తెలిపారు.

## ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటాం



కాటారం, ఫిబ్రవరి 10 మనం న్యూస్: భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటామని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నేత,సింగిల్ విండో చైర్మన్ చల్ల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. కాటారం,మహాముత్తారం మండలాల్లోని గూడూరు, రెడ్డిపల్లి గ్రామాలకు చెందిన వ్యక్తులకు ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్నారు.రెడ్డిపెల్లికి చెందిన విజయేందర్ అనారోగ్యానికి గురైతే చికిత్స నిమిత్తం అతనికి నారాయణరెడ్డి ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. భారత రాష్ట్ర సమితి గూడూర గ్రామ కమిటీ యూత్ అధ్యక్షులు గోమాస విక్రమ్ భార్య పైచదువుల అవసర నిమిత్తం అందజేసి ఉన్నత చదువుకోవాలని సూచించారు.ప్రతి కార్యకర్తకు సమస్య వస్తే నేనున్నాని ముందు ఉండి,ప్రతి కార్యకర్తకు కంటికి రెప్పల కాపాడుకుంటామని వారికి భరోసా ఇచ్చారు.ఆపదలో ఉన్న అభాగ్యులకు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకుని సహృదయముతో అక్కున చేర్చుకున్న బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు, కాటారం సింగిల్ విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి తీరు హర్షినియమని బాధితులు పేర్కొన్నారు.చల్ల నారాయణరెడ్డి వెంట మండల బిఆర్ఎస్ నాయకులు వీరగోని కిరణ్ గౌడ్ ఉన్నారు.

# ధృడమైన సంకల్పంతో పోటీ పరీక్షల్లో విజేతలు

- రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రదం పటేల్
- వికారాబాద్‌లో వెనుకబడిన తరగతుల
- సంక్షేశాఖ ఆధ్వర్యంలో బీసీ స్టడీ సర్కిల్ లో గ్రూప్-3, 4 శిక్షణ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

వికారాబాద్, ఫిబ్రవరి 10, మనం ప్రతినిధి: దృఢ సంకల్పంతో పోటీ పరీక్షల్లో ఉద్యోగ సంపాదనే ధ్యేయంగా విజేతలుగా నిలవాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రదం పటేల్ అన్నారు.శుక్రవారం వికారాబాద్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తాండూర్ డివిజన్ బీసీ స్టడీ సర్కిల్ లో గ్రూప్-3, 4 శిక్షణ పొందిన విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి కమిషన్ సభ్యులు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన యువతి యువకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధించిన తర్వాత నిరుద్యోగ సమస్యను తీర్చేందుకు జోనల్ వ్యవస్థను తీసుకువచ్చి 95 శాతం స్థానికులకే ఉద్యోగం వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే లక్ష 32 వేల ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని అంతేకాకుండా ప్రస్తుతం వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న 90 వేల పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగిందని జరిగిందని తెలిపారు. గ్రూప్-3,4 లో 10,500 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రైవేటు కేంద్రాల్లో ఇప్పుడిప్పుడు శిక్షణలు మొదలుపెట్టారని, జిల్లాలో మూడు నెలల ముందు నుండే సంబంధిత సబ్జెక్టుల పైన శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. శిక్షణ పొందిన యువత తప్పనిసరిగా పెద్ద మొత్తంలో ఉద్యోగాలు సంపాదించి జిల్లాకు మంచి పేరు తెస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగ నియా మకాల ప్రక్రియ ఎటువంటి అపనమ్మకం, అపోహలకు తావునీ యకుండా నిజాయితీగా చేపట్టడం జరుగుతుందని యువతకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల పేదలకు పోటీ పరీక్షల్లో తర్ఫీదు నిచ్చేందుకుగాను బీసీ స్టడీ సర్కిల్ ద్వారా శిక్షణ ఇచ్చి వివిధ అంశాల్లో నిపుణులైన వారిచే నాణ్యమైన స్టడీ మెటీరియల్ ను సిద్ధం చేసి అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రైవేటు కోచింగ్ సెంటర్లకు దీటుగా బీ.సీ. స్టడీ సర్కిల్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని కమిషన్ సభ్యులు తెలిపారు. జిల్లాలో రెండు బీసీ స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని జిల్లా కేంద్రంతో పాటు తాండూరు డివిజన్ లో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసుకొని 95 మందికి పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకోవడం సంతోషదాయకమని కమిషన్ సభ్యులు ఈ సందర్భంగా అన్నారు. తాండూరు ప్రాంతానికి స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి చేసిన బీ.సీ. కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ కు శిక్షణ పొందిన



తాండూర్ యువతీ, యువకులు కృతజ్ఞతలు తెలిపారు. స్టడీ సర్కిల్ ఏర్పాటుతో మారుమూల ప్రాంతాల్లో ఉన్న మాకు ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. ఇక మీదట మాలాంటి నిరుద్యోగులకు స్టడీ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, డి బి సి డబ్ల్యూ ఉపేందర్, అసిస్టెంట్ బీ సి డబ్ల్యూ భీమ్ రాజ్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

## ఘనంగా మహా పడి పూజ



ఎల్బీనగర్, ఫిబ్రవరి 10, (మనం న్యూస్): ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శివ గురు స్వామి ,కొప్పుల కాటం రాజు గౌడ్, శివ శక్తి అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో మహా పడి పూజ, జ్యోతిర్ముడి, అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో శివ , నర్సి రెడ్డి, పెద్దపూర సైదులు, రాజు నాయక్, పగిళ్ళ పురుషోత్తం, వరుణ్, ప్రేమ్ నాయక్, జహంగీర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



ఎల్బీనగర్, ఫిబ్రవరి 10, (మనం న్యూస్): గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయిన సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం చైతన్యపురి మెట్రో పోలీస్ స్టేషన్ వద్ద ఓ మృతదేహం పడి ఉన్నట్లు 108 సమాచారం వచ్చిందని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చనిపోయిన వ్యక్తి కి దాదాపు 50 సంవత్సరాల వయసు ఉంటుందని టీ షర్టు ధరించి ఉన్నాడని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

## జిల్లా నూతన కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



కోడంగల్, ఫిబ్రవరి 10, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా నియమితులైన నారాయణరెడ్డి ని శుక్రవారం రోజు కోడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి బిఆర్ ఎస్ నాయకులతో కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలనలో భాగంగా, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేరేందుకు, పెండింగులో ఉన్న అనేక పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, జిల్లా అభివృద్ధికి తనవంతు కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్,దామోదర్ రెడ్డి, కోట్లయాదగిరి, విష్ణువర్ధన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శేరి నారాయణరెడ్డి, ఉప్పరి మహేందర్, సోమ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు

## సేవాలాల్ జయంతిని సెలవుగా ప్రకటించాలి

- బషీరాబాద్ మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరేష్ చౌహాన్



బషీరాబాద్, ఫిబ్రవరి 10, మనం న్యూస్: సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15ను ప్రభుత్వం సెలవుగా ప్రకటించాలని బషీరాబాద్ మండలం ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరేష్ చౌహాన్ ప్రభుత్వాన్ని కోరడమైనది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ జయంతి ఇంకా ఐదు రోజులు మాత్రమే ఉన్నది కాబట్టి ప్రభుత్వం వెంటనే సెలవు దినంగా ప్రకటించాలని కోరడమైనది.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి బీవి జి ఫౌండేషన్ సహాయం



తాండూర్ టౌన్, ఫిబ్రవరి 10, (మనం న్యూస్): తాండూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కల్లూరు అంజి తన కూతురు రేణుక కు ఇటీవలే పెళ్లి చేయాలని నిశ్చయించారు. కానీ ఆ నిరుపేద కుటుంబానికి పెళ్లి చేసే ఆర్థిక స్తోమత లేకపోవడం వల్ల చాలా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న బి విజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, తాండూర్ బాలాజీ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్ మీ నిరుపేద కుటుంబానికి నేను అండగా ఉంటానని సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. ఫౌండేషన్ తరపున పెళ్లి కూతురుకు కానుకగా పుస్తె, మెట్టాలను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మల్కాపూర్ ఎంపీటీసీ రవి సిండే, గని కార్మిక సంఘం మాజీ వైస్ చైర్మన్ ఎస్ పండరి, టిఆర్ఎస్ నాయకులు వి మల్లేశం, మైనార్టీ సెల్ అధ్యక్షులు పటేల్ తదితరులు కలసి కుటుంబ సభ్యులకు అందజేశారు. తదనంతరం పెళ్లికూతురు తల్లిదండ్రులు బి వి జి ఫౌండేషన్ యొక్క అధినేత డాక్టర్ సంపత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.



**దళిత బంధు పథకం కోసం ఎంతోమంది యువకులు వేచి చూస్తున్నారని వారికి నచ్చిన వారికి దళిత బంధు పథకం అందజేయడం సిగ్గుచేటని తెలంగాణ రాష్ట్ర దళిత మోర్చా మీడియా కన్వీనర్ జనపాల మధు అన్నారు. సైదాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మొక్కుబడిగా నేతలు తమ అనుకులూరు ఇచ్చి కమిషన్ దండుకుంటున్నారని ఆరోపించారు. అసలైన అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా పాతబస్తీలో దళిత బంధు మంజూరులో అవకతవకల ను త్వరలో బయటపెడతానని స్పష్టం చేశారు.**

**ఎల్బీనగర్, ఫిబ్రవరి 10, (మనం న్యూస్)**

## బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల వ్యవసాయానికి ఇచ్చిన హామీ

- 24 గంటల కరెంటు ఉచితంగా రైతులకు ఇవ్వాలని సీపీఎం డిమాండ్



తాండూరు, ఫిబ్రవరి 10, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా సిపిఎం తాండూర్ నియోజకవర్గం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు తాండూరు పట్టణంలో సిపిఎం జిల్లా నాయకులు కే శ్రీనివాస్ బుగ్గప్ప మాట్లాడుతూ కేంద్రం బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సవరణ చట్టం వెంటనే వెనక్కి తీసుకోవాలని. రైతులకు బోర్లకు మీటర్లు పెట్టి దుర్మార్గమైనటువంటి విద్యుత్ సవరణ చట్టం వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులకు వ్యవసాయానికి విద్యుత్ 24 గంటల కరెంటు ఉచితంగా ఇస్తామని మోసం చేస్తున్నారు ఇప్పుడు కరెంటు కోతలు విధిస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది రైతు రుణమాఫీ 2 లక్షల రూపాయలు వరకు వెంటనే చేయాలని రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 24 గంటలు కరెంటు కోతలు లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇప్పుడు 5 మరియు 6 గంటలు ఇవ్వడం వల్ల బోర్ బావి ల కింద పంటలు వేసుకున్న రైతులు కరెంటు కోతల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై చిన్న చూపు చూస్తూ గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వకుండా ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని అన్నారు తాండూర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి రైతుల అందరిని సమీకరించి పెద్ద ఎత్తున కరెంట్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కెవిపిఎస్ నాయకులు కే. గోపాల్ రాజు విజయ్ పాల్గొన్నారు

## వృత్తి నైపుణ్య శిక్షణతోనే మహిళల ఆర్థిక అభివృద్ధి

- బ్యాంకర్లు ఉచిత శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడము అభినందనీయం
- ప్రభుత్వం మహిళల కొరకు ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి
- జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి



తాండూరు, ఫిబ్రవరి 10, మనం న్యూస్.వృత్తి నైపుణ్య శిక్షణతోనే మహిళల ఆర్థిక అభివృద్ధి సాధ్యమని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గం కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి అన్నారు బ్యాంకర్లు గ్రామీణ మరియు ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తాండూర్ తాండూరు పట్టణంలో బస్టాండ్ ఎదురుగా కాంప్లెక్స్ పైన తాండూర్ పట్టణానికి చెందిన మహిళలకు 45 రోజులపాటు ఎంబ్రా యిడరీ లో శిక్షణ నిర్వహిస్తున్నారు ఈ శిక్షణ కేంద్రాన్ని ఈరోజు మధ్యాహ్నం జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి సందర్శించారు ఈ సందర్భంగా రాజ్ కుమార్ శిక్షణ నిర్వాహకురాలు సంధ్యారాణి మరియు శిక్షణ తీసుకుంటున్న మహిళలతో మాట్లాడుతూ పలు బ్యాంక్ సంస్థలు వికారాబాద్ జిల్లా తాండూర్ లో రక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మహిళలంతా ఏకగ్రతతో శిక్షణ పూర్తి చేసుకొని ఆర్థికంగా ఉన్నతమైన స్థానాల్లో ఎదగాలని ఆకాంక్షించారు అలాగే ప్రభుత్వం కూడా ప్రతి మండల కేంద్రంలో ఆధునికమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని కోరారు కార్యక్రమంలో యాలాల్ మండల్ అధ్యక్షులు లక్ష్మణ చారి సోషల్ మీడియా ఇన్చార్జ్ బసవరాజ్ యువ నాయకులు జూటుపల్లి వెంకట్ రాము ముదిరాజ్ లక్ష్మణ్ ఉపేందర్ సురేందర్ సాయికుమార్ అడల్పూర్ అనంతయ్య వడ్ల శ్రీనివాస్ చారి పాల్గొన్నారు

## తొమ్మిదవ రోజుకు చేరిన భాషా పండితుల నిరసన

- ప్రభుత్వం వెంటనే స్పందించాలని
- వికారాబాద్ జిల్లా పండిత పరిషత్ అధ్యక్షుల డా.మానుపురి వెంకటేశ్వర్లు



బషీరాబాద్, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : వికారాబాద్ జిల్లాలో పనిచేస్తున్న ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో భాష పండితులకు ప్రభుత్వం పదోన్నతులు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ ఫిబ్రవరి 2 నుండి 9,10 తరగతులను బోధన చేపట్టకుండా సహాయ నిరాకరణ ఉద్యమం చేస్తున్నారు. తమ జాబ్ చార్ట్ ప్రకారం 6,7,8 తరగతులు మాత్రమే బోధిస్తున్నారు. ఫిబ్రవరి నెలలో రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీలు మరియు పదోన్నతుల షెడ్యూల్ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అందులో అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పిస్తున్నది కానీ తెలుగు హిందీ భాషలకు సంబంధించిన పదోన్నతులు మాత్రం చేపట్టడం లేదు. ఇలా మిగతా సబ్జెక్టుల కంటే తెలుగు, హిందీ భాషల ఉపాధ్యాయులను పట్టించుకోకపోవడం అనేది కొత్త కాదు. దశాబ్దాలుగా భాషా పండితులతో వెట్టి చాకిరి చేయించుకుంటూ, సమాన విద్యార్హతతో సమాన బోధన చేస్తున్నప్పటికీ, తీవ్ర వివక్షతను ఎదుర్కుంటున్నారు. భాషా పండితులుగా నియామకమై, భాషా పండితులుగానే పదవి విరమణ పొందుతున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత తమ కలలు నెరవేరుతాయి అని ఎంతో ఆశగా తెలంగాణ సాధన పోరాటానికి తమ సహాయ సహకారాలను అందించడం జరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 లో ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా భాషా పండితులందరినీ అప్గ్రేడ్ చేస్తానని హామీ ఇచ్చారు. 15 రోజుల్లో కోర్టు సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చినప్పటికీ, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉంది భాషా పండితుల పరిస్థితి. మరియు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే భాషా పండితుల సమస్యల పరిష్కరించాలని కోరుచున్నాము.

# నేడు మెగా జాబ్‌మేళ

- అటెండర్ నుంచి ఐటీ వరకు ఉద్యోగాలు

ఎల్బీనగర్, ఫిబ్రవరి 10, (మనం న్యూస్): నిరుద్యోగులకు శుభవార్త. ఉన్నత చదువులు చదువుకుని ఉపాధి లేక..ఉద్యోగం రాక ఇబ్బంది పడుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు అండగా నిలబడాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్రె డ్డి భావించారు. ఆ మేరకు ఈ నెల 11న సరూర్నగర్ ఇండోర్ స్టేడియం వేదికగా వందలాది కంపెనీలతో జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి దరఖాస్తులు, అక్కడిక్కడే అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేయనున్నారు. నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా నియోజకవర్గంలో ఆన్లైన్, ఆఫ్లైన్ వేదికగా విస్తృ్రత ప్రచారం చేస్తూ...ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. అంతేకాదు ప్రభుత్వ విభాగాల్లో ఖాళీల భర్తీకి ఇప్పటికే నోటిఫికేషన్లు జారీ చేసింది. అందరికీ ప్రభుత్వ ఉద్యోగం లభించే పరిస్థితి లేదు. నిరుద్యోగులు లక్షల్లో ఉంటే..ఖాళీలు మాత్రం చాలా స్వల్పంగా ఉన్నాయి. ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిపై అవగాహన లేక పోవడంతో చాలా మంది నిరుద్యోగులుగా ఉండిపోతున్నారు. ఇలాంటి వారికి ఈ జాబ్మేళా ఓ దిక్సూచిలా నిలుస్తుంది.



**రూ.15 వేల నుంచి రూ.లక్ష వరకు జీతం.**


ఇప్పటి వరకు యూనివర్సిటీలు, కాలేజీల్లో మాత్రమే జాబ్ మేళాలు నిర్వహించేవి. జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అడపాదడపా మేళాలు నిర్వహించేవి. ఇందుకు భిన్నంగా ఎమ్మెల్యే సొంత ఖర్చులతో జాబ్మేళాను ఏర్పాటు చేశారు. దేశ, విదేశాలకు చెందిన 108 ప్రముఖ కం1 కనీలతో చర్చించి, మేళాలో పాల్గొని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టారు. ఏడో తరగతి నుంచి పీజీ, ఇంజనీరింగ్, ఇతర వృత్తి విద్యా కోర్సులను పూర్తి చేసిన వారికి ఆయా విభాగాల్లో ఉపాధి అవకాశాలు లభించను న్నాయి. ముఖ్యంగా హెల్త్కేర్, బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్, కోర్ సర్వీ సులు, బీపీఓ, హోటళ్లు, ఎలక్ట్రికల్, ఎంట ర్టైన్మెంట్, ఐటీ, సాఫ్ట్వేర్ కంపెనీల్లో సపోర్టింగ్ స్టాఫ్, అటెండర్, డాటా ఎంట్రి ఆపరేటర్లు, సిస్టం ఇంజనీర్లు, రిసిప్షనిస్టులు, హెచ్ఆర్ మేనేజర్లు, సేల్స్ ఎగ్జిక్యూటివ్లు, ఫార్మాసిస్టులు, మార్కె



టింగ్, శానిటేషన్ వర్కర్లు, సెక్యూరిటీ గార్డు వంటి ఉద్యోగ అవకాశాలు దక్కను న్నాయి. విద్యార్హత, అనుభవం ఆధారంగా ఎంపికైన వారికి నెలకు రూ.15 వేల నుంచి రూ.లక్ష వరకు వేతనం లభి ంచనుంది. రాష్ట్రంలోనే తొలిసారిగా అతిపెద్ద జాబ్మేళాను ఏర్పాటు చేయాలని భావించి ఆ మేరకు 108 కంపెనీలను ఆహ్వానించారు. ఖాళీలు భర్తీ చేసుకునేందుకు యాజమాన్యాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చాయి. స్టేడియంలో స్టాల్స్ సహా ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఆన్లైన్ సౌకర్యం కల్పించారు. మరింత సమా చారం కోసం హెల్ప్లైన్లు కూడా ఏర్పాటు చేశారు. 7286008234, 9505437112, 8247768371 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు.

## గ్రేటర్‌కు నిధులు కేటాయించాలని అసెంబ్లీ ముట్టడి


- కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్



ఎల్బీనగర్, ఫిబ్రవరి 10, (మనం న్యూస్):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రత్యేక నిధులు కేటాయించి నగర శివార్ల అభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేస్తూ బిజెపి కార్పొరేటర్లు, సరూర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ అసెంబ్లీని ముట్టడించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి మిగులు బడ్జెట్ ఉన్న దానిని 6 వేల కోట్లకు పైగా అప్పులకుప్పగా చేసి రోజుకు కోటి ముప్పై లక్షలు మిత్తి కడుతున్నారని తెలిపారు. విశ్వనగరమని గొప్పగా చెప్పుకునే ప్రభుత్వం 31కోట్ల బడ్జెట్ ను గ్రేటర్‌కు కేటాయించడమేంటని కేవలం అధికారుల జీతాలకే సరిపోతుందని తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ ఆదాయానికి జీ హెచ్ ఎం సీ గుండె కాయలాంటిదని గుర్తు చేశారు. గత రాత్రి నుండే పోలీసులు ముందస్తు అరెస్టులకు సిద్ధమయ్యారని, వాటన్నింటినీ తప్పించుకొని ఎన్ని ఆంక్షలు విధించిన తెలంగాణ అసెంబ్లీ గేటును తాకి ముట్టడించడం జరిగిందని, ప్రజల సంక్షేమ కోసం ఎంతటి పోరాటానికైన వెనుకా డబోమని, ఎన్ని అరెస్టులు చేసిన భయపడబోనని, ప్రజలతదనంతరం ముషీరాబాద్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల బిజెపి కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైపులు పగిలి.. రోడ్డు వెంట ప్రవహిస్తోన్న నీరు

- పట్టించుకోని అధికారులు



కొత్తపల్లి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని కమాన్ పూర్ గ్రామ ఇందిరమ్మ కాలనీలో మిషన్ భగీరథ పైపులైన్ పగిలి రోడ్డు వెంట నీరు ప్రవహిస్తోంది. ఈ నీరు జనావాసాల్లో నిలిచిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ, దోమలు, పందులకు ఆవాసంగా మారిపోయాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. దోమలు, పందుల కారణంగా వైరల్ ఫీవర్స్ బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నారు. దీనికి తోడు కాలనీలో డ్రైనేజీలు, సిసి రోడ్లు లేకపోవడం కాలనీవాసులకు శాపంగా మారింది. మిషన్ భగీరథ నీళ్లతో పాటు మురుగునీరు ప్రవహిస్తుండడం వల్ల తీవ్ర దుర్గంధం వెదజల్లి కాలనీవాసులకు తిప్పలు తప్పడం లేదు. దోమలు విపరీతంగా పెరిగిపోయి జ్వరాల బారిన పడుతున్నామని తమ కష్టాలను గట్టెక్కించాలని స్థానిక ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కనికరం చూపడం లేదంటూ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టుబట్టి గెలిపించుకుంటే సమస్యలు వినేందుకు కూడా ప్రజా ప్రతినిధులు ఇటువైపు కన్నెత్తి వైపు కూడా చూడటం లేదని వాపోతున్నారు. రోడ్డుపై నిత్యం మురుగునీరు ప్రవహిస్తుండడంతో అదుపుతప్పి జారిపడిపోయిన సంఘటనలు అనేకం జరిగినట్లు కాలనీవాసులు తెలిపారు. స్వచ్ఛ పురస్కారాలు సాధించి పెడుతున్న అధికారులు కాలనీలలో సమస్యల పైన కూడా దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. పైపులైన్లు పగిలిపోయి నీరు ఏరులై పారుతున్నా మిషన్ భగీరథ అధికారులు మాత్రం కనీసం ఇటువైపు చూడకపోవడం పట్ల కాలనీవాసులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# నల్గొండ
## సూర్యాపేట-యాదాద్రి

### రైతులకు శిక్షణ




తిరుమలగిరి, ఫిబ్రవరి 10, మనం న్యూస్: మండల పరిధిలోని తొండ, మామిడాల గ్రామాలలోని రైతు వేదికలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... ప్రస్తుతం వరి పంట పిలక దశ నుండి చిరు పొట్ట దశలో ఉందని, ఈ దశలో అగ్గి తెగులు, మొగి పురుగు ఆశించే అవకాశం ఉన్నందున దానిని నివారించేందుకు ట్రైసైక్లోజిల్ 0.6 గ్రాములు లేదా ఐసోప్రోథయోలేన్ 1.5 మి.లీ లేదంటే కాసుగామైసిన్ 2.5 మీ.లీ లీటర్ నీటికి కలుపుకొని పరిస్థితులను బట్టి 10-15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలని తెలిపారు. మొగి పురుగు నివారణకు కార్టఫ్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి 2 గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున పిచికారి చేసుకొవాలని తెలిపారు. అనంతరం రైతు బంధు సమితి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమరుగొమ్ముల స్నేహలత, మండల రైతు బంధు సమితి కో ఆర్డీనేటర్ మూల ఆశోక్‌రెడ్డి, పత్తేపురం సరిత, గొపాల్ రెడ్డి, ఐల ఉపేందర్, సోమల్లు, కారుపోతుల నర్సయ్య, నరోత్తంరెడ్డి, కనక య్య, సర్పంచ్‌లు శాతవాహనరావు, కరుణాకర్, వ్యవసాయ అధికారులు వెంకట్‌రెడ్డి, శ్రీను, రైతులు వెంకటేశ్వర్లు, నాగమల్లు, రూప్ల, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

### 'కంటివెలుగు'తో ఇంటింటా వెలుగు

- వీంపీపీ యర్కల సుధాకర్ గౌడ్



బీబీనగర్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'కంటి వెలుగు' ఇంటింటా వెలుగు నింపాలని ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం జమీలాపేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతిఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలు, మందులు అందజేయడంతో పాటు శస్త్ర చికిత్సలు చేయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మి డి ప్రేమలతాసుభాష్ రెడ్డి, ఎంపీటీసీ యర్కల విజయలక్ష్మి పాండురంగం గౌడ్, ఉపసర్పంచ్ శ్రీకాంత్ యాదవ్, వార్డు సభ్యులు, కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఇందిర, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ జన్మదిన వేడుకలు



బీబీనగర్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) : మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని హైదరా బాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఎమ్మెల్యే కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివా సులు, ప్రధానకార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండ ల అధ్యక్షుడు మంచాల రవికుమార్, నాయకులు కొలను దేవెందర్ రెడ్డి, బద్దం శేఖర్ రెడ్డి, కొంతం భాస్కర్ గౌడ్, బెజ్జం శ్రీనివాస్, కనకబోయిన రాజమల్లేశ్, సత్యానారాయణ, బక్కన దేవదాసు, బానోతు నరెందర్ నాయక్, పచ్చిమట్ల వంశీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మార్కెట్ చైర్మన్ పాపయ్యయాదవ్‌ను


- పరామర్శించిన నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి



హాలియా, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): నాగార్జునసాగర్ నియోజకవర్గం...అనుముల మండలం, హాజారీ గూడెం గ్రామానికి చెందిన, హాలియా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుంటి గొర్ల పాపయ్య యాదవ్ గారు మరియు ఆయన సోదరుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందారు. విశ్రాంతి పొందుతున్న వీరిని వారి నివాసానికి వెళ్లి, పరామర్శించిన నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి. వీరితోపాటు అనుముల మండలం ఎంపీపీ సుమతి పురుషోత్తం, తిరుమలగిరి సాగర్ మండల యం.పి.పి భగవాన్ నాయక్, జడ్పిటిసి సూర్య భాష నాయక్, మాజీ జడ్పిటిసి, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ రావుల చిన్న బిక్షం యాదవ్, గ్రామ సర్పంచ్ వద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అనుముల మండల మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్, హజారీగూడెం ఉప సర్పంచ్ జలీల్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం





- ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి

హాలియా, ఫిబ్రవరి 10, (మనం న్యూస్): నాగార్జునసాగర్ నియోజక వర్గం అనుముల మండలం, హజారి గూడెం గ్రామంలో నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ద్వారా సిడిపి నిధులతో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సి,సి రోడ్ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా... నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి హాజరై...స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి, కొబ్బరికాయలు కొట్టి, పనులను ప్రారం భించారు.గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్సీ గారిని గ్రామ సర్పంచ్ మరియు వార్డ్ మెంబెర్స్, గ్రామస్తులు, ఘన స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం బి.ఆర్.యస్ ప్రభుత్వం అని, దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు బంధు, రైతు భీమా, 24 గంటల కరెంటు, నిరుపేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి, షాది ముబారక్, దళిత బందు, వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, దేశం యావత్తు తెలంగాణ వైపు చూసేలా చేసిన ఘనత సి.యం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం,తిరుమలగిరి సాగర్ మండల యం.పి.పి భగవాన్ నాయక్, తిరుమలగిరి(సాగర్)జడ్పీటిసి సూర్య భాష నాయక్, మాజీ జడ్పీటిసి రైతు బందు సమితి అధ్యక్షుడు రావుల చిన బిక్షం యాదవ్, సర్పంచ్ వద్దిరెడ్డీ శ్రీనివాస్ రెడ్డి,యం.పి.టి.సి ఫోరం జిల్లా అధ్య క్షులు రావుల రాంబాబు యాదవ్, మాజీ యం.పి.పి అల్లి పెద్దిరాజు యాదవ్, కొట్టల సర్పంచ్ చింత కాయల చంద్రకళ వెంకటేశ్వర్లు, నాయుడు పాలెం సర్పంచ్ కిరణ్ నాయక్, వీర్లగడ్డ తండా సర్పంచ్ సంధ్య రాము నాయక్, పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయక్, గ్రామ ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబెర్స్, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు గుంటక మధు సుధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఒబిలినేని రాంబాబు, భాస్కర్ రావు, పుసా బాబు, ఓ.రామకృష్ణ,పుల్లారెడ్డి, బుగ్గయ్యా, సంకటి వెంకన్న, హాజి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పరిరక్షణకు కృషి చేయాలి

- సీఎల్‌పీవో శ్రీరాములు



హుజూర్‌నగర్, ఫిబ్రవరి 10, మనం న్యూస్: మండల పరిధిలోని వేపలసింగారంలో శుక్రవారం డ్రై డే సందర్భంగా డివిజనల్ పంచాయితీ అధికారి శ్రీరాములు గ్రామపంచాయితీని సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 7గంటలకు విధులకు హజరై శానిటేషన్ పనులను విస్తృతంగా చేపట్టి డైలీ శానిటేషన్ రిపోర్టును మొబైల్ ఆప్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతిరోజు ట్రాక్టర్ ద్వారా చెత్తను సెగ్రిగేషన్ షెడ్డుకు తరలించి చెత్తను వేరు చేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రోడ్లపై చెత్తకర్రలు, బండలు లేకుండా చూడాలని, హరితహారంలో నాటిన మొక్కలు 100శాతం బ్రతికేల చర్యలు చేపట్టాలని, వాటర్ ట్యాంక్‌లను ప్రతి నెల 1,11,24తేదిల్లో క్లీనింగ్ చేసి రిజిస్టర్‌లో నమో దు చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయితీ రికార్డులను ఎప్పటి కప్పుడు అప్డేట్ చేయాలని, గ్రామపంచాయితీ ద్వారా జారీ చేయబడు దృవీ కరణ పత్రాలను వెంటనే జారీ చేయాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం మండల పరిధిలోని శ్రీనివాస్‌పురం, అమరవరం, లింగగిరి గ్రామాలను సందర్శించి అంజలిపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏంపీడీవో శాంతకుమారి, ఏంపీవో మౌలానా పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరూ కంటివెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నెం శిరీషకొండారెడ్డి, పంచాయితీ కార్యదర్శి నాగమణి, జూనియర్ అసిస్టెంట్ ముస్తఫా, గ్రామపంచాయితీ సిబ్బంది, ఏపీవో శైలజ, పంచాయితీ కార్యదర్శులు సునీత, శేఖర్, సైదులు, నరేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అన్ని వార్డులలో కంటివెలుగు




సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 10, మనం న్యూస్: సూర్యాపేట మున్సి పాలిటీలోని 48 వార్డులలో కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపడతామని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం పట్టణం లోని పలు వార్డులలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానమని ఈ విషయం సిఎం కేసిఆర్‌కు తెలుసు కనుకనే పేద ప్రజలకు ఈ పథకం ద్వారా ఉచిత కంటి పరీక్షలను నిర్వహించి పరీక్షలలో ఆపరేషన్ అవసరమైన వారికి శస్త్ర చికిత్స, కళ్ల అద్దాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అదే విధంగా మంత్రి జగదీష్‌రెడ్డి సహయ సహకారాలతో పట్టణంలోని అన్ని వార్డులలో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రామాంజులరెడ్డి, కౌన్సిలర్‌లు సలిగంటి సరిత, ధరావత్ లీలాబాయి, డాక్టర్‌లు హరిప్రసాద్, అనిషా, రే ణుక, రమ్య, సుప్రియ, నాగలక్ష్మి, భవాని, భూమిక, నిస్సీ, సునిత, మరియా, వసంత, చైతన్య, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నాగభూషణం, లక్ష్మయ్య, కమల్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు గ్రామపంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ బహూకరణ

- లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ ఐకాన్ సేవలు అభినందనీయం
- ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్



మునుగోడు, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ ఐకాన్ ఆధ్వర్యంలో మునుగోడు గ్రామపంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ బహుకరణ చేయడం అభినందనీయమని ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ ఐకాన్ గవర్నర్ లయన్ మోహన్ రావు తీగల ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి విచ్చేసి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మా ఐకాన్ ద్వారా జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా మంచి మంచి ప్రాజెక్టులను ప్రజలలోకి తీసుకెళ్తున్నామని అన్నారు. దాతల సహకారంతో ప్రజల అవసరా లను గుర్తించి మా సేవలను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి మండలంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ ఐకాన్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని అందుకు సేవ చేయాలనే దృక్పథం ఉన్నవారు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఎస్ కే ఆర్ అన్సారీ, కార్యదర్శి గోపగోని యాదగిరి, కోశాధికారి నీలం రెడ్డి రాస్కం, గ్రామపంచాయతీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఉపసర్పంచ్ పందుల పవిత్ర శీను, కమిటీ సభ్యులు కర్నాటి యాదగిరి, ఎం జె యప్ జెల్లా దశరథ, కోడె సతీష్ కుమార్, కొంగరి లక్ష్మీనారాయణ, గ్రామపంచాయతీ కార్యదర్శి మురళీమోహన్ గ్రామ పంచాయతీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ

నకిరేకల్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమం నేడు దేశంలోనే మంచి గుర్తింపు తెచ్చుకోవడం యావత్ తెలంగాణకె గర్వకారణం అని నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్ రావు అన్నారు. తాటికల్ గ్రామంలో ఏర్పా టు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామప్రజలు మరియు ఆరోగ్య సిబ్బం దితో కలిసి ప్రారంభించి గ్రామ ప్రజలందరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన ఎంపీపీ కోరారు.గ్రామ ఎంపీటీసీ శ్రీలతకొండయ్య మాజి సర్పంచ్ చెనగాని సుధాకర్ నందాయాదవ్ వెంకన్న గారు,వినోద్ వేణు ,రమేష్, రామలింగం ,సాయి రవి ,రామకృష్ణ మరియు కంటివెలుగు సిబ్బంది, ఆరోగ్యకార్యకర్తల బి జె ఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.



### శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల

- గోడ పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పైళ్ల



బీబీనగర్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మో త్సవాల గోడ పత్రికలను శుక్రవా రం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ బక్కన బాలమణి దేవదాను, ఎంపీటీసీ గోరుకంటి బాలచం దర్, ఉపసర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బెజ్జం శ్రీనివాస్, గ్రామ పెద్దలు ప్రసాద్, సోమారం చంద్రయ్య, ప్రభాకర్, పాండు పాల్గొన్నారు.

### అండర్- 15 చెస్ పోటీలు



సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 10, మనం న్యూస్: ఈనెల 12 నుండి ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్-15 చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, సాయి దీప్తి నర్సింగ్‌హోం సహకారంతో చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గందురి కృపాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 15 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాల బాలికలు తమ పేర్లను ఆదివారం ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు కప్‌తో పాటు మెడల్స్‌ను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. వివరాలకు చరవాణి సంఖ్య- 8555008996, 9394753343లను సంప్రదిం చాలన్నారు.

### దిష్టిబొమ్మ దహనం




వేములపల్లి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) : రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణి విడాలని కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వాయి రామ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరం 50 వేల కోట్ల రూపా యలను రైతులకు బడ్జెట్లో తక్కువగా కేటాయించి రైతులను మోసం చేశారని అన్నారు. 2014 సంవత్సరంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని వాగ్దానం చేసిందని అన్నారు. రైతుల అప్పుల లో రెండంతలుగా పేరుకుపోయారన అన్నారు. మద్దతు ధర గ్యారెంటీ చట్టం చెస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం నేటికీ ఎత్తుట లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలు రైతులు గమనించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కోడి రెక్క వెంకన్న, గ్రామ కార్యదర్శి పుట్టల సైదులు, పార్టీ నాయకులు ఏసు తదితరులు పాల్గొన్నారు.

### కళ తప్పిన కంటివెలుగు



నడిగుడెం, ఫిబ్రవరి 10, మనం న్యూస్: మండల పరిధిలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాలు కళతప్పినట్లుగా వెల వెలబో తున్నాయి. ఎంతో అట్టహసంగా తన గత నెల 18న రాష్ట్రంలో 2 విడుత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే కోట్ల రూపాయలు ఖర్చు చేసి పథకం ప్రారం భిస్తే మండలంలోని కొన్ని ప్రాంతాలలో ఈ కార్యక్రమానికి ప్రజలు ఆసక్తి చూపడంలేదు. ఆ స్థాయిలో ఆశించిన స్పందన రాకపో వడంతో కేంద్రాలు వెల వెల బోతున్నాయి. అధికార పార్టీ నాయ కులు అధికారులు పలు మార్లు కేంద్రాల చుట్టూ తిరిగి కార్యక్ర మాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెబుతున్న ప్రజల నుండి స్పందన కరువుకావడంతో వైద్యాధికారులు ప్రజల కొరకు కళ్లు కాయలు కాసేలా ఎదురుచుస్తున్నారు. స్వయంగా వైద్యధి కారులు వారికి తెలిసిన ఫోన్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

**కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలిః డా. కళ్యాణ్ చక్రవర్తి**

మండల పరిధిలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల పర్యవేక్షణ, ఫుడ్ సెక్యూరిటీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కొరారు. ఇందులో భాగంగా అధికారులతో సమన్వయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ నాగేశ్వరావు, ప్రాథమిక వైద్యా ధికారి లక్ష్మీ ప్రసన్న, ఎంపిడిఓ ఎర్రయ్య, ఎంపిఓ లింగారెడ్డి, కార్య దర్శి శ్యామ్‌కూమార్, ఎఎన్ఎం రాధా, ఆశ వర్కర్లు తదితరులు పాల్గోనారు.

### శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు



హుజూర్‌నగర్, ఫిబ్రవరి 10, మనం న్యూస్: స్థానిక శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామివారి దేవాలయంలో బ్రహ్మోత్స వాలకు సంబంధించిన హుండీ లెక్కింపు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో హుండీ లెక్కింపు అధికారి కేవి. చలపతిరావు, ఈవో గుజ్జుల కొండారెడ్డి గారి పర్యవేక్షణలో ఈ హుండీ లెక్కింపు జరిగింది. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన టెంకాయల వేలం ద్వారా రూ. 27,000, తై బజార్ వేలం ద్వారా రూ. 28,500, స్థానిక దేవాలయం, గట్టు వద్ద ఏర్పాటు చేసిన నాలుగు హుండీల ద్వారా రూ. 75,236 రూపాయలు దేవస్థానానికి ఆదాయం సమ కూరింది. ఇది గత సంవత్సరపు ఆదాయం కన్నా 26,937 రూపాయలు అధికంగా వచ్చినాయని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో అభివృద్ధి సమితి సభ్యులు గుండా రమేష్, కోటా సూర్యప్రకాష్‌రావు, పోనుగుపాటి అశోక్, స్థానాచార్యులు జగన్నాథ చార్యులు, దామోదరచార్యులు, వెంకట నర్సింహచార్యులు, అర్చ కులు మురళికృష్ణమాచార్యులు, దేవాలయ సిబ్బంది హనుమం తరావు పాల్గొన్నారు.

### మానవత్వం చాటిన సర్పంచ్ లక్ష్మీ నరేందర్‌రెడ్డి

- అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు వంట సరుకులు పంపిణీ



మాడుగులపల్లి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): మాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన బంటు నాగమ్మ గత కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతున్నది కుటుంబ పోషణ కూడా గడవలేని స్థితిలో ఉన్నది. ఇట్టి విషయం తెలుసుకున్న సర్పంచ్ లక్ష్మీ నరేం దర్ రెడ్డి ఒక నెలకు సరిపోను బియ్యం వంట సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతకాయల సైదులు మాజీ సర్పంచ్ చింతచర్ల జానయ్య, వార్డ్ నెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తె మట్టెలు పంపిణీ చేసిన గడ్డం నాగరాజు



ఇల్లంతకుంట, ఫిబ్రవరి 10, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట ముస్కానిపేట గ్రామానికి చెందిన జగ్గీ రాజేశ్వరి, రాజయ్య కూతురు వివాహం సందర్భంగా శుక్రవారం భారతీయ జనతా పార్టీ మానకొండూరు నియోజకవర్గ ఇంఛార్జి గడ్డం నాగరాజు పుస్తె, మట్టెలు అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి, కాట న్నపల్లి మల్లారెడ్డి, నాగ సముద్రాల సంతోష్, బద్దం రమణారెడ్డి, ఎలుక వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలి




చిగురుమామిడి, ఫిబ్రవరి 10, (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని మండల ఇంచార్జీ ఎస్ఎల్‌గౌడ్, కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మ్లాలాడుతూ నవాబుపేట గ్రామ శాఖాధ్యక్షుడిగా ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, సీతారాంపూర్ గ్రామ శాఖాధ్యక్షుడిగా తేలు వెంకన్న యాదవ్, సుందరగిరి అధ్యక్షుడిగా ఎనగందుల లక్ష్మణ్, ముదిమాణిక్యం గ్రామ అద్యక్షుడిగా ఎండి కుతుబుద్దీన్, రామంచ గ్రామ శాఖాధ్యక్షుడిగా వంటకాల సంపత్‌రెడ్డి, ఓగులాపూర్ అధ్యక్షుడిగా ఎంద్ర అనిల్, చిన్న ముల్కనూర్ అధ్యక్షుడిగా పూదరి వేణుగోపాల్‌గౌడ్, పిచుపల్లి అద్యక్షుడిగా పీచుమల్లారెడ్డి, బొమ్మనపల్లి అధ్యక్షుడిగా మాచమల్ల రమణయ్య, రేకొండ గ్రామ శాఖాధ్యక్షుడిగా గాదెపాక సునీల్, ఉల్లంపల్లి అధ్యక్షుడిగా కానవేణి శివకుమార్ పటేల్, గునుకులపల్లె అధ్యక్షుడిగా కునాసుల బాలయ్య, ఇందుర్తి గ్రామ శాఖాద్యక్షుడిగా చింతపుల నరేందర్ పటేల్, చిగురు మామిడి అద్యక్షుడిగా వంగ కనకయ్య, లంబాడిపల్లె అద్యక్షుడిగా కాటం రత్నాకర్‌రెడ్డి, గాగిరెడ్డిపల్లె గ్రామ శాఖాధ్యక్షుడిగా నరాల రాజయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

## కంటి వెలుగు శిబిరాలతో కంటి సమస్యలు దూరం

- జెడ్పీటీసీ గీకురు రవీందర్



చిగురుమామిడి, ఫిబ్రవరి 10, (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు శిబిరాలతో కంటి సమస్యలు దూరమవుతున్నాయని చిగురుమామిడి మండల జెడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాలను సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఆయనకు పరీక్షలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేస్తుందన్నారు. కంటి వెలుగు శిబిరాల ద్వారా గ్రామాల్లో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి అప్పటికప్పుడే పరీక్షలు నిర్వహించి అద్దాలను అందజేస్తున్నాట్లు తెలిపారు. శస్త్ర చికిత్సలకు అవసరమైన వారిని గుర్తించి చికిత్సలు సైతం అందిస్తున్నారన్నారు.అనంతరం కంటి వెలుగు శిబిరానికి ప్రజలకు కంటి అద్దాలను పంపిణీ చేశారు.

## విద్యారంగాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి



చిగురువమామిడి, ఫిబ్రవరి 10,(మనం న్యూస్) : విద్యారంగాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ గీకురు రవీందర్‌లు అన్నారు. శుక్రవారం సుందరగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా రూ. 14 లక్షల నిధులతో డైనింగ్ హాల్, కంపౌడ్ వాల్, రూ. 19 లక్షలతో కిచెన్ షెడ్, రూ. 3 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణాలతో పాటుగా మొత్తంగా రూ. 40 లక్షల నిధులతో పాఠశాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఊరు–మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్సయ్య, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, ఏఈ రవిప్రసాద్ కృష్ణమూర్తి, జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం రవీందర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ జీల సంపత్, వార్డు సభ్యులు కంది శంకర్ తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ శివారులో తాగునీటికి కూడా నోచుకోలేని దుస్థితి


- సరైన డ్రైనేజీలు, రోడ్లు లేవు
- హత్ సే హత్ జోడోలో ప్రజలు మొరపెట్టుకుంటున్నారు
- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి



కొత్తపల్లి, ఫిబ్రవరి 10, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్ర శివారు ప్రాంతాల్లోనూ ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సరైన రోడ్లు, మురుగు కాలువలు లేక నానా అవస్థలపాలవుతున్నారని కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం, స్థానిక నగర పాలక సంస్థ పాలకవర్గం మాత్రం అంతా వెలిగిపోతోందని ప్రకటనలిస్తూ, జబ్బలు చరుచుకుంటున్నారని విమర్శించారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమం శుక్రవారం రేకుర్తి 18వ డివిజన్‌లో కొనసాగింది. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కాంగ్రెస్ నాయకులతో మాటాడిన ప్రజలు సమస్యల ఏకరువు పెట్టారు. కనీస సౌకర్యాలకు కూడా తాము నోచు కోలేకపోతున్నామని, తాగునీటికి కూడా తీవ్ర ఇబ్బందులెదురవుతున్నాయని వాపో యారు. సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో దుర్గంధం, మురుగునీటి మధ్య పందులు, దోమలతో సహవాసం చేయాల్సిన దుస్థితి దాపురించిందని మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగర పాలక సంస్థలో రేకుర్తి గ్రామం విలీన మైనప్పటికీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ఇప్పటికీ ఇక్కడి ప్రజలు తాగునీటి కోసం పెంటకమ్మ చెరువుపై ఆధారపడాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులనెదుర్కొంటున్నప్పటికీ నగర పాలక సంస్థ పాలకవర్గం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలబద్రి శంకర్, ఎండి చాంద్, మడ్లపల్లి శ్రీనివాస్, ఎండి. బషీరొద్దిన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, జీడి రమేష్, సలిమొద్దిన్, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, కీర్తి కుమార్, షేక్ శేహ్నా, నదీం, అజ్మత్, హనీఫ్, మెతుకు కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై గాయత్రి విద్యార్థులకు అవగాహన





పెద్దపల్లి, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి): గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలలోపి విద్యార్థులకు అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. పెద్దపల్లి ఫైర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ దేవానంది శ్రీనివాసులు, శ్రీరాజుద్దీన్, పి.చంద్రయ్య,బీ.శ్రావణ్‌కుమార్,పి.నరేందర్‌లు పాల్గొని అగ్నిమాపక విన్యాసాలను ప్రదర్శించి వాటిపై అవగాహన కల్పించారు. గ్యాస్ బండపై జరిగే ప్రమాదాలు, ఎలక్ట్రికల్ ఫైర్ ప్రమాదాలను వాటర్ ఫ్లడ్స్ వలన జరిగే ప్రమాదాలపై ప్రాక్టికల్ చేసి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ మన ఇంట్లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ఉండడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చక్కగా విద్యార్థులకు వివరించారు. ప్రతి వ్యక్తి తను ముందు జాగ్రత్తగా ఉండి తన వాళ్లను తన కుటుంబాన్ని ఎలా రక్షించుకోవాలని, ఏదైనా అతిపెద్ద అవసరానికి ఫైర్ డిపార్ట్మెంట్ 101 ఉపయోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల ఆధినేత అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అగ్ని ప్రమాదాలపై బేసిక్ అవగాహన పెంచుకొని పది మందికి సలహాదారులుగా ఉండాలని కోరారు. ఇంత చక్కటి అవగాహన కల్పించినందుకు ఫైర్ ఆఫీసర్లను అయన అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్,ఉపాధ్యాయులు,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## డైరీ ఆవిష్కరణ




చిగురుమామిడి, ఫిబ్రవరి 10, (మనం న్యూస్): తెలంగాణ టీచర్‌స యూనియన్ జిల్లాశాఖ తరపున టీటీయూ డైరీని జిల్లా ప్రధాన కార్యదర్శి గంప చంద్ర శేఖర్, జిల్లా కార్యదర్శి కక్కెర్ల వెంకటమల్లులు మండల కేంద్రంలోని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిగురు మామిడి మండలాధ్యక్షులు వర్మని రవీందర్, మండల అసోసియేట్ అద్యక్షులు వర్మని రవీందర్, మండల అసోసియేట్ అద్యక్షులు కాంతాల ప్రభాకర్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు బొడ్డు తిరుపతి, ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ గీకురు రవీందర్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటర మణారెడ్డి, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ సుందరగిరి శ్రీమూర్తి రమేష్,ఎంపీటీసీ సుందరగిరి మెడబోయిన తిరుపతి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఎడబోయిన రవీందర్‌రెడ్డి, ఎంపీడీవో మామిడాల నర్సయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగు ప్రారంభం




ఇల్లందకుంట, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం బూజునూరు గ్రామపంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సరిగొమ్ముల అరుణ, డాక్టర్ తులసీదాస్‌లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని 10 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెడ్ నర్స్ శ్యామల, పంచాయతీ సెక్రెటరీ రాజు, నేత్ర వైద్యులు రాజు, డీఈవో రవికిరణ్, హెల్త్ అసిస్టెంట్ అజీజ్, నర్సులు రోజా, రాజశ్రీ, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, రజిత, సుమలత, భాగ్యలక్ష్మి, వనమాల, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో డైరెక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన పెద్దిరెడ్డి



సైదాపూర్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): సైదాపూర్ మండలం లస్మన్నపల్లి గ్రామానికి చెందిన వెన్నంపల్లి సింగిల్ విండో డైరెక్టర్ మ్యాకల తిరుపతిరెడ్డి ఇటీవల మృతి చెందగా మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి శుక్రవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుమారులైన ఉపసర్పంచ్ మ్యాకల మల్లారెడ్డి, జగన్నాథరెడ్డి లతో పాటు కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బిల్ల వెంకట్ రెడ్డి, సర్పంచ్ కాయిత రాములు, బిఆర్ఎస్ నాయకులు మ్యాకల రవీందర్ రెడ్డి, మ్యాకల మహేందర్ రెడ్డి, సారాబుడ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ స్ట్రీట్ కార్నర్ కరపత్రాల పంపిణీ



కరీంనగర్, ఫిబ్రవరి 10, (మనం న్యూస్): బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్ట్రీట్ కార్నర్ కరపత్రాలను నగరంలోని 37,38వ డివిజన్‌లో ఆయా బూత్‌ల బిజెపి అధ్యక్షులు నాంపల్లి శంకర్, ప్రతారెడ్డిలు శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ జాడి బాలరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన 18వ డివిజన్ ఐ హాస్పిటల్ చౌరస్తాలో నిర్వహించనున్న స్ట్రీట్ కార్నర్ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమం సందర్భంగా దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు వివరించనున్నారన్నారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా కెసిఆర్ మాట్లాడిన తీరు, రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఆయన అనుసరిస్తోన్న వైఖరితో పాటు వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలను, బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను సంక్షిప్తంగా వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ నాయకులు భూపతిరెడ్డి, 18వ డివిజన్ శక్తి కేంద్రం కన్వీనర్ గంట నరసింహారెడ్డి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మానసిక వికలాంగుల పాఠశాలలో జయంతి వేడుకలు



పెద్దపల్లి, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి) : పెద్దపల్లి జిల్లాకేంద్రంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలోని విద్యార్థులతో ఈశ్వరోజు వాయునందనచారీ జయంతి వేడుకలను జీవన్ మెడికల్ యజమాని, ప్రైవేట్ వైద్యుడు డా.నీలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపుకున్నారు. అనంతరం మానసిక వికలాంగుల విద్యార్థులకు అన్నదానం చేయడంతో పాటు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈశ్వరోజు నీలయ్య కుటుంబ సభ్యులు స్ఫూర్తి మానసిక విలాంగుల నిర్వహుకులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఈశ్వరోజు జీవన్,కోల శ్రీనివాస్, మధుసూధన్, వూట్ల అమరేందర్, నూతి తిరుపతి, రమేష్, నరేష్‌లతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం

పెద్దపల్లి, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి) : సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా చందపల్లి, నిట్టూర్,నిమ్మనపల్లి, పెద్దపల్లిలోని చింతలవాడ, తెనుగువాడ, మజీద్ ఏరియా, అమర్‌నగర్, మిషన్ కౌంపౌండ్ ఏరియా, టీచర్స్ కాలనీ,శాంతినగర్, హనుమాన్‌నగర్, బస్టాండ్ ఏరియా, తిలక్‌నగర్, సాగర్‌రోడ్డు, జెండా చౌరస్తా ఏరియాలలో శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని సహాయక డివిజనల్ ఇంజనీర్ ఎం.సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగ దారులు సహకరించాలని ఆప్రకటనలో కోరారు.

# కరీంనగర్ పెద్దపల్లి

## శాలపల్లిలో చేనేత విగ్రహ ప్రతిష్టానకు భూమి పూజ



హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 10, (మనం న్యూస్): మండలంలోని శాలపల్లి ఇందిరానగర్ గ్రామంలో చేనేత విగ్రహా ప్రతిష్టాపనకు శుక్రవారం సర్పంచ్ కొడిగూటి శారద ప్రవీన్, ఎంపీపీ ఇరుమల్ల రాణి సురేందర్‌రెడ్డిలు భూమి పూజ చేశారు. రూ. లక్ష 116లతో సొంత నిధులతో ఈ విగ్రహా ప్రతిష్టాపన చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు జడల మహేష్‌తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సిర్సపల్లిలో షూటింగ్ సందడి



హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 10, (మనం న్యూస్): మండలంలోని సిర్సపల్లి గ్రామంలో మిస్టర్ మల్లిఖర్జున్ యూట్యూబ్ ఛానల్ షూటింగ్ శుక్రవారం జరిగింది. గ్రామంలోని పరిసర ప్రాంతాల్లో షూటింగ్ చిత్రీకరించారు. షూటింగ్‌ను చేసేందుకు గ్రామస్థులు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో నటీనటులు శ్రీరాముల మల్లిఖార్జున్, ప్రసాద్, మౌనిక, నిహారిక, కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం మల్లిఖార్జున్, మాటలు అనిల్ చొప్పరి, అజయ్, ఆకునూరి, కామెరామెన్ రంజిత్, భూమేష్‌లు వ్యవహరించారు.

## ప్రతిభా పరీక్షలను విజయవంతం చేయాలి




హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 10, (మనం న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14,15వ తేదీల్లో జిల్లా వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులకు నిర్వహించ తలపెట్టిన ప్రతిభా పరీక్షలను విద్యార్థులు విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పొడిశెట్టి అభిలాష్ తెలిపారు. శుక్రవారం ప్రతిభా పరీక్షకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి అభిలాష్ మాట్లాడుతూ ప్రముఖ విద్యావేత్త చుక్క రామయ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డిలు ప్రశ్నాపత్రాన్ని రూపొందించారని తెలిపారు. ప్రతిభ ఆధారంగా బహుమతుల పంపిణీ జరగనున్నట్లు తెలిపారు. వివరాలకు 99492 25032 నంబర్‌ను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్, యుగేందర్, విష్ణు, నాని తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పాదయాత్ర గోడ పోస్టర్ ఆవిష్కరణ




హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 10, (మనం న్యూస్) : మండలంలోని చెల్పూర్ గ్రామ పంచాయ తీ కార్యాలయ ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికుల పాదయాత్ర గోడ పోస్టర్‌ను శుక్రవారం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ నుంచి పాలకుర్తి నుంచి 17 రోజుల పాటు నాలుగు జిల్లాల్లో 300 కిలోమీటర్ల పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని రకాల కార్మికులకు పెంచినట్లుగా పీఆర్సీ ప్రకారం వేతనాలను పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ. 5 లక్షల ప్రమాద బీమా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మ్యాకం మహిపాల్, మండల గౌరవ అధ్యక్షులు శనిగరపు కొమురయ్య, మండల గౌరవ అధ్యక్షులు శనిగరపు కొమురయ్య, మండల కార్యదర్శి ఆడెపు అరవింద్, కార్మికులు మనక్క, సరోజన, సంపత్, మొగిళి, రాజపోచక్క తదితరులు ఉన్నారు.

## కలిసికట్టుగా ఎంబ్రాయిడింగ్ బొటిక్ ఏర్పాటు చేసుకోవాలి



ఇల్లందకుంట, ఫిబ్రవరి 10, (మనం న్యూస్): మండల కేంద్రంలోని మహిళలు కుట్టు శిక్షణ అనంతరం కలిసికట్టుగా ఎంబ్రాయిడరింగ్ బొటిక్‌లను ఏర్పాటు చేయాలని నాబార్డ్ ఎజిఎం అనంత్ పాట్నాలా అన్నారు. శుక్రవారం మండలంలో నాబార్డ్ సౌజన్యంతో స్పందన సేవా సొసైటీ ఉచితంగా అందజేస్తున్న అడ్వాన్సుడ్ ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్‌ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ లో మెలకువలు నెర్చుకోవాలన్నారు. యూనిటీ గా ఉంటే లాభాలు ఎక్కువగా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు గౌతమి, వాణి, సాధన తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్
### నారాయణపేట-వనపర్తి

## ఎమ్మెల్యే చరిత్రలో సామూహిక వివాహాలు మైలురాయి

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 10, మనం న్యూస్: నాగర్‌కర్నూల్ చరిత్రలో ఎమ్మెల్యే మర్రి జనార్థన్ రెడ్డి చేస్తున్న సామూహిక వివాహాలు మైలురాయిగా నిలవనున్నాయి. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 220 మంది జంటలకు ఉచిత సామూహిక వివాహాల కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ఉదయం వధూవరులకు, మహిళలకు మెహందీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆట పాటలతో, నృత్యాలతో వధూవరుల మధ్య ఘనంగా కార్యక్రమాలను నిర్వహించారు. వధూవరులకు బట్టలు, తలపాగా వస్త్రాలను సమర్పించారు. వారందరూ దస్తులను ధరించి ఆకర్షణగా నిలిచారు. వధువులకు మెహందీని పెట్టారు. వధూవరులు, కుటుంబ సభ్యులు అందరు కలిసి నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. సాయంత్రం సంప్రదాయ బద్ధంగా మహిళలు పసుపు దంచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు మర్రి జనార్థన్ రెడ్డి, ట్రస్ట్ డైరెక్టర్లు మర్రి జమున, జక్క రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కల్పన, వైస్ చైర్మన్ బాబురావు, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ చైర్మన్ కిరణ్, స్థానిక కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, పట్టణంలోని మహిళా కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకురాళ్లు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## సామాన్యులు పోలీస్టేషన్‌కు వెళ్లినా న్యాయం జరగాలి

వనపర్తి, ఫిబ్రవరి 10, మనం ప్రతినిధి: సామాన్య ప్రజలు పోలీస్టేషన్ వెళితే వారికి సత్వరమే న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలని జోగులాంబ జోన్ డిఐజి ఎల్ యస్. చౌహాన్ పోలీసు అధికారులకు సూచించారు. శుక్రవారం వనపర్తి జిల్లాలో పర్యటనకు వచ్చిన ఆయనకు ఎస్పీ కార్యాలయంలో వనపర్తి జిల్లా ఇంచార్జ్ ఎస్పీ కె, మనోహర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా సాయుధ దళ పోలీసుల చేత గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశాన్ని నిర్వహించి జిల్లాలోని స్థితిగతులను తెలుసుకొని పలు సూచనలు చేశారు.దొంగతనాలు, నేరాలు జరుగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని పోలీసుఅధికారులకు ఆదేశించారు. పగలు రాత్రి గట్టి పెట్రొలింగ్ మరియు బీట్లు నిర్వహించాలని బ్లూకోర్ట్స్, పెట్రో మొబైల్ పోలీసు సిబ్బంది అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారిని తక్షణమే ఆదుకోవాలని అన్నారు. ఫంక్షనల్ వర్టికల్స్ గురించి వారి యొక్క పనితీరు గురించి అడిగి తెలుసుకొని స్టేషన్లోని వివిధ వర్టికల్స్ లో సిబ్బంది పోటీతత్వంతో పనిచేసి మెరుగైన అభివృద్ధి సాధించాలని తెలిపారు. అలాగే కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా సిసి కెమెరాల ఏర్పాటు వేగవంతం చేయాలని తద్వారా నేరనియంత్రణ చేయవచ్చని అన్నారు. నేరస్తులను పట్టుకోవడంతో పాటు సరైన ఆధారాలతో నేరస్తులకు శిక్షలు చేయాలన్నారు. గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో మరియు ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల విపిఓలు, పోలీసు అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ, షాకీర్ హుస్సేన్, వనపర్తి డిఎస్పీ ,ఆనంద్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాసచారి, కొత్తకోట సీఐ, శ్రీనివాస్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, జగన్, వెంకట్, వనపర్తి జిల్లాలోని ఎస్త్ర ఏలు, డీసీఆర్బీ, సిబ్బంది, ఐటీ సెల్, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో కేసీఆర్ దోపిడినీ అరికట్టలేని బిజేపి

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 10, మనం న్యూస్: తెలంగాణ కేసీఆర్ దోపిడి చేస్తుంటే కేంద్రం అరికట్టలేని పరిస్థితిలో వారి అసమర్థత వల్లనే, విచక్షణ లోపం వల్లనే తెలంగాణలో అవినీతి జరుగుతుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగం జనార్థన్ రెడ్డి శుక్రవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నాగం స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో అభివృద్ధి జరిగిందంటే కాంగ్రెస్ వల్లనే సాధ్యం అయ్యిందని, బిజేపి వల్ల జరిగింది ఏమి లేదని పరిశ్రమలు, ప్రాజెక్టులు తెలంగాణాలో కట్టారా అని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో అదానిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తే కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని, ఇది ప్రధానమంత్రి స్థాయిలో తగదని అన్నారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్థన్ రెడ్డి చేస్తున్న వివాహాలు ఎన్నికల జిమ్మిక్కులు అని ప్రజలు అందరు గ్రహిస్తున్నారని ఓట్ల కోసమే ఈ పెళ్లిళ్లు అని అన్నారు. తాను వైద్య వృత్తిలో చేసిన సేవలలో పెళ్లిళ్లు గోరంత కాదని అన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో అభివృద్ధి చేసింది తామేనని ఎమ్మెల్యే హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ట్యాంక్‌బండ్ నిర్మాణంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపిస్తామని, విడిచిపెట్టేది లేదని అన్నారు. అధికారులు ఎమ్మెల్యే చేతిలోకి వెళ్లిపోయారని ఎమ్మెల్యే లూటి చేస్తున్నాడని నాగం ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో జడ్పీటీసీలు రోహిణి, సుమిత్ర, నాయకులు నాగం శశిధర్ రెడ్డి, నారాయణగౌడ్, తిమ్మాజిపేట పాండు, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వరి, మినుమ పంటలో వచ్చే తెగుళ్లపై రైతులకు అవగాహన కార్యక్రమం

పెబ్బేరు, ఫిబ్రవరి 10, మనం న్యూస్: పెబ్బేరు మండలంలోని బునియాదిపురం గ్రామంలో గ్రామ పంచాయితీ నందు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వరి పంట, మినుము పంటలో వచ్చే తెగుళ్లపైన పోయిన రైతు సోదరులకు ఫ్లెక్స్ రూపంలో చిత్రపటాల ద్వారా చూపిస్తూ అవగాహన కల్పించడం జరిగింది. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం కిసాన్ ఈ కేవైసీ కొంతమంది రైతులు మరియు కొంత మంది కొంతమంది రైతు సోదరులు ఆధార్ సీడింగ్ చేయించుకున్న వాళ్ళ రైతు పేర్లను కూడా చదివి వినిపించడం జరిగింది. ఈ ముఖ్యంగా ఈ యాసంగి పంటలో మినుము పంటలో పల్లాకుతెగులు మరియు సీతాఫలం తెగులు మరియు బూడిద తెగులు ఆశించాయని చెప్పడం జరిగింది.దీని నివారణకు యాఫెంథియురాన్ 47% + బైఫెంత్రిన్ -250 ఎంఎల్/ ఎకరా+ టెబుకోనజోన్ 50%+ట్రిఫ్లోక్సిస్ట్రోబిన్-120 గ్రామ్ ఎకరాకు కలిపి పిచికారి చేసుకోవాలని సూచించడం జరిగింది. అంతేకాకుండా వరి పొలాల్లో కాండం తొలుచు పురుగు, సూక్ష్మ పోషకాలు లక్షణాలు కనిపించడం జరిగింది. దీని నివారణకు జింకు సలపేట 250 గ్రాములు +20-20-200 గ్రామ/ ఎకరా + క్లోరోపైరీపాస్ -400 ఎంఎల్/ ఎకరా కలిపి పిచికారి చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి నరేష్ రైతులకు సూచించారు. రైతులకు వరి పంటలు చిత్రపటం (ఫ్లెక్సీ రూపంలో) చూపించడం ద్వారా మా వరి పంటలో వచ్చేతెగుళ్లు జూమరియు పురుగులు మాకు అవగాహనతో పాటు పురుగుమందుల పేర్లు కూడా పూర్తిగా తెలుసుకోవచ్చని హర్షం వ్యక్తం చేశారు. ఏఈఓ వీ నరేష్, గ్రామ సర్పంచ్ గోవిందమ్మ రాములు గ్రామ రైతులు నరేందర్, పెద్ద రాముడు బాలస్వామి రాఘవేంద్ర చిన్న వెంకటయ్య, రాయుడు, విష్ణు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మోడీది అవినీతి రహిత పాలన



వనపర్తి, ఫిబ్రవరి 10, మనం ప్రతినిధి: కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రజలలో మన్నన పొంది మచ్చలేని పాలన అందిస్తున్నదని అయితే తెలంగాణలోని కెసిఆర్ ప్రభుత్వం నిరంకుశ,అవినీతి, కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపోతున్నారని జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్ లో భాగంగా వనపర్తి పట్టణం కర్రెమ్మ గుడి శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్ పట్టణ అధ్యక్షులు బి. రామ్మోహన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ రెండుసార్లు కేంద్రంలో అధికారకు వచ్చిన నరేంద్ర మోడీ మచ్చలేని, అవినీతి రహిత పాలన అందిస్తున్నారని మహిళామణుల కోసం 8 కోట్ల ఉజ్వల ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్వచ్ఛభారత్ పేరుతో కోట్లాది మరుగుదొడ్లు,బాలింత కిట్లు, రైతుల కోసం ఏట 6000 కిసాన్ సమ్మాన్ నిధి,ఎరువుల సబ్సిడీ ప్రతి ఏటా పంట మద్దతు ధర పెంపు లాంటి కార్యక్రమాలతో పేద ప్రజలకు తోడుగా ఉంటున్నారని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో రాష్ట్రానికి రెండు లక్షల ఇల్లను మంజూరు చేస్తే డబుల్ బెడ్ రూమ్ పేరుతో నిధులను దారి మళ్లించి పేద ప్రజల సొంతంటికలను దూరం చేశాడని విమర్శించారు. ప్రధాని మోడీ ఫోటో పెట్టాల్సి వస్తుందన్న కారణంతో 8 ఏళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు.పేదలు ఆరోగ్యం కోసం ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చునన్నారు.వనపర్తిలో రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారికీ ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితుడే మొదటి సీఎం, ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల వ్యవసాయ భూమి, రాష్ట్రంలో దళితులందరికీ దళిత బంధు అందించాలంటే మరో 40 ఏళ్ళు పడుతుంది అని దళిత బంధు కూడా బోగస్ అని,కార్నర్ మీటింగ్ జరుగుతున్న కర్రెమ్మ గుడి కాలనీ అంతా దళితులు, మైనార్టీలు, బీసీల సమూహముని మరి ఈ దళిత వాడలో ఒక్కరికి కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందించలేదని దుయ్యబట్టారు .ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఇంచార్జ్ బోసు పల్లి ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి కృష్ణ సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి జ్యోతి రమణ జిల్లా ప్రధాన కార్యదర్శి డి నారాయణ రామన్ గౌడ్ పార్లమెంట్ జాయిం ట్ కన్వీనర్ జింకల కృష్ణయ్య జిల్లా ఉపాధ్య క్షులు శ్రీ శ్రీమతి సుమిత్రమ్మ బండారు కుమార్ స్వామి వెంకటేశ్వర్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి కోశాధికారి భాసెట్టి శ్రీను జిల్లా అధికార ప్రతినిధులు పెద్దిరాజు బచ్చు రాము గొర్ల బాబురావు జిల్లా కార్యదర్శి ముప్పారు చెన్నయ, చిత్తారి ప్రభాకర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా మోర్చాల అధ్యక్షులు అనుజ్ఞా రెడ్డి,ఎండీ.కరీం, సీనియర్ నాయకులు కొమ్ము సామేలు, ఐటీసీ జిల్లా కన్వీనర్ విజయకుమార్, యువమోర్చా నాయకులు, శివకుమార్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# విరిగిపడ్డ కటౌట్ తప్పిన ప్రాణాపాయం



జడ్చర్ల, ఫిబ్రవరి 10 మనం న్యూస్: తమ నాయకుల పుట్టినరోజు వేడుకలకు ప్రత్యేకత చాటుకునేందుకు అభిమానులు చేస్తున్న ఆర్భాటాలు సామాన్య ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. శుక్రవారం రద్దీగా ఉండే కల్వకుర్తి బస్టాండ్ సమీపంలో ఇటీవల ఎమ్మెల్యే పుట్టినరోజు కోసం ఏర్పాటు చేసిన కటౌట్ విరిగిపడడంతో పండ్ల బండి, ఆటోలు ధ్వంసం అయ్యాయి. కటౌట్ పడుతున్న సమయంలో పండ్ల వ్యాపారం చేస్తున్న లక్ష్మీ అనే మహిళ అక్కడి నుంచి పరిగెత్తి తన ప్రాణాలు కాపాడుకుంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఐటీ మున్సిపల్ మంత్రి కేటీఆర్ పట్టణాలలో అభిమానులు విచ్చలవిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని అలా చేసిన వారికి నష్టపరిహారం విధించాలని చట్టం తెచ్చిన కూడ నాయకులు మారడం లేదు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆయన అభిమానులు పోటాపోటీగా పట్టణంలో ఎక్కడపడితే అక్కడ 40 ఫీట్ల కటౌట్లు ఏర్పాటు చేయడంతో కొత్త సంస్కృతికి తెరలేపారు. అభిమాన చాటు కోవడం తప్పులేదు కానీ అది ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి. ఒక్కో కటౌట్ విలువ వెలలో ఉంటుందని ఇంత విలువైన కటౌట్లను అధిక మొత్తంలో ఏర్పాటు చేసిన కనీస జాగ్రత్తలు పాటించకపోవడం, రద్దీగా ఉండే బస్టాప్‌లలో ఇలాంటి కటౌట్లు ఏర్పాటు చేయ డం వలన రోడ్డు పక్కన చిరు వ్యాపారం చేసుకునే వ్యాపారులు, ఆటో నడుపుకునే డ్రైవర్లు ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు జరగకూడని నష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు కటౌట్లు నిర్మించకు ండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**కొద్దిగా అంటే ప్రాణం పోతుండే :** శుక్రవారం 12 గంటల ప్రాంతంలో కటౌట్ విరుగుతున్నట్టు శబ్దం రావడంతో పక్కకు పరిగెత్తాను. అది పడడంతో పక్కనే ఉన్న ఆటో, పండ్ల బండి కూడా పూర్తిగా ధ్వంసమై పండ్లు చితికిపోయాయి. ఏ మాత్రం అప్రమత్తంగా లేకుంటే ప్రా ణాలు పోయేవి. దయచేసి నష్టపరిహారం ఇప్పించగలరని మనవి.లక్ష్మీ పండ్ల వ్యాపారి.

# ఎదిరలో షేర్స్ పేరుతో కోట్లు కొల్లగొట్టి ఉడాయించిన యువకుడు



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10, మనం న్యూస్: ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ కొలువు రాకపోవడంతో అక్రమ ఆదాయం, తక్కువ సమయంలో ఎక్కువ ఆర్జించాలని ఆశ, ద్యేయంతో కోట్లలో అప్పుచేసి, ఐపీ పెట్టి నమ్మిన వారినే నట్టేట ముంచిన సంఘటన జిల్లా కేంద్రంలోని నాలుగవ వార్డు ఏదిరలో చోటుచేసుకుంది. గ్యారెంటీ లేకుండా బ్యాంకులు రుణాలు ఇవ్వవు, ఎక్కడ కూడా ఒక లక్ష రూపాయలు అప్పు ఇచ్చే పరిస్థితి లేదు ఎదిర గ్రామానికి చెందిన లింగాల రవీందర్ కు. అలాంటి పరిస్థితులలో గ్రామం లోని కూలినాలి చేసుకునే రోజువారి కూలీలకు, నిరుద్యోగులకు, వ్యవసాయదారులకు, చిరు ఉద్యోగులకు, వ్యాపారస్తులకు షేర్లలో డబ్బులు పెడితే చాలా పెద్ద మొత్తంలో లాభాలు వస్తాయని మాయ మాటలు చెప్పి, ఆశ చూపించి వారిని బాగా నమ్మించి మొద ట వేలల్లో అప్పులు తీసుకొని సమయానికి వడ్డీ రూపంలో డబ్బులు ఇస్తూ వారితో బాగా నమ్మకం ఏర్పరుచుకుని గ్రామంలో ఒకరితో ఒకరికి తెలియకుండా లక్షల్లో డబ్బులు తీసుకుని చివరికి కోట్లు కొల్లగొట్టి ఉడాయించాడు. శుక్రవారం ఉదయం రవీందర్ కు అప్పిచ్చిన వారందరికీ కోర్టు నుండి ఐపి నోటీసులు రావడంతో ఆడపిల్లల వివాహానికై, పిల్లల పై చదువులకు, ఇల్లు కట్టడానికి తిండి కూడా సరిగ్గా తినకుండా పైసా పైసా కూడబెట్టి వందమందికి పైగా బాధితులు దాదాపు 10 నుండి 15 కోట్ల రూపాయలు అప్పుగా ఇచ్చామని ఇప్పుడు మా అందరినీ నట్టేట ముంచి పారిపోయి చివరికి మాకు ఇలా నోటీసులు పంపించడం చాలా బాధాకరమని వార్డు ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు. షేర్స్ విలువ పడిపోవడం తో తనకు బాగా నష్టం వాటిల్లిందని నోటీ సులో పేర్కొనడం జరిగిందని, డిసెంబర్లోనే ఆయన కోర్టుకు ఆశ్రయించినట్లు సమాచార మనీ, కానీ మా అందరినీ మోసం చేసేలా డిసెంబర్ జనవరిలో కూడా దాదాపు రెండు కోట్లు మా నుండి వసూలు చేశాడని మదుపు దారులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

## నాగర్‌కర్నూల్
### గద్వాల-కల్వకుర్తి

## విద్యుత్ అంతరాయం పట్ల రోడ్డెక్కిన రైతులు

ఉర్కొండ, ఫిబ్రవరి 10, మనం న్యూస్: రైతులు ఆరుగాలం కష్టపడి పండిస్తున్న పంటలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంలో అంతర్యం ఏమిటని బీజేపీ మండల అధ్యక్షుడు ఓర్సు ఆంజనేయులు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంఠం విజయుడు,లు ప్రశ్నించారు.రైతుల పంటలకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా అందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారిపై బైఠాయించిన రైతులతో కలిసి పెద్ద బీజేపీ,కాంగ్రెస్ పార్టీల నాయ కులు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గంటపాటు రైతులు ధర్నా చేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగింది.ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్త్స లక్ష్మణ్,కల్వకుర్తి పట్టణ 2వ ఎస్త్స కావలి రాజు,లు సంఘటన స్థలానికి చేరుకొని నాయకులను రైతులను సముదాయించి ధర్నా కార్యక్రమాన్ని మిరమింపచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన మండల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన 24 గంటల కరెంటు ఇవ్వాలి

నారాయణపేట, ఫిబ్రవరి 10, మనం న్యూస్: దామరగిద్ద మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి శుక్రవారం దాదాపుగా రైతులకు నిరంతరాయంగా 24 గంటల కరెంటు ఇవ్వాలని కోరుతూ దాదాపు గంట పాటు రాస్తా రోకో చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామన్నందుకే ఈ ప్రాంతంలో ఉన్నటువంటి రైతాంగం అందరు కూడా ప్రభుత్వ హామీ మేరకు నమ్మకంతో బోరుబావుల కింద వరి వేరుశనగ పంటలు సాగు చేసుకుంటే సరిపడని కరెంటు ఇస్తూ గత వారం రోజులుగా అనేక ఇబ్బంది పడుతున్నారనీ అన్నారు విద్యుత్ అధికారులు స్పందించి ఆ ప్రకటిత కరెంటు కోతలను ఎత్తివేయాలని రైతులకు సరిపడా కరెంటు ఇవ్వాలని రాసారోకో సందర్భంగా డిమాండ్ చేశారు. రైతులు రైతు సంఘం నాయకుల రాస్తా రోకో దగ్గర కు వచ్చి వారం రోజుల్లో గతంలో లాగ నిరంతరంగా కరెంటు ఇచ్చి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తా రోకో విరమించారు.కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, మహేష్ కుమార్ గౌడ్, మండల పరిషత్ మాజీ వైస్ ప్రెసిడెంట్, వివిధ సంఘాల మండల నాయకులు జోషి శివకుమార్ బాలరాజ్ మహేష్ సాయిలు భాస్కర్ రెడ్డి భీ0షేన్ పెంటప్ప వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## విజయవంతం అవుతున్న కంటి శిబిరాలు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 10, మనం న్యూస్: జనవరి 18 నుండి ప్రారంభమైన 2వ విడత కంటి వెలుగు వైద్య శిబిరాలు నాగర్ కర్నూల్ జిల్లాలో నిరాటంకంగా విజయవంతంగా జరుగుచున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 50 వైద్య బృందాలని ఏర్పాటు చేసి వంద రోజుల్లో జిల్లాలోని సుమారు 9.7 లక్షల మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితముగా కంటి అద్దాలు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించగ నేటి వరకు ఇది నిరాటంకముగా జరుగుచున్నట్లు తెలిపారు. నేటి వరకు నాగర్ కర్నూల్ జిల్లాలో 1.23 లక్షల మంది కి కంటి పరీక్షలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటి వరకు 15,690 మందికి దగ్గరి చూపు సమస్యలను గుర్తించి వెంటనే కంటి అద్దాలు అందజేసినట్లు తెలిపారు. దూరము చూపు సమస్య ఉన్న వాళ్ళను 10,954 మందిని గుర్తించి అవసరమైన కంటి అద్దాలకై ఆన్లైన్ ద్వారా అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. అవి వచ్చిన వెంటనే ఎవరి కంటి అద్దాలు వారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం అమ్రాబాద్, లింగాల చెంచు పెంటల్లోని గిరిజనులకు వరప్రదాయిని గా మారినట్లు తెలిపారు. 41 గ్రామ పంచాయతీల్లో 55 హాబీటేషన్లలో 7500 పై చిలుకు జనాభా నివసిస్తున్నారని,

వారికి కంటి సమస్యలు వచ్చిన చూపు సమస్య వచ్చిన పట్టించుకోకుండా జీవనం గడిస్తుంటారని అలాంటి వారికి కంటి వెలుగు ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి దగ్గరి చూపు అద్దాలు, దూరపు చూపు అద్దాలు ఇవ్వడంతో పాటు కంటి సమస్యలకు సరైన మందులు వైద్యమ అందించడం జరుగుతుందన్నారు. దీనివల్ల నేడు ఎంతో మంది చెంచులకు మంచి చూపును ప్రసాదించినవారమవుతామని తెలిపారు. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం చెంచుల పట్ల నేత్ర వరప్రదాయనిగా మారిందన్నారు. వైద్య సిబ్బంది, పంచాయితీరాజ్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది కంటి వెలుగు కార్యక్రమం పట్ల ఎలాంటి నిర్లక్ష్యం కనబరచకుండా ప్రజలను అవగాహన కల్పించి ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించే విధంగా చూడాలన్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రజలు, చెంచు పెంటల్లోని ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# యువత దేశానికి వెన్నెముక




మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10, మనం న్యూస్: యువత దేశానికి వెన్నుముక లాంటి వారిని జిల్లా ఎస్పీ నరసింహ స్వామి వివేకానంద డిగ్రీ కళాశాలలో ఈనాడు ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో జరిగిన సైబర్ క్రైమ్ మరియు షీ టీమ్ అవగాహన సదస్సులో అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు అంటే యువతే అని, ప్రస్తుత యువత చెడుపోకడ పోవడంపై టెక్నాలజీ ప్రభావం చాలా ఉంది అన్నారు. టెక్నాలజీని సక్రమమైన మార్గంలో ఉపయోగించుకోకుండా మరియు వారి కుటుంబాలను చాలా ఇబ్బందుల పాలు చేసిన వారు అవుతున్నారు, యువత తల్లిదండ్రులు వారి భవిష్యత్తు గురించి ఎన్నో ఆశలు పెట్టుకుని కష్టపడి చదివిస్తున్నారు కానీ యువత మాత్రం టెక్నాలజీ లోని మంచిని వదిలేసి చెడు మార్గాల ద్వారా వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఒక మనిషి మొక్కను నాటి మొక్క ఎదిగే క్రమంలో దాని చుట్టుపక్కల కలుపు మొక్కలను, అనవసరమైన కొమ్మలను మరియు అటు ఇటు ఒరగకుండా సక్రంగా పెంచి పెద్ద చేసి మహావృక్షమై దాని ఫలాలను వారు మరియు సమాజంలో అందరికీ ఉపయోగపడేటట్లు చూస్తుంటారు, అలాగే మీరు పుట్టగానే మీ తల్లిదండ్రులు మీరు పెరిగే క్రమంలో చెడుని దరిరానివ్వకుండా, చెడు సావాసం దరిచేరకుండా మీ యొక్క భవిష్యత్తును ఒక ప్రణాళిక ప్రకారము చేస్తున్న క్రమంలో మీరు మాత్రం టెక్నాలజీ ని ఉపయోగించుకొని మీకు మీ తల్లిదండ్రులకు మరియు సమాజానికి ఎలాంటి ఉపయోగం లేని వారవుతున్నారు. మీరు మీ కలలను నెరవేర్చడానికి కొన్ని నిర్దిష్టమైన ఖచ్చితమైన లక్ష్యాలను పెట్టుకొని మంచి ఫలితాలు పొందవచ్చు అందులో- స్వయం ప్రేరణ- స్వయం సంయుద్ధత- స్వీయ క్రమశిక్షణ - స్వీయ సాధన మంచి మార్గంలో నడిస్తే మంచి ఫలితాలే వస్తాయి ఒక వ్యక్తి మంచివాడైతే ఒక కుటుంబం మంచిదౌతుంది, అలా పది కుటుంబాల మంచివైతే, ఒక ఊరు మంచి దౌతుంది, జిల్లా, రాష్ట్రం, దేశం సమాజం అన్నారు. ప్రస్తుతం మొబైల్ వాడకం ఎక్కువయ్యాక సైబర్ నేరాలు చాలా జరుగుతున్నాయి, సైబర్ క్రైమ్ కి గురవుతున్న వారిలో ముఖ్యంగా అత్యాశపరులు మరియు అమాయకులు వున్నారు, సైబర్ క్రైమ్ నేరగాళ్లు మీ యొక్క మొబైల్ లక్కీ డిప్ ద్వారా ఎన్నికయి నగదు బహుమతిని పొందిందని నగదు మీకు ఖాతాలో జమ చేయుటకు క్రింద కనపరిచిన లింకును క్లిక్ చేసి మీ కేవైసీని అప్డేట్ చేసిన ఎడల నగదు మీ ఖాతాలో జమ అవుతుందని ఫ్రాడ్ వెబ్ సైట్ లింకులు పంపి మీ ఖాతాలోని డబ్బులు కాజేస్తారు, కావున అత్యాశకు పోయి మీకు తెలువని లింకులను ఓపెన్ చేయకూడదన్నారు, అలాగే మీకు తెలిసిన వారి ఫోటోలను మరియు ఉన్నతాధికారుల ఫోటోలను మార్ఫింగ్ చేసి ఫేస్‌బుక్, ట్విటర్, ఇష్టాగ్రామ్‌లలో బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు అడుగుతారు.

మీరు చదువుకున్న వారు కావున మీ తల్లిదండ్రులకు, తోటి వారికి మరియు మీ గ్రామాల్లో ఉన్నవారికి అవగాహన ఇలాంటి మోసాలకు గురి కాకూడదనిచెప్పమని చెప్పారు. మహిళా విద్యార్థులకి అపరిచిత వ్యక్తులు ఎవరైనా సరే నీతో మాట్లాడడానికి ప్రయ త్నించినట్లయితే వెంటనే షీ టీం వారికి సమాచారం అందించాలి, సోషల్ మీడియాలో వ్యక్తిగత విషయాలను షేర్ చేయరాదు, వాట్సాప్ /ఫేస్బుక్ /జిమెయిల్ ఫేస్బుక్ / టూ స్టెప్ వేరిఫికేష న్ చేసుకోవాలి, ఎవరైనా వేధింపులకు గురి చేసినట్లు అయితే 100 షీ టీమ్‌కు సమాచారం ఇవ్వండి, ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయి, ప్రేమ పేరుతో యువత మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమం నందు ఈనాడు పత్రిక ప్రతినిధులు, షీ టీమ్స్ ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్ హనుమప్ప, ఎస్ వి డి సి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ , షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

# కస్టర్డ్ యాపిల్ యూనిట్ నిర్వహణ భేష్

- కంటి వెలుగు శిబిరాలకు మొబిలైజేషన్ పెంచండి
- ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్యను పెంచాలి
- ధరణి దరఖాస్తులు ఎప్పటికప్పుడే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ జి.రవినాయక్



మహబూబ్ నగర్, ఫిబ్రవరి 10, మనం న్యూస్: నవాబ్‌పేట మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో నిర్వహిస్తున్న కస్టర్డ్ యాపిల్ యూనిట్ నిర్వహణ బాగుందని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. శుక్రవారం ఆయన నవాబ్ పేట తహసిల్దార్ కార్యాలయాన్ని, ఎంపీడీవో కార్యాలయాన్ని, మండల మహిళా సమాఖ్యలో నిర్వహిస్తున్న కస్టర్డ్ యాపిల్ యూనిట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తహసిల్దార్ కార్యాలయంలో ధరణి సెక్షన్‌ను సందర్శించి ఇప్పటివరకు ధరణి కింద మండలంలో బుక్ అయిన స్లాట్స్, ప్రత్యేకించి శుక్రవారం బుక్ అయిన స్లాట్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా మండలంలోని తీగలపల్లి గ్రామానికి చెందిన ఎండి. జహంగీర్ అనే భూ విక్రయిదారితో జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడుతూ ధరణి కింద స్లాట్ ఎప్పుడు బుక్ చేసుకున్నారని? ఏ టైం ఇచ్చారని? అడిగారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం తనిఖీ చేసి ఎంపీడీవో శ్రీలత, ఎంపిఓ, సిసిలతో మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్య, చేస్తున్న పనుల వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని, ఇప్పుడు ఎలాంటి పంట కోతలు వంటివి లేనందున ప్రతి గ్రామంలో కనీసం 35 మంది కూలీలైన పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను ఎంపీడీవో ,ఏపీవో, సీసీలు క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో తిరిగి కూలీల సంఖ్య పెంచే విధంగా చూడాలన్నారు .ఆ తర్వాత మండల మహిళా సమాఖ్య భవనంలో నిర్వహిస్తున్న కస్టర్డ్ యాపిల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెంటర్లో ఏం చేస్తున్నారని ? ఏ సీజన్లో సీతాఫలాలు వస్తాయని? గుజ్జు తీసి ఎక్కడికి పంపిస్తారని? సీజన్ ఎప్పుడు ప్రారంభమవుతుందని ?ఎంత లాభం వస్తుందని ? వచ్చిన లాభాన్ని ఏం చేస్తున్నారని ?తదితర వివరాలను నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు .ఎంఎంఎస్ లో కస్టర్డ్ యాపిల్ యూనిట్ తో పాటు, చింతపండు యూనిట్ కూడా నిర్వహిస్తున్నామని, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కస్టర్డ్ యాపిల్ సేకరించి దాని ద్వారా గుజ్జుని స్కూప్ కంపెనీకి పంపిస్తామని ,దీని ద్వారా వచ్చిన లాభాన్ని మండలంలోని మండల మహిళా సభ్యులకు పంపిణీ చేస్తామని, అలాగే దీంతో పాటు, చింతపండు తయారు ని కూడా రైతుల నుంచి సేకరించి చేస్తామని, గడచిన రెండేళ్ల నుంచి ఈ యూనిట్ ను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీలత ,నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. కస్టర్డ్ యాపిల్ ,చింతపండు యూనిట్ పనులకు హాజరైన అనంతరం తిరిగి వారి సొంత పనులు చూసుకుంటారని తెలిపారు. పక్కనే ఉన్న సీతాఫల్ విత్తనాలను జిల్లా కలెక్టర్ పరిశీలిస్తూ ఇక్కడ వేరు చేస్తున్న సీతాఫల్ విత్తనాలను జిల్లాలోని తెలంగాణ హరితహారం కింది నర్సరీలకు పంపించాలని తెలిపారు. ఇదే యూనిట్లో టమాట తయారు చేసేందుకు కూడా మహిళలు సిద్ధంగా ఉన్నారని ,అందుకు అనుమతి కోరగా జిల్లా కలెక్టర్ సమ్మతించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండలంలోని ఎన్మనగండ్ల గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ జనాభా 18 సంవత్సరాలు పైబడి ఉన్న వారి సంఖ్య కంటి వెలుగు వైద్య శిబిరం కింద పరీక్షించాల్సిన వారి లక్ష్యం ఇప్పటివరకు పరీక్షించిన

వారి సంఖ్య రీడింగ్ అద్దాలు పంపిణీ ప్రిస్కిప్షన్ అద్దాల వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, కంటి వెలుగు వైద్య శిబిరం వైద్యురాలితో అడిగి తెలుసుకున్నారు . సర్పంచ్ భర్త హనుమంతుతో కంటి వెలుగు వైద్య శిబిరానికి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరిని పరీక్షించుకునేలా చేయాలని, ప్రతి ఒక్కరూ కంటి వెలుగు వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకునే విధంగా ముందే గ్రామంలో తెలియజేయాలని అన్నా రు. కాగా ఇప్పటివరకు 1378 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 225 మందికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేయగా, 106 మందికి ప్రిస్కిప్షన్ అద్దాలు ఇచ్చేందుకు ఆర్డర్ చేసినట్లు వైద్య అధికారులు కలెక్టర్ కు వివరించారు. స్థానిక సంస్థలు ,రెవెన్యూ అదనపు కలెక్టర్ కె .సీతారామారావు, నవాబుపేట ఎంపీడీవో శ్రీలత ,డిప్యూటీ తహసిల్దార్ లిఖితారెడ్డి ,తదితరులు ఉన్నారు.

## 13న అన్ని మండల కేంద్రాలలో ధరణి ప్రజావాణి



వికారాబాద్, ఫిబ్రవరి 10, మనం ప్రతినిధి: జిల్లాలోని అన్ని మండలాలలో తాసిల్దార్ కార్యాలయాలలో ధరణి సమస్యల పరిష్కారానికి ధరణి సమస్యలపై ప్రత్యేకంగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వికారాబాద్ జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లు స్వయంగా ప్రజల నుండి దరఖాస్తులను నేరుగా ఉదయం10:30 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలు చవిచూస్తున్న ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు.శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, వికారాబాద్ ఆడియో విజయకుమారి తాసిల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శనివారం ఉదయం 9:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు ధరణి సమస్యలను పరిష్కరించేందుకు తహసీల్దార్లు అందరూ ధరణి ఆపరేటర్లతో కలెక్టర్ కార్యాలయానికి చేరుకోవాలని అన్నారు. ఒక్కొక్క తహసీల్దార్ కార్యాలయం నుండి కనీసం 100 కేసులు పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణి సమస్యల పరిష్కారానికి క్లియర్‌గా ఉన్న కేసులను తీసుకురావాలన్నారు. ముఖ్యంగా కోర్టు కేసులు లేనివి, ఈసీ క్లియర్‌గా ఉండి పట్టాదారు కబ్జాలో ఉండాలన్నారు. లేటెస్ట్ ధరణి పహాని, ఆర్ ఎస్ ఆర్ రిపోర్టు, ఈసీ లతోపాటు పాత పహాని, రీమార్క్ రిపోర్టులతో వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్లను సూచించారు. ధరణి సమస్యలలో ముఖ్యంగా నేమ్ కరెక్షన్, జెండర్ కరెక్షన్, ఆధార్ సీడింగ్ లాంటి పనులను పరిష్కరించలేనట్లు ఆయన తెలిపారు. ఇట్టి సమస్యల పరిష్కారం వల్ల ప్రజలు సంతోషపడతారని, ప్రజావాణికి కూడా ఎక్కువ ఇబ్బందులు ఏర్పడవని తెలిపారు.

## పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్‌షిప్ ప్రతి విద్యార్థికి అందజేసే బాధ్యత అధికారులపై ఉంది



వనపర్తి, ఫిబ్రవరి 10, మనం ప్రతినిధి: పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్ ప్రతి విద్యార్థికి అందజేసే బాధ్యత అధికారులపై ఉందని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్ రిజిస్ట్రేషన్‌లపై సమావేశం నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు సంబంధించిన పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్స్‌లో మిగిలి పోయిన అభ్యర్థుల రిజిస్ట్రేషన్లు ఈనెల 28లో పూర్తి చేయాలని కళాశాలల ప్రిన్సిపాల్ లకు ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్ సిడిఓ డిబిసిడిఓ డిఎండబ్ల్యూఓ డిఐఈఓ కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లికి పోటెత్తిన భక్తజనం



కోడంగల్ ఫిబ్రవరి 10 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లోని పోలేపల్లి గ్రామంలో వెలసిన రేణుక ఎల్లమ్మ తల్లి జాతర కన్నులపండువగా కొనసాగింది.నాలుగు రోజుల పాటు కొనసాగే ఈ జాతరలో రెండవ రోజు కొనసాగే సిరిమానోత్సవం (సిడే) కార్యక్రమానికి భక్తులు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారిని జల్దీ కి ఊరేగింపుగా తీసుకెళ్ళి, ఆలయం లో ప్రతిష్టించిన అనంతరం జాతరకు వచ్చిన భక్తులతో పాటు పోలేపల్లి, హకీంపేట్, పల్లెగడ్డ గ్రామాల ప్రజలు ఆనవాయితీగా బోనాలు చేసుకుని,డప్పు వాయిద్యాల నడుమ, శివసత్తుల పూనకాలనడుమ, ఉల్లాసంగా ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి కుంభం పోసి,కొబ్బరి కాయలు కొట్టి,కల్లుసాక పట్టి, కోడిపుంజులు కోసి,కొందరు మేకపోతులను బలిఇచ్చి మొక్కలు తీర్చుకున్నారు.శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఘనంగా సిరిమానోత్సవం పోలేపల్లి జాతర అంటేనే ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ కార్యక్రమం సిరిమానోత్సవం. సాయంత్రం సమయంలో పోడవాటి దూలానికి అమ్మవారి విగ్రహం రథంలో కూర్చోబెట్టి, ఆ రథాన్ని దూలానికి వ్రేలాడదీసి, భక్తిపారవశ్యంతో భక్తులు తాడుతో లాగుతూ, ఆలయం చుట్టూ ఐదు సార్లు ప్రదక్షిణలు చేస్తుండగా, భక్తులు తెచ్చుకున్న గవ్వలు, పసుపు బండారు చల్లుతూ, ఎల్లమ్మ తల్లి సల్లంగ చూడమ్మ అంటూ మొక్కుకుంటూ పరవమొందారు.అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి పోలేపల్లి రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని కోరుకు న్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో పాటు బిఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్, మంత్రి సింగిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపిన వాల్మీకి ఐక్య కార్యాచరణ కమిటీ



వనపర్తి, ఫిబ్రవరి 10, మనం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వాల్మీకులను ఎస్టీలో కలపడం న్యాయమైన డిమాండ్ అని శుక్రవారం అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేయడం జరిగిందని వాల్మీకి ఐక్య కార్యచరణ కమిటీ వనపర్తి జిల్లా అధ్యక్షులు పెద్ద ముక్కుల రవికుమార్ తెలిపారు. వాల్మీకుల చిరకాల వాంఛ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎన్నో ఏళ్ల నుండి పోరాటం చేస్తున్న ఏ ఒక్క ప్రభుత్వం కూడా పట్టించుకున్న పాపాన పోలేదని తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చెల్లప్ప కమిషన్ వేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందని చెప్పారు. టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తిరిగి బిల్లును వాపాస్ పంపడం జరిగిందని చెప్పారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మరియు బిల్లు పెట్టడానికి ఎంతో విశేష రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లకు రాష్ట్ర, వనపర్తి జిల్లా,ఐక్య వాల్మీకి కార్యచరణ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సంఘ నాయకులు, టీకే కురుమన్న, మండ్ల వేణుగోపాల్ నాయుడు, రామ్మూర్తి నాయుడు, హరి శంకర్ నాయుడు, నీల స్వామి, మర్కెట్ డైరెక్టర్, వనపర్తి వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, ఉంగలం తిరుమల్, ఆశన్న నాయుడు సర్పంచ్ , వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మండ్ల వెంకటయ్య , బాలస్వామి, రామస్వామి, రాములు, వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

## అధికారిక మాస్ మీడియాను దుర్వినియోగం చేయరాదు

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్



వనపర్తి, ఫిబ్రవరి 10, మనం ప్రతినిధి: హైదరాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా అమలైన ఎన్నికల కోడ్ ఆదేశాలను బట్టి వార్తాపత్రికలు ,ఇతర మాధ్యమాలలో ప్రభుత్వ ఖజానా ఖర్చుతో ఉపాధ్యాయులను ప్రభావితం చేసే విధాన ప్రకటన లేదా కార్యక్రమాలకు సంబంధించిన ప్రకటనలను నిలిపివేయాలని ,ఎన్నికల సమయంలో పక్షపాతం కోసం అధికారిక మాస్ మీడియాను దుర్వినియోగం చేయరాదని వనపర్తి జిల్లా కలెక్టర్ . తేజస్ నంద్ లాల్ పవర్, ఆదేశించారు, రాజకీయ వార్తల కవరేజీ అధికారంలో ఉన్న పార్టీ అవకాశాలను మెరుగుపరిచే ఉద్దేశ్యంతో విజయాలకు సంబంధించిన ప్రచారం మరియు అటువంటి ప్రకటనలు లేదా ఎలక్ట్రానిక్ మీడియా యొక్క టెలికాస్ట్/ప్రసారం కోసం ఏదైనా ప్రకటన ఇప్పటికే విడుదల చేయబడి ఉంటే, అది తక్షణమే నిలిపివేయాలని మరియు అలాంటి ప్రకటనలు ఏ వార్తాపత్రికలు, మ్యాగజైన్లు మొదలైన వాటిలో ప్రచురించకూడదు అంటే 09.02.2023 నుండి ప్రింట్ మీడియాలో మరియు ఒకవేళ ఇప్పటికే ఇవ్వబడిన ప్రకటనలు వెంటనే ఉపసంహరించుకోవాలని అదేశించడమైనది.

## టిబి ఆస్పత్రిలో చేపడుతున్న పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



వికారాబాద్, ఫిబ్రవరి 10, మనం ప్రతినిధి: జిల్లాకు మంజూరైన ప్రభుత్వ వైద్య కళాశాల నిర్వహణకు అనంతగిరి లోని టీబీ ఆసుపత్రిలో తాత్కాలిక నిర్మాణపు పనులను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం టిబి ఆస్పత్రిలో చేపడుతున్న పనులను జిల్లా కలెక్టర్ పర్యటించి పరిశీలించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్, టీవీ ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇంజనీరింగ్ అధికారులతో కళాశాల నిర్వహణకు చేపట్టాల్సిన నిర్మాణాలపై సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త కళాశాల భవనం పనులు పూర్తయ్యే వరకు సమయం పడుతుందని అందుకు కనీసం మొదటి మరియు రెండవ సంవత్సరం తరగతుల నిర్వహణకు సరిపడా నిర్మాణాలను టీబీ ఆసుపత్రిలో రీనోవేషన్ పనులను చేపట్టి ఆగస్టు మాసంలో మొదటి సంవత్సరం వైద్య కళాశాల తరగతుల నిర్వహణకు సిద్ధం చేయాలని సూచించారు. ఇతర జిల్లాలలో ఉన్న కళాశాలలకు ధీటుగా నిర్మాణాలు చేపట్టి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. కళాశాల ఆవరణలో అవసరమైన రోడ్లు, వీధి దీపాలతో పాటు డ్రైనేజీ పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. వర్షాకాలానికి ముందు మే మాసంతం వరకు అనుకూల వాతావరణం పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. కళాశాలకు అవసరమైన ఫర్నిచర్, ఎక్విప్మెంట్, నీటి సదుపాయం, మరుగుదొడ్లు లాంటి మౌలిక సదుపాయాలన్నీ కల్పించాలన్నారు. ఆకర్షణ ఏమైనా మెయిన్ గేట్ తో పాటు బౌండరీ వాల్, కలరింగ్ పనులు చేపట్టి అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి టీబీ ఆసుపత్రిలో అడ్మినిస్ట్రేషన్ బ్లాక్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజియాలజీ, డిపార్ట్మెంట్ ఆఫ్ బయో కెమిస్ట్రీ, బాల బాలికలకు కామన్ హాల్, లెక్చర్ హాల్, సెంట్రల్ లైబ్రరీ తదితల బ్లాక్ లను పరిశీలించి చేపట్టాల్సిన పనులపై సూచనలు జారీ చేశారు. అనంతరం అనంతగిరిలో 50 పడకల ఆయుష్ ఆస్పత్రి నిర్మాణపు స్థలాన్ని పరిశీలించారు. ఆసుపత్రిని ముందు భాగంలో, డ్రగ్స్ స్టోరేజ్ ను వెనుక భాగంలో నిర్మాణపు పనులు చేపట్టాలని అన్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయినందున పనులను వెంటనే చేపట్టాలన్నారు. ఏరియా ఆసుపత్రిలో వైద్య కళాశాల కొసం నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణపు పనులను కలెక్టర్ పరిశీలించారు. ఇందుకు అవసరమైన అదనపు స్థలాన్ని ఆసుపత్రి పక్కనే గల స్థల యజమానితో చర్చించి ఫైనల్ చేయాలని వికారాబాద్ తహసీల్దార్ ను సూచించారు. ఆసుపత్రి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. వెద్య కళాశాల ప్రిన్సిపల్ నాగవల్లి, టీబీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చల్లా దేవి, టిఎస్ఎం ఎస్ఐడిసి ఈ శ్రీనివాసరావు, డిఈ లు లక్ష్మీనారాయణ, రవీందర్లు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాలో విద్యుత్ సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



వనపర్తి, ఫిబ్రవరి 10, మనం ప్రతినిధి: వనపర్తి జిల్లాలో విద్యుత్ సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో మన ఊరు మనబడి, రహదారులు భవనాలు, విద్యుత్ శాఖ, నీటిపారుదల తదితర అంశాలపై ఆయా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎలక్ట్రిసిటీ కోఆర్డినేషన్ డిపార్ట్మెంట్‌తో మాట్లాడుతు విద్యుత్ సమస్య లేకుండా పరిష్కరించుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వనపర్తి పట్టణంలో కరెంటు సమస్య రాకుండా చూడాలన్నారు. అలాగే నీటిపారుదల శాఖకు సంబంధించిన పనులు ఎంతవరకు జరుగుతున్నాయని తెలుసుకున్నారు కెనాల్ పనులు, ఆన్ గోయింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. కెనాల్ పనులు ప్రగతిలో ఉన్నాయని త్వరలో పూర్తి చేస్తామని ఇరిగేషన్ ఎస్ ఈ కలెక్టర్ కు తెలిపారు. అనంతరం మన ఊరు, మనబడి కార్యక్రమం ద్వారా 56 పాఠశాలలలో ప్రగతి పనులు ఎంతవరకు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. మండలాల వారిగా ఇంజనీరింగ్ అధికారులు ఈ నెలాఖరులోపు టాయిలెట్లు, కిచెన్ షడ్స్, కాంపౌండ్ వాల్, కలరింగ్ తదితర పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేస్తామని కలెక్టర్కు తెలిపారు. అలాగే రహదారులు, భవనాల శాఖపై సమీక్ష నిర్వహించి బైపాస్ రోడ్డు పనులు ఏ విధంగా జరుగుతున్నాయో తెలుసుకున్నారు. ఇంకా మెడికల్ కళాశాల, హాస్టల్ భవన నిర్మాణ పనులు పై సమీక్షించారు. ఇంజనీరింగ్, పంచాయతీరాజ్ శాఖలు ప్రయారిటీ గల పనులపై దృష్టి సారించి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో , జిల్లా మున్సిపల్ కమిషనర్ లు పిఆర్, ఆర్‌బి, ఇరిగేషన్, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు, ఆర్. డబ్లు, యస్, మిషన్ భగీరథ అదికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలి



వికారాబాద్, ఫిబ్రవరి 10 ,మనం ప్రతినిధి: శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున, ఎన్నికల కోడ్ ను వికారాబాద్ జిల్లాలో పకడ్బందీగా అమలుపరచాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎన్నికల కోడ్ అమలు పై జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, వికారాబాద్ ఆర్డీవో విజయ కుమారి, జిల్లా అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలతో టెలికాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు గ్రామ పంచాయతీలలో రోడ్లపై ఉన్న ఫ్లెక్సీలు, బ్యానర్లు ఫోటోలను వెంటనే ఈ సాయంత్రం వరకు తొల గించాలని ఆదేశించారు. ముందుగా కార్యా లయాలలో ఉన్న ప్రజాప్రతినిధుల ఫోటోలు వెంటనే తొలగించి స్టోర్ రూమ్‌లలో భద్రపరుచుకోవాలని ఆదేశించారు. ప్రైవేటు ఆస్తులపై పోస్టర్లో బ్యానర్లు పెట్టుకోవాలనుకుంటే తప్పకుండా అనుమతి పొంది ఉండాలన్నారు. లేకుంటే వాటిని కూడా తొలగించా లని సూచించారు. గోడలపై ఉన్న వాల్ పెయింటింగ్స్, పోస్టర్లను కూడా తొలగించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ కూడా ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నంతవరకు అధికారులు ఎవ్వరు కూడా కలిసి బహిరంగ సభలలో పాల్గొనకూడదని, సమావేశాలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించరాదని తెలియజేశారు. తమ తమ పరిధిలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కు విరుద్ధంగా ఎలాంటి పనులు చేపట్టకూడదని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయాన్ని తమ స్వంత ఇంటిలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ కొత్తగా నిర్మించుకున్న కలెక్టర్ కార్యాలయాన్ని ప్రతి ఒక్క అధికారి తమ తమ కార్యాలయాలను సొంత ఇంటి లాగా పరశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతిరోజు మూడుసార్లు టాయిలెట్స్ లను పరిశుభ్రపరుచుటకు స్కావెంజర్లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. తమ ఆఫీస్ సబార్డినేట్లతో కార్యాలయాలలో పరిశుభ్రత పనులను చేపట్టి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యాలయంలోని పాత ఫర్నిచర్లకు ఉన్న స్టిక్కర్లను తొలగించి కలరింగ్ చేయించాలని ఆదేశించారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటించే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కార్యాలయాలను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కార్యాలయానికి గైర్హాజరైన వారి పట్ల ఆరా తీశారు.

# రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకో

మరిపెడ, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తల అభిమాన నాయకుడు రెడ్యానాయక్.. జనరల్ రిజర్వేషన్ అయినా నాలుగు దఫాలు ఇక్కడి ప్రజలు పట్టం కట్టారంటే ఆయన పని తనం రాష్ట ప్రజానికి సుపరిచితమే అని, అలాంటి మచ్చలేని గిరిజన నాయకుడు, ఎంపీ కవితపై రేవంత్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని మరిపెడ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు ఘాటుగా స్పందించారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి జోడో యాత్రలో భాగంగా మరిపెడలో చేసిన వాఖ్యలను శుక్రవారం ఆమె మరిపెడ ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలతో కలిసి ఖండించారు. ప్రజా స్వామ్య బద్దంగా ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నో ఏళ్లుగా నిస్వార్థ సేవలందిస్తున్న తమ ఎమ్మెల్యే రెడ్యానాయక్ నిరాధార ఆరోపణలు చేయటం తగదన్నారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా, ఒ సారి మంత్రిగా చేసినా తన నియోజకవర్గాన్ని ప్రజలను ఎన్నడు విడిచి వెల్లలేదని, తన ప్రజలతో మమేకమై వారి బాధలను, వారి అవసరాలను తీరుస్తూ స్వగ్రామంలో ఉంటున్న ఏకైక నాయకుడు రెడ్యానాయక్ అన్నారు. సమితి ప్రెసిడెంట్ మొదలు కొని నేడు ఆయన ఎన్ని పదవులు చేపట్టినా ప్రజా సేవకే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఆయన కుటుంబం విషయానికొస్తే తామంతా ఆయన నాయకత్వంలో పెరిగిన పిల్లలమే అని, క్రమ శిక్షణ కలిగిన కార్యకర్తలుగా, ప్రజాప్రతినిదులుగా ఆయన పేరుతో ఆయన మీద నమ్మకంతోనే ఇక్కడి ప్రజానీకం తమని ఎన్నుకున్నారంటే అతిషయోక్తిలేదన్నారు.



అంతటి మహా నాయకుడు, గిరిజన నేతపై అసత్యపు ఆరోపణలు చేయటం రేవంత్ రెడ్డి లాంటి బ్లాక్ మేయిలర్ స్థాయి కాదన్నారు. రేవంత్ రెడ్డి స్వతహాగా ఒక ఐరన్ లెగ్ అని టీడీపీలో ఉండి ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికి జైలు వెళ్లిన దొంగ అని ఎద్దేవ చేశారు. గత్యంతరం లేక కాంగ్రెస్ గూటికి చేరితే తన సొంత నియోజకవర్గ ప్రజలు ఛీకొట్టి ఒడగొట్టి ఇంటికే పరిమితం చేశారని గుర్తు చేశారు. అనంతరం మల్కాజ్గిరి నుంచి ఎంపీగా పోటీ చేసి సావు తప్పి కన్నులొట్టపోయిన చందంగా గెలిచాడన్నారు. భూకబ్జాలు చేసే అవసరం ఆయనకు లేదని, స్వతహాగా రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయన కృషిని నమ్ముకుని ఇంత ఎత్తుకు ఎదిగారన్నారు. 2015లో కూడా ప్రజల కోరిక కార్యకర్తల అభిష్టం మేరకే సుమారు లక్షమందితో కలసి టీఆర్ఎస్లో చేరారని స్పష్టం చేశారు. అదే విధంగా దేశంలోనే తొలి లంబాడి మహిళా ఎంపీ అయి అతి చిన్న వయస్సులో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తు అందరికి తలలో నాలుకలా ఉండే ఎంపీ మాలోత్ కవితపై భూకబ్జా ఆరోపణలు చేయడానికి సిగ్గులేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్, ఎంపీ కవితలు ఒక్క గుంట భూమి కబ్జా చేసిన దఖాలాలు లేవని, వారి కృషి వారికి ప్రజల పట్ల ఉన్న నమ్మకమే వారిని ఇంత వారిని చేసిందన్నారు. చిల్లర మాటలకు చిల్లర చేష్టలు వేరే ఎక్కడైనా చూసుకొమ్మని, మానుకొట జిల్లాలో పని చేయవని ఘాటుగా హెచ్చరించారు. అత్యదిక లంబాడీలు కలిగిన ఈ నియోజకవర్గంలో గడచిన 40 ఏళ్లలో విశేషమైన అభివృద్ధి జరిగిందని, దానికి ఒకే ఒక్క కారణం రెడ్యానాయక్ అన్నారు. ఇక్కడి పేద గిరిజన విద్యార్థుల కోసం ఎన్నో గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలు కట్టించిన ఘనత రెడ్యానాయక్కే దక్కుతుందన్నారు. చుట్టపుచూపుగా నియోజవకర్గానికి వచ్చి పోయే నీ చెంచాలు ఇచ్చిన కాగితం చదివే కంటే ముందు ఇక్కడి ప్రజలు రెడ్యానాయక్ను ఆయన కుటుంబాన్ని ఇన్నేళ్లుగా ఎందుకాదరిస్తున్నారో తెలుసుకుని ఉండాల్సిందన్నారు. ఇంకో సారి తమ ప్రియతమ నేతను, తమ ఆడబిడ్డ మాలోత్ కవితను గురించి మాట్లాడితే సహించేదిలేదని, మరో మారు ఇక్కడికి వస్తే ప్రజలే తరిమితరిమి కోడతారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబి డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి, భారాసా జిల్లా నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపెల్లి రఘు, నీలికుర్తి సర్పంచ్ గుడిపూడి శ్రీనివాస్ రావు, దంటకుంట తండ సర్పంచ్ గుగులోత్ భరత్ కుమార్, తండ ధర్మారం సర్పంచ్ దారా ఆనందర్, లచ్చతండ సర్పంచ్ గుగులోత్ భీకు నాయక్, స్టేజీ తండా సర్పంచ్ బీమా నాయక్, వీరారం సర్పంచ్ పద్మ హరినాయక్, వెంకటియ తండా సర్పంచ్ సూర్యానాయక్, లూనావత్ తండా సర్పంచ్ వీరమల్లు, రైతు సమన్వయ సమితి సభ్యులు జర్పుల కాలునాయక్, గాలివారిగూడెం సర్పంచ్ ఎడెల్లి రామయ్య, గిరిపురం సర్పంచ్ పెద్దబోయిన జనార్ధన్, భారాసా నాయకులు ముఖేష్, చిత్తనూరి వెంకన్న, మామిడాల మునేష్, ఎంపీటీసీలు కొమ్ము నరేష్, గుగులోత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## చర్చకైనా మేము సిద్ధం


**- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు**

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భారస జిల్లా అధ్యక్షులు మహబూ బాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత పై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలకు బారాస నేత రవి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఒక గిరిజనం పార్లమెంట్ మహిళలపై దుష్ప్రచారం చేస్తున్నారని హాత్ సే హాత్ జోడో ను హాత్ సే హాత్ చొడో అన్న విధంగా చేశారని, బెల్లం నాయక్ నువ్వు ఏ జాతి కోసం పోరాటం చేస్తున్నావు ఆ జాతి నుంచి వచ్చిన మహిళపై అవాకులు చివాకులు పేరడం పూర్తిగా ఖండిస్తున్నాం అని గర్జించారు బలరాం నాయక్ నువ్వు ఎలా మంత్రి ఐనవ్ మేము శాంతంగా లేకపోతే దెబ్బల రుచి చూసేవాడివి అని హెచ్చరించారు. బారాస నాయకులు సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ రాజకీయాలపై కనీస అవగాహన లేనివారు అధికారం కోసం రేవంత్ రెడ్డి నిప్పు కోసం అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని ఎటు వంటి చర్చ కైనా మేం సిద్ధం అని మీరు ఒక తేదీని ఫిక్స్ చేసుకొని రండి ఎక్కడికైనా మేము రెడీ అని చెప్పి సవాల్ విసిరారు. నువ్వు నావత్ రాదా భాష వ్యవహారం మార్చుకోవాలని రెడ్యానాయక్ లాంటి మనిషిపై మాట్లాడడం మీ స్థాయికి తగదని బి ఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. భారస ప్రజాప్రతినిధులు పైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా కండిస్తూ మహబూబాబాద్ ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పాత్రికేయులు సమావేశంలో రేవంత్ రెడ్డిని కడిగి పారేసిన మహబూబాబాద్ భారస నాయకులు కార్యక్రమంలోభారస నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి ,కె.ఎస్.ఎన్. రెడ్డి రావుల రవిచందర్ రెడ్డి , ముత్యం వెంకన్న గౌడ్ జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా , టీఆర్ఎస్వీ నాయకులు గుగులోత్ రవి నాయక్ ,వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణు మాధవ్ బాణోత్ హరిసింగ్ ,భూక్య ప్రవీణ్ నాయక్, నల్లని నవీన్ రావు బోడ పృథ్వీరాజ్ ,బోడ లక్ష్మణ్ నాయక్,పొన్నాల యుగేందర్ మైనారిటీ నాయకులు షకీల్మ, మ నాది రాజేష్ బాణోత్ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వచనం

పెద్దవంగర, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) : నూతన వధూవరులను ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ రావు ఆశీర్వదించారు, శుక్రవారం రోజున మండలంలోని పోచారం గ్రామానికి చెందిన మద్దెల వెంకన్న, మండల కేంద్రానికి చెందిన హోటల్ రాములు, కాన్వాయ్ గూడెం గ్రామ మాజీ ఉపసర్పంచ్ పనికర శ్రీనివాస్ కూతురు ల వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరిరావు, ఉపాధ్యక్షులు బానోతు వెంకన్న, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల నాయకులు శ్రీరామ్ సుధీర్, వైస్ ఎంపీపీ బొమ్మరబోయిన కల్పన, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ఎదునూరి శ్రీనివాస్, గంట్లకుంట సర్పంచ్ చింతల భాస్కర్, పాక్స్ డైరెక్టర్ అన్నపురం రవి, మండల యూత్ అధ్యక్షులు కాసాని హరీష్, బోనగిరి లింగమూర్తి, కూకట్ల వీరన్న, కుమార స్వామి,శ్రీనివాస్, నూనావత్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లిని విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదు




తొర్రూరు, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలను అభివృద్ధి పరిచి జాతీయస్థాయిలో అవార్డులు అందుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదని తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య లు విమర్శించారు.హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి నల్ల మాస ప్రమోద్,పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ లతో కలిసి మాట్లాడుతూ ప్రజాభిమానం కలిగిన ఓటమి ఎరగని ఎర్రబెల్లి వంటి నిక్సాన నాయకున్ని రేవంత్ రెడ్డి దుర్భాషలాడడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి ఐరన్ లెగ్గుతో సమానమని,ఏ పార్టీలో వెళ్లిన ఆ పార్టీ నాశనం కావడం ఖాయమన్నారు.

# పొలిటికల్ పవర్ హబ్ రెడ్యానాయక్

కురవి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత గౌరవ శాసనసభ్యులు డి యస్ రెడ్యానాయక్ ,యంపి మాళోత్ కవితమ్మ, యువనేత రవిచంద్ర పై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ.నేడు కురవి మండల కేంద్రము లో జరిగిన పాత్రికేయుల సమావేశం జోడో పాద యాత్ర కాదు రేవంత్ రెడ్డి అండ్ కో అధికార దాహ యాత్ర.బిఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి..బి ఆర్ ఎస్ కురవి మండల అధ్యక్షులు తోట లాలయ్య, సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి ,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్ అభివృద్దే ఎజెండాగా ఆరు సార్లు ఎమ్మెల్యే.. తీటామాటల రేవంత్ నువ్వు తలక్రిందులుగా తపస్సు చేసిన వారి ఘనతను సాధించలేవు..నీ పక్క నున్న బంట్రోత్లను అడుగుసువారు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ ప్రజా ప్రస్థానం ఒక సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన వారు రెడ్యానాయక్ .నిత్యం ప్రజలకు అందు బాటులో ఉండి నియోజకవర్గ మే దేవాలయం గా ప్రజలే దేవుళ్ళు గా భావించి.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తమ సమస్యలుగా స్వీకరించి వాటిని పరిష్కరిస్తున్న నిజమైన ప్రజాసేవకులు మా నాయకులు రెడ్యానాయక్ ..గడీల పాలనవారిది కాదు గంగిరెద్దు పోకడ నీది..నీ బట్టిబాజ్ మాటలు, ఎవ్వరూ నమ్మరు.. ఇంకొక సారి నియోజకవర్గం లో తొంగి చూసి తొండి ఆటలు,తిక్క మాటల సొల్లు కబుర్లు చెబుతే రేవంత్ నీ తాట తీసి డప్పు నగారేస్తం బిడ్డా తుమ్మితే ఊసిపోయే ముక్కు నువ్వు నీ పక్కనున్న చోర్ సోపతిగాళ్ళు. ఇల్లీగల్ వ్యాపారాలకు కేరాఫ్ అడ్రస్..మీ అభ్యర్థులు.. ఇదెక్కడి పితలాటక విడ్డూరం.. దొంగే దొంగ దొంగ అరిచినట్లు,గుమ్మడి కాయల దొంగ ఎవడు అంటే భుజాలు తడుముకున్నట్లు.. నువ్వొక గజదొంగ,నీకిద్దరు నియోజకవర్గం లో తోడు దొంగలు..నువ్వు మా నాయకుల గురించి మాట్లాడే అర్హత లేదు.. చరిత్ర తెలుకో రేవంత్.. సబ్బండ వర్గాల సంక్షేమ ప్రధాత రెడ్యానాయక్డోర్నకల్ గడ్డ రెడ్యానాయక్ అడ్డగురివింద చందంగా నిన్ను నువ్వు చూసుకుని నీ పక్కపొంటి ఉన్నోన్ని సూడు ఒకడు ఉద్దెర గాడు.. ఇంకొకడు మాయగాడు.. మీ అభిమాన సైన్యమే ఆ ప్రభుద్దులపై నీకు వినతిపత్రం ఇచ్చిందంటే వారెంత సమర్థులో తెలుసుకో..అసలు మాపియా నీ ఇరుపక్కల నిలబడ్డోళ్ళు..ఇసుక మాపియా అన్నవు కదా కచరా మాటల రేవంత్ ఒక్కటి నిరూపించక పోతే నువ్వన్న ఆకేరు ఇసుక దిబ్బల్లో నిన్ను,నీకు రాసిచ్చిన ,రాంచంద్రునాయక్ , నెహ్రూ నాయక్ లను మెడకాయ వరకు పాతిపెడుతం.నీ కడుపుల సళ్ళ కదలకుండా కారులో తిరుగుతానవు అంటే అది రెడ్యా నాయక్ చలువే....నీ పక్కనున్న సంక్రాంతి కి వచ్చే గంగిరెద్దుల నడుగు ప్రతి పల్లె,ప్రతి తండా, గూడెం, మండలాలను, పట్టణాలను లను కలుపుతూ ఒకదానినొకటి అనుసంధానం




చేస్తూ వేసిన రహదారులు కావా రేవంత్. నువ్వు నీ సిగ్గులేని చిల్లర మళ్ళర విమర్శలు.. డోర్నకల్ నియోజకవర్గ అపరభగీరథుడు రెడ్యానాయక్ .కాళేశ్వర జలాలతో నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత రెడ్యానాయక్ దే.నువ్వు దార్లె పోతాంటె కుంట, చెరువు వంక చూడు తండ్రి బాటలో తను పయనిస్తూ ప్రతి గడపన ప్రతి కుటుంబం తో మమేకమై ప్రతి ఇంటి బిడ్డలా వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకునే అసలైన సిసలైన జననాయ కుడు.మీ లాంటి ఉద్దెర గాళ్ళను ఊరు దాటించే భవిష్యత్ బ్రహ్మాస్త్రం రవిచంద్రన్న. ఇక జూటామాటలు చాలించి జర్నలిస్టు మిత్రుల డబుల్ బెడ్ రూం ఇండ్ల గురించి నీకు రాసిచ్చిన మీ బ్యాండ్ మేళం బ్యాచ్ నడుగు .ఒక సారి మరిపెడ తొవ్వ పొంటి చూడు. వాళ్ళకిచ్చిన ఇండ్లగుపడుతయి. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీశైలం యాదవ్,యూత్ అధ్యక్షుడు బానోత్ రమేష్, సర్పంచ్ లు తేజావత్ అమ్రి బాయి, కట్ల కరుణాకర్,మాళోత్ రమేష్, మల్లెపాక మధు, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవంగరలో యతిరాజారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

పెద్దవంగర, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో చరిత్ర లిఖించిన మహానేత నెమరుగొమ్ముల యతిరాజారావు అని నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి అన్నారు, శుక్రవారం రోజున విలేకరుల ఇష్టాగోష్టిలో పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి మాట్లాడుతూ ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఆయన భార్య విమలాదేవి ఒకసారి ఎమ్మెల్యేగా, కుమారుడు డాక్టర్ సుధాకర్ రావు మరొకసారి ఎమ్మెల్యేగా దాదాపు 40 సంవత్సరాల కాలం పాటు నియోజకవర్గ ప్రజల మనసులను గెలుచుకుని,రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పినటువంటి చెన్నూర్ టైగర్ గా పిలువబడే వడ్డెకొత్తపల్లి వాస్తవ్యులు మాజీ మంత్రి స్వర్గీయ నెమరుగొమ్ముల యతిరాజారావు విగ్రహాన్ని నూతనంగా ఏర్పడినటువంటి పెద్దవంగర మండల కేంద్రంలో, మరియు నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని మండలాలలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు, అదేవిధంగా నూతన మండలం ఏర్పడడం కోసం మాజీ మంత్రి యతిరాజారావు కుమారుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు మరియు మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు ఎంతగానో కృషి చేశారని, అన్ని మండలాల ప్రజలందరూ విగ్రహాన్ని మండల కేంద్రం నడిబొడ్డున ఏర్పాటు చేయాలనే ఆకాంక్షను ప్రతి ఒక్కరూ తెలుపుతున్నారు, నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కాలంలో మంత్రిగా పనిచేసిన యతి రాజారావు, రాష్ట్రంలో ఎన్టీఆర్ రాష్ట్ర ప్రజల గుండెల్లో ఏ విధంగా చిరస్థాయిగా నిలచిపోయాడో, అదేవిధంగా జిల్లా, నియోజకవర్గ, మండలాల ప్రజల మనసులలో ఎనలేని ముద్ర వేశారు, మండలాలను అన్నింటిని అభివృద్ధి చేయడంలో ఎనలేని కృషి చేసి, నూతన మండలంగా ఏర్పాటు చేయడమే కాకుండా బస్ డిపో, డిగ్రీ, ఇంటర్ ప్రభుత్వ కాలేజీలను, ప్రభుత్వ హాస్పిటల్, బస్టాండ్, తోరూర్రెం పట్టణ కేంద్రంలో 33/11 కెవి సబ్ స్టేషన్, వడ్డేకొత్తపల్లిలో 220/11 కెవి సబ్ స్టేషన్, ను ఎంతో శ్రమ ఫలితంగా ఎన్నో ప్రభుత్వ సౌకర్యాలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసినటువంటి యతిరాజారావు విగ్రహాన్ని కచ్చితంగా మండల కేంద్రంలో ఏర్పాటుతో చేయడంతోపాటు యతిరాజారావు పార్కులో సగం విగ్రహమే కాకుండా నిండు నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, తొర్రూర్ తో పాటు నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ ఎంతో కాలంగా ఎన్నోసార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడం వింతగా ఉందని, దీనిపై వెంటనే మంత్రి స్పందించి విగ్రహ ఏర్పాటులో చొరవ తీసుకోవాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు తొర్రూర్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన ఆదర్శనీయుడు మార్గదర్శకుడు ప్రజల మనిషి మనసున్న మహారాజు చెన్నూర్ టైగర్ ను విగ్రహరూపంలోనైనా ఏర్పాటు చేయాలని తొర్రూరు పట్టణ శ్రేయోభిలాషులు కోరుకుంటున్నారు,ఇకనైనా ప్రజల ఆకాంక్షల మేరకు తొర్రూర్, పాలకుర్తి దేవరుప్పుల, కొడకండ్ల, రాయపర్తి మరియు పెద్దవంగర మండల కేంద్రాలలో యతిరాజారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది

గార్ల, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం నిరంకుశ రాక్షస పాలన కొనసాగుతున్నదని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్ర ప్రజల రాక్షస పాలనకు చరమగీతం పాడి రామ రాజ్య పాలనను ఎన్నుకోబుతున్నారని బిజెపి హైదరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఖమ్మం ఎంపి అభ్యర్థిగా పోటీచేసిన వాసుదేవరావు అన్నారు. శుక్రవారంనాడు స్థానిక గ్రామ పంచాయతీ సమీపంలో బిజెపి మండల అధ్యక్షుడు జశ్వంత్ ఠాగూర్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ గార్ల మండల కార్నర్ మీటింగ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసుదేవరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలన రాక్షస పాలనగా ఉందని రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పేదవానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు , ఇంటింటికి నల్ల ప్రతి జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మనబడి, దళిత బంధు, గిరిజన బంధు కార్యక్రమం ఏ ఒక్కటి పూర్తి స్థాయిలో చేపట్టకపోవడం సిగ్గుచేటని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నిరుద్యోగ భృతి ఇస్తానన్న కేసీఆర్ ఏ ఒక్క నిరుద్యోగికి ఇంతవరకు భృతి చెల్లించలేదని అన్నారు. మానుకోట జిల్లాలో నిర్మించినటువంటి ఐదువేల డబుల్ బెడ్ రూమ్ లకు గాను రెండువేల మందికే డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడం జరిగిందిని మిగిలిన 3000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తాగుబోతులకు అడ్డాలుగా మారాయని ఆరోపించారు. గార్ల రాంపురం హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మిస్తామని బిల్లు సాంక్షన్ అయిందని టపాసులు కాల్చిన బిఆర్ఎస్ నాయకులు ఇంతవరకు ఎటువంటి పనులు మొదలు పెట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే హరిప్రియ ఇల్లందు నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిరుద్యోగులకు ఉద్యోగాలు రాంపురం హైలై బ్రిడ్జి వంతెన పేద ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇల్లెందు నియోజకవర్గంలో తిరిగితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి విమల కుమార్ జైన్, ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ బాలగని గోపికృష్ణ భద్రాద్రి కొత్తగూడెం అధికార ప్రతినిధి రామ్ చంద్ర నాయక్ ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు సోమ సుందర్ ,మండల నాయకులు నాగేంద్రబాబు, బుచ్చిబాబు ,దేవా, శేఖర్, ప్రశాంత్, చిరంజీవి ,వీర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట

## బిఆర్ఎస్ పాలన అంతా అవినీతిమయం

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 10, మనం న్యూస్ః రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలన పూర్తిగా అవినీతిమయమైందని బీజేపి సీనియర్ నేత జీవిత రాజశేఖర్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి బీజెజి జెండా ఆవిష్కరించిన అనంతరం పోచమ్మ దేవాలయం వద్ద నిర్వహించిన ప్రజాగోస బీజేపి భరోసా కార్నర్ మీటింగ్లో జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస పాలనలో సామాన్య ప్రజలు బతకలేకుండా ఉన్నారని, జనం బ్రతకడానికి బీజేపిని గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల కష్టాలు కనిపించడం లేదని, ప్రజలందరూ అవినీతి తెరాసను గద్దె దించేందుకు 6359119119 నెంబర్కు మిస్డ్ కాల్ ఇచ్చి బీజేపికి మద్దతు ప్రకటించాలని కోరారు. సిద్దిపేటలో జరుగుతున్న అరాచకాలు చూస్తుంటే సినిమా విలన్లు కూడా సరిపోరని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మిషన్ భగీరథ పథకం విజయవంతమైతే బాలవికాస కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారన్నారు. సిద్దిపేట డబుల్ బెడ్రూమ్ల పంపిణీలో భారీగా అవినీతి జరిగిందని చెప్పడానికి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ సాక్ష్యమని ఆరోపించారు.బీజేపి పట్టణ అధ్యక్షులు పత్రి శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు వంగ రామచంద్రారెడ్డి, విద్యాసాగర్, బాలేష్ గౌడ్, ముచ్చర్ల నాగరాజు, దాబా నరేష్, మార్కండేయులు, బీజేపి మహిళా మోర్చ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 10, మనం న్యూస్ః కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి డా. కాశీనాథ్, ఎంపిపి వంగ సవిత ప్రవీణ్రెడ్డి, ఎంపిడిఓ సమ్మిరెడ్డిలు కోరారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో గత పది రోజుల పాటు నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో సమస్యలు గుర్తించిన వారికి శుక్రవారం డిఎంహెచ్ఓ డా. కాశీనాథ్ కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు విడుతలలో మిగిలిపోయిన ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగులో భాగంగా సమస్యలు గుర్తించిన 92 మందికి కళ్లద్దాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం బొగ్గులోనిబండలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వంగ లక్ష్మి నరసింహారెడ్డి, ఏపిఓ శ్రీనివాస్రావు, పిఏసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజ్కుమార్, కంటి వెలుగు సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి ద్యావ శ్రీనివాస్రెడ్డి సస్పెండ్

బెజ్జంకి, ఫిబ్రవరి 10, మనం న్యూస్ః పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వ్యక్తిని బిఆర్ఎస్ పార్టీ హై కమాండ్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున పార్టీ నుండి సస్పెండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి , క్రమశిక్షణ చర్యలు ఉల్లంఘించినందున ద్యావ శ్రీనివాస్రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్రెడ్డి తెలిపారు.

## 24 గంటల కరెంటు ఇవ్వాల్సిందే

నంగునూరు, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇవ్వాలని శుక్రవారం మండల కేంద్రమైన నంగునూరులోని వివేకానంద చౌరస్తా వద్ద నంగునూరు గ్రామస్తులతో పాటు టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల కరెంటు అందిస్తున్నామని గొప్పలు చెప్పకోవడం తప్ప కరెంటు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు వ్యవసాయానికి 24 గంటల కరెంటును ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. విషయం తెలుసుకున్న రాజ్గోపాల్పేట ఎస్ఐ మహిపాల్రెడ్డి సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని ఆందోళన చేస్తున్న వారికి నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపజేశారు.

## పాలమాకులలో స్వయం స్వపరిపాలన దినోత్సవం

నంగునూరు, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : నంగునూరు మండల పరిధిలోని పాలమాకుల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్గా మురళీకృష్ణ, డిఈఓగా సాయిచరణ్, తహసీల్దార్గా శశివర్ధన్, ఎంపిడిఓగా హర్షిత్, ఎంఈఓగా హార్మోన్, ప్రధానోపాధ్యాయులుగా సందీప్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుగా అక్షిత, పిఈటిలుగా మనీష్, ప్రవీణ్, అటెండర్గా దుర్గా ప్రసాద్ వ్యవహరించారు.ప్రధానోపాధ్యాయులు రాములు, భూపతిరెడ్డి, ఉమాదేవి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు వరం వంటిది కంటి వెలుగు

గార్ల, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం వృద్ధులకు వరంవంటిదని గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ అన్నారు. శుక్రవారంనాడు గార్ల మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ నూతన భవనంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించి ఆర్డర్ చేసిన కళ్లద్దాలను 26 మంది వృద్ధులకు సర్పంచ్ బన్సిలాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు అనంతరం . ఈ సందర్భంగా బన్సిలాల్ మాట్లాడుతూ కంటి చూపు మందగించిన వృద్ధులకు తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు ఎంతో ఉపయోగకంగా ఉంటుందన్నారు.

## స్మిత్ చేజార్చినా.. రోహిత్ శర్మను కమిన్స్ వదల్లేదు



నాగ్‌పూర్: ఆస్ట్రేలియాతో తొలి టెస్ట్లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ (212 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్సులతో 120) అసాధారణ పోరాటానికి తెరపడింది.ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ బౌలింగ్లో రోహిత్ క్లీన్ బౌల్ అయ్యాడు. స్టీవ్ స్మిత్ రూపంలో లైఫ్ లభించినా రోహిత్ అందిపుచ్చుకోలేకపోయాడు. స్పిన్నర్లను రోహిత్ శర్మ సమర్థవంతంగా ఆడటంతో అతని వికెట్ కోసం శతవిధాల ప్రయత్నించిన కమిన్స్.. చివరకు తానే బంతిని అందుకొని ఫలితాన్ని అందుకున్నాడు. కమిన్స్ వేసిన 80వ ఓవర్ మూడో బంతికి రోహిత్ శర్మ స్లిప్ క్యాచ్ ఇవ్వగా.. స్టీవ్ స్మిత్ నేలపాలు చేశాడు. ఆఫ్ స్టంప్ దిశగా వేసిన బంతి రోహిత్ బ్యాట్ ఎడ్జ్ తీసుకొని స్లిప్ వైపు దూసుకెళ్లింది. ఈ లాలిపాప్ క్యాచ్ను అందుకోవడంలో స్మిత్ విఫలమవ్వగా.. రెండు పరుగులు వచ్చాయి. బంగారం లాంటి అవకాశాన్ని స్మిత్ నేలపాలు చేశాడని కామెంటేటర్లు చెబుతుండగానే.. రోహిత్ క్లీన్ బౌల్ అయ్యాడు. కమిన్స్ వేసిన ఆఫ్ స్టంప్ లెంగ్త్ బాల్ అతని ఆఫ్ వికెట్ను ఎగరగొట్టేసింది. రోహిత్ బ్యాట్, ప్యాడ్ గ్యాప్ నుంచి బంతి దూసుకెళ్లింది. దాంతో స్టీవ్ స్మిత్ ఊపిరి పీల్చుకున్నాడు. రోహిత్ శర్మ వికెట్తో 6వ వికెట్కు నమోదైన 61 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. 77/1 ఓవ్నైట్ స్కోర్తో రెండో రోజు ఆట ప్రారంభించిన భారత్..ఆసీస్ బౌలర్లను సమర్థవంతంగా ఎదు ర్కొంది. రోహిత్కు అండగా నిలిచిన అశ్విన్ (23) మర్ఫీ బౌలింగ్లో ఎల్బీగా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ(12)తో రోహిత్ మరో వికెట్ పడకుండా ఆడటంతో భారత్ 151/3 ఓవ్నైట్ స్కోర్తో లంచ్ బ్రేక్ వెళ్లింది. లంచ్ విరామం తర్వాత తొలి బంతికే విరాట్ కోహ్లీ (12) మర్ఫీ బౌలింగ్లో కీపర్ క్యాచ్గా వెనుదిరిగాడు. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన జడేజాతో రోహిత్ పోరాడాడు. ఈ క్రమంలోనే మర్ఫీ బౌలింగ్లో బౌండరీ బాది సెంచరీ సాధించాడు. టెస్ట్లో 9వ సెంచరీ బాదిన రోహిత్.. ఓవరాల్గా 43వ శతకాన్ని ఖాతాలో వేసుకున్నాడు. టెస్ట్ కెప్టెన్గా తొలి సెంచరీ బాదిన రోహిత్.. మూడు ఫార్మాట్లలో కెప్టెన్గా శతకం బాదిన తొలి భారత ప్లేయర్గా నిలిచాడు. ప్లేయర్గా కెప్టెన్గా మూడు ఫార్మాట్లలో సెంచరీలు బాదిన ఏకైక ప్లేయర్గా నిలిచాడు. ఆస్ట్రేలియాపై అత్యధిక సెంచరీలు బాదిన ఓపెనర్గా సచిన్(9) సరసన నిలిచాడు.

# రోహిత్ శర్మను ఓపెనర్‌గా ప్రమోట్ చేసింది నేనే: ఎమ్మెస్కే ప్రసాద్





నాగ్‌పూర్: టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ ప్రశంసల జల్లు కురిపించాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్ట్లో రోహిత్ శర్మ అసాధారణ బ్యాటింగ్తో ఆకట్టుకున్నాడని కొనియాడాడు.బ్యాటింగ్కు ప్రతికూలంగా ఉన్న వికెట్పై సెంచరీ చేయడం ఆశామాషీ వ్యవహారం కాదని, ఈ తరహా వికెట్లపై ఎలా బ్యాటింగ్ చేయాలో రోహిత్ అందరికి సూచాంచాడని తెలిపాడు. ఇక రోహిత్ శర్మ సెంచరీలో తమకు కూడా క్రెడిట్ ఇవ్వాలని, అతన్ని ఓపెనర్గా ప్రమోట్ చేసింది తన సారథ్యంలోని సెలెక్షన్ కమిటీనే అని గుర్తు చేశాడు.

**మాకు క్రెడిట్ ఇవ్వాలి..**

తొలి టెస్ట్ రెండో రోజు ఆట అనంతరం స్టార్ స్పోర్ట్స్ తెలుగు పోస్ట్ మ్యాచ్ ప్రజంటేషన్లో మాట్లాడిన ఎమ్మెస్కే ప్రసాద్.. రోహిత్ శర్మ ఇన్నింగ్స్ను కొనియాడుతూ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'రోహిత్ శర్మ సెంచరీలో మాకు కూడా క్రెడిట్ ఇవ్వాలి. మా సెలెక్షన్ కమిటీనే అతన్ని ఓపెనర్గా ప్రమోట్ చేసింది. ఆ సమయంలో టెస్ట్ ఓపెనర్లుగా పృథ్వీ షా, మురళీ విజయ్ తడబడుతుండటం... మరోవైపు పుజారా, రహానే, కోహ్లీలతో మిడిలార్డర్ బలంగా ఉండటంతో మా సెలెక్షన్ కమిటీ రోహిత్ శర్మను ఓపెనర్గా ఆడిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేసింది.

**మిడిలార్డర్ బలంగా ఉండటంతో..**

వెంటనే అప్పటి కెప్టెన్ కోహ్లీ, కోచ్ రవిశాస్త్రితో పాటు రోహిత్ శర్మతో స్పెషల్ మీటింగ్ ఏర్పాటు చేశాం. ఓపెనర్గా ఆడుతావా? అని రోహిత్ను కోరగా.. ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేసేందుకు తాను సిద్దమని చెప్పాడు. సౌతాఫ్రికాతో సిరీస్లో ఓపెనర్గా బరిలోకి దిగిన రోహిత్ అదరగొట్టాడు.ఆ సిరీస్లో 500 ప్లస్ పరుగులు చేసి భారత్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు అదే జోరును కొనసాగిస్తున్నాడు.' ఎమ్మెస్కే ప్రసాద్ చెప్పుకొ చ్చాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్గా మారాయి.

**రోహిత్ శర్మ సెంచరీ..**

ఇక 77/1 ఓవ్నైట్ స్కోర్తో టీమిండియా రెండో రోజు ఆటను కొనసాగించగా.. రోహిత్ శర్మ(212 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్సతో 120) సెంచరీతో చెలరేగాడు. ఓవైపు బ్యాటర్లంతా విఫలమవ్వగా.. మరోవైపు అసాధారణ ఆటతీరుతో కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడాడు. అతనికి తోడుగా ఆల్రౌండర్లు రవీంద్ర జడేజా(170 బంతుల్లో 9 ఫోర్లతో 66 బ్యాటింగ్), అక్షర్ పటేల్(102 బంతుల్లో 8 ఫోర్లతో 52 బ్యాటింగ్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు. దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా 114 ఓవర్లలో 7 వికెట్లకు 321 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లలో మర్ఫీ(5/82) ఐదు వికెట్ల ఘనతను అందుకోగా.. నాథన్ లియోన్, ప్యాట్ కమిన్స్ తలో వికెట్ తీసారు. ప్రస్తుతం భారత్కు 144 పరుగుల భారీ ఆధిక్యం లభించింది.

## టీమిండియాకు షాక్.. చివరి టెస్టులకు కూడా స్టార్ దూరం?



ఆస్ట్రేలియా సిరీస్లో అదిరే ఆరంభం పొందిన టీమిండియాకు గట్టి షాక్ తగిలింది. వెన్నునొప్పి నుంచి కోలుకుంటూ టీమిండియాకు చాలా కాలంగా దూరంగా ఉంటున్న జస్ప్రీత్ బుమ్రా మరికొంత కాలం పాటు జట్టులో చేరడం అసాధ్యమని తెలుస్తోంది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అతను చాలా కీలకం అవుతాడని అంతకుముందు నిపుణులు భావించారు. కానీ గాయం నుంచి అతను పూర్తిగా కోలుకోలేదు. దీంతో తొలి రెండు టెస్టులకు ప్రకటించిన జట్టులో అతనికి చోటు దక్కలేదు.అయితే చివరి రెండు టెస్టులకు అతను అందుబాటులో ఉంటాడని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత జరిగే వన్డే సిరీస్లో కూడా బుమ్రా ఆడతాడని కొందరు చెప్పారు. అయితే ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, బుమ్రా పూర్తి ఫిట్నెస్ సాధించడానికి మరికొంత సమయం పడుతుందట. దీంతో ఆసీస్తో జరిగే చివరి రెండు టెస్టులకు కూడా అతను దూరం అవుతున్నట్లు బీసీసీఐ వర్గాలు చెప్తున్నాయి. దీనిపై ఇంకా ఎటువంటి అధికారిక ప్రకటనా రాకపోవడం గమనార్హం. కొన్నిరోజులుగా నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్సీయే)లో ఫుల్ టిల్ట్ బౌలింగ్ సెషన్స్లో బుమ్రా పాల్గొంటున్నాడని సమాచారం. ఈ క్రమంలో అతనికి వెన్నులో ఎలాంటి ఇబ్బంది ఎదురు కాలేదని, అదే ప్రస్తుతానికి శుభవార్త అని ఎన్సీయే వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలో ఆసీస్తో వచ్చే నెలలో జరిగే వన్డే సిరీస్లో అయినా అతను ఆడతాడా? అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే ఈ విషయంలో అప్పుడే నిర్ణయం తీసుకోకూడదని బీసీసీఐ భావిస్తోందట.ఈ ఏడాది చివర్లో వన్డే వరల్ కప్ ఉన్న నేపథ్యంలో టీమిండియాకు బుమ్రా చాలా కీలకం కానున్నాడు. కాబట్టి అతని విషయంలో రిస్క్ తీసుకోకూడదని బీసీసీఐ అనుకుంటోంది. కానీ వన్డేలకు బుమ్రా మళ్లీ అలవాటు పడటం, ఫామ్ అందుకోవడం చాలా ముఖ్యం. అందుకని ఆసీస్తో వన్డే సిరీస్లో అతన్ని ఆడించే అవకాశం ఉంది. ఈ విషయంపై వచ్చే వారంలో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారని సమాచారం.

# శతక్కొట్టిన రోహిత్.. అదరగొట్టిన ఆల్‌రౌండర్లు! భారత్‌కు భారీ ఆధిక్యం



నాగ్‌పూర్: ఆస్ట్రేలియాతో తొలి టెస్ట్లో టీమిండియా తన జోరు కొనసాగిస్తోంది. రెండో రోజు ఆటలోనూ రోహిత్ సేన ఆధిపత్యం చెలాయించింది.

కెప్టెన్ రోహిత్ శర్మ(212 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్సతో 120) సెంచరీతో చెలరేగగా.. ఆల్రౌండర్లు రవీంద్ర జడేజా(170 బంతుల్లో 9 ఫోర్లతో 66 బ్యాటింగ్), అక్షర్ పటేల్(102 బంతుల్లో 8 ఫోర్లతో 52 బ్యాటింగ్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు.

దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా 114 ఓవర్లలో 7 వికెట్లకు 321 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లలో మర్ఫీ(5/82) ఐదు వికెట్ల ఘనతను అందుకోగా.. నాథన్ లియోన్, ప్యాట్ కమిన్స్ తలో వికెట్ తీసారు. ప్రస్తుతం భారత్ 144 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. మరో 50 పరుగుల ఆధిక్యం అందుకుంటే దాదాపు ఈ మ్యాచ్ భారత్ వశమైనట్లే.

**అశ్విన్ దూకుడు.. భారత్కు శుభారంభం..**

77/1 ఓవ్నైట్ స్కోర్తో రెండో రోజు ఆట ప్రారంభించిన భారత్.. ఆసీస్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంది. కెప్టెన్ రోహిత్ శర్మకు అండగా అశ్విన్ రాణించాడు. ఓ సిక్స్, రెండు బౌండరీలతో అటాకింగ్ గేమ్ ఆడాడు. క్రీజులో సెట్ అవుతున్న ఈ జోడీని మర్ఫీ విడదీసాడు.అశ్విన్(23)ను వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు.అంపైర్ ఔటివ్వకపోయినా.. రివ్యూ తీసుకొని ఆసీస్ ఫలితం సాధించింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన చతేశ్వర్ పుజారా(7) ఆసీస్ ట్రాప్లో పడ్డాడు. ఫైన్ లెగ్ ఫీల్డర్తో వ్యూహం రచించిన ఆసీస్ పుజారాను బుట్టలో వేసుకుంది.

**కోహ్లీ, సూర్య, శ్రీకర్ విఫలం..**

దాంతో క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ(12)తో రోహిత్ మరో వికెట్ పడకుండా ఆడటంతో భారత్ 151/3 ఓవ్నైట్ స్కోర్తో లంచ్ బ్రేక్ వెళ్లింది. లంచ్ విరామం తర్వాత తొలి బంతికే విరాట్ కోహ్లీ (12) మర్ఫీ బౌలింగ్లో కీపర్ క్యాచ్గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన అరంగేట్ర ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ బౌండరీతో జోరు కనబర్చాడు.కానీ లయన్ స్టన్నింగ్ డెలివరీకి క్లీన్ బౌల్ అయ్యాడు. దాంతో 168 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన భారత్.. ఆలౌట్ అవుతుందా? అనిపించింది. కానీ క్రీజులోకి వచ్చిన జడేజాతో రోహిత్ పోరాడాడు. ఆసీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగిన రోహిత్..మర్ఫీ బౌలింగ్లో బౌండరీ బాది సెంచరీ సాధించాడు. రోహిత్కు ఇది 9వ టెస్ట్ సెంచరీ కాగా.. ఓపెనర్గా 6వ టెస్ట్ శతకం.

**అదరగొట్టిన జడేజా, అక్షర్**

మరోవైపు జడేజా సైతం పిచ్కు తగ్గట్లు బ్యాటింగ్ చేస్తూ నిలదొక్కుకున్నాడు. ఈ జోడీని విడదీసేందుకు విశ్వ ప్రయత్నం చేసిన కెప్టెన్ కమిన్స్.. చివరకు తానే రంగంలోకి దిగాడు. అద్భుత డెలివరీతో రోహిత్ ఆటకు బ్రేక్లు వేసాడు. స్మిత్ క్యాచ్ చేజార్చినా.. క్లీన్ బౌల్డ్తోనే రోహిత్ను పెవిలియన్ చేర్చాడు. దాంతో 6వ వికెట్కు నమోదైన 61 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం బ్యాటింగ్కు వచ్చిన శ్రీకర్ భరత్(8)సైతం నిరాశపరిచాడు.

అక్షర్ పటేల్ సాయంతో 114 బంతుల్లో రవీంద్ర జడేజా హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అక్షర్ సైతం ఆసీస్ బౌలింగ్ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. 8 బౌండరీలతో 94 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోవడంతో భారత్ పటిష్ట స్థితిలో నిలిచింది. ఆట చివరి ఓవర్లో జడేజా ఇచ్చిన క్యాచ్ను స్మిత్ నేలపాలు చేశాడు.

## మరోసారి ఈ మాస్ డైరెక్టర్‌తో బాలయ్య.?



ప్రస్తుతం నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన లేటెస్ట్ హిట్ చిత్రం వీరసింహా రెడ్డి కోసం తెలిసిందే. దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కించిన యాక్షన్ అండ్ ఎమోషనల్ చిత్రం బాలయ్య కెరీర్ లో అఖండ తర్వాత మరో హిట్ గా నిలిచింది. ఇక వరుస హిట్స్ తో ఫామ్ లో ఉన్న బాలయ్య నెక్స్ట్ తన 108 సినిమాని దర్శకుడు అనీల్ రావిపూడి తో ప్లాన్ చేయగా దీనిపై కూడా సాలిడ్ హైప్ ఉంది. ఇక ఈ సినిమా తర్వాత బాలయ్య ఏ దర్శకుడు తో వర్క్ చేస్తారు అనేది ఆసక్తిగా మారింది. అందుకు ఆల్రెడీ యంగ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ తో సినిమా చేసే ఛాన్స్ ఉందని టాక్ వచ్చింది. ఇక ఇపుడు అయితే మాస్ దర్శకుడు పూరి జగన్నాథ్ కి బాలయ్య మరోసారి ఛాన్స్ ఇచ్చినట్టుగా కొన్ని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇది వరకే వీరి కాంబోలో వచ్చిన పైసా వసూల్ చిత్రం అంతగా రాణించకపోయినప్పటికీ బాలయ్య పూరి తో మళ్ళీ వర్క్ చేయడానికి ఆసక్తి కనబరిచారు. మరి ఈ సెన్సేషనల్ కాంబో అయితే మళ్ళీ రిపీట్ అవుతుందో లేదో కాలమే నిర్ణయించాలి.

## ఆసక్తికరంగా బిచ్చగాడు - 2 'స్నీక్ పీక్' ట్రైలర్




ఏడేళ్ల క్రితం విజయ్ ఆంటోనీ హీరోగా శశి దర్శకత్వంలో తెరకెక్కిన బిచ్చగాడు మూవీ ఎంతో పెద్ద సక్సెస్ అందుకున్న సంగతి తెలిసిందే. ఇక ఈమూవీకి ఇటీవల సీక్వెల్ ని ప్రారంభించారు విజయ్. ఆయన స్వయంగా నటిస్తూ, దర్శకత్వం వహించిన బిచ్చగాడు 2 నుండి ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్ అందరినీ ఆకట్టుకుని మూవీ పై మంచి అంచనాలు ఏర్పరిచాయి.ఇక నేడు కొద్దిసేపటి క్రితం ఈ మూవీ నుండి మొదటి 3.52 నిమిషాల నిడివి గల స్నీక్ పీక్ ట్రైలర్ ని యూట్యూబ్ లో విడుదల చేసారు మేకర్స్. బ్రెయిన్ ట్రాన్స్ ప్లాంటేషన్ వంటి ఆసక్తికర ఎలిమెంట్స్, ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్స్ తో తెరకెక్కిన ఈ స్నీక్ పీక్ కి ఆడియన్స్ నుండి మంచి రెస్పాన్స్ లభిస్తోంది. కాగా మనీ ఈజ్ ఇంజురియస్ టూ ద వరల్ అనే కాన్సెప్ట్ తో రూపొందిన బిచ్చగాడు 2 మూవీ సమ్మర్ 2023 కానుకగా ఈ మూవీ రిలీజ్ కానుంది. విజయ్ ఆంటోని ఫిలిమ్స్ కార్పొరేషన్ సంస్థపై ఫాతిమా విజయ్ ఆంటోని ఈ మూవీని భారీ స్థాయిలో నిర్మించారు.

## మనం సినిమా

### శాకుంతలం కొత్త రిలీజ్ డేట్ వచ్చేసింది




స్టార్ హీరోయిన్ సమంత మెయిన్ లీడ్ లో నటించిన తన లాస్ట్ సినిమా యశోదతో తన కెరీర్ లో భారీ హిట్ అందుకోగా దీని తర్వాత సమంత నుంచి రానున్న లేటెస్ట్ చిత్రం శాకుం తలం కూడా ఒకటి. ఈ సినిమా కూడా పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ కి ప్లాన్ చేస్తుండగా దీనిని ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ భారీ బడ్జెట్ తో తెరకెక్కించారు. అయితే ఈ సినిమా అనుకున్నట్టుగా మాత్రం రిలీజ్ డేట్కి వాయిదా పడుతూ వస్తుంది. ఇక ఫైనల్ ఆ అయితే మేకర్స్ ఇప్పుడు సరికొత్త డేట్ ని అనౌన్స్ చేశారు. నిజానికి ఈ ఫిబ్రవరి రెండో వారం లోనే రిలీజ్ కావాల్సి ఉన్న ఈ చిత్రం వచ్చే నెల ఏప్రిల్ 14న రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి ఈ సినిమాలో సమంత మరో అద్భుతమైన రోల్ లో నటించగా తనకి మేల్ లీడ్లో దేవ్ మోహన్ నటించాడు. అలాగే మణిశర్మ సంగీతం అందించగా దిల్ రాజు మరియు గుణ ఆరట్స్ వారు సంయుక్తంగా నిర్మాణం వహించారు.

### వినరో భాగ్యము విష్ణుకథ ఆడియో లాంఛ్‌కి డేట్ ఫిక్స్




యంగ్ హీరో కిరణ్ అబ్బవరం మరియు కాశ్మీరా పరదేశి ప్రధాన జంటగా నటించిన రాబోయే తెలుగు చిత్రం వినరో భాగ్యము విష్ణు కథ, ఫిబ్రవరి 17, 2023న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్కి సిద్ధమవుతోంది. యాక్షన్ కామెడీ డ్రామాకి మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం తిరుపతిలో జరగనుందని తాజాగా చిత్ర నిర్మాతలు సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈవెంట్ ఫిబ్రవరి 12, 2022న సాయంత్రం 4 గంటలకు జరుగుతుంది. లాంచ్ ఈవెంట్కు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. ఎఅ2 పిక్చర్స్ బ్యానర్పై బన్నీ వాస్ నిర్మించిన ఈ సినిమా లో మురళీ శర్మ, ఆమని, దేవి ప్రసాద్, ప్రవీణ్, ఎల్బి శ్రీరామ్ మరియు ఇతరులు ప్రముఖ పాత్రలు పోషించారు. చైతన్ భరద్వాజ్ సంగీత దర్శకుడు కాగా, డేనియల్ విశ్వాస్ సినిమాటోగ్రఫి అందిస్తున్నారు.

## వెన్నెల వానను తలపిస్తున్న ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి టీజర్



**వేడుకగా జరిగిన ' ఫలానా అబ్బాయి - ఫలానా అమ్మాయి' టీజర్ విడుదల వేడుక**

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఫీల్ గుడ్ రొమాంటిక్ ఫిల్మ్ 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'. టీజీ విశ్వ ప్రసాద్, పద్మజ దాసరి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సహ నిర్మాతగా వివేక్ కూచిభొట్ల, వ్యవహరిస్తున్నారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న ఈ చిత్రానికి అతికొద్ది కాలంలోనే రచయితగా, దర్శకుడిగా తనదైన ముద్ర వేసిన శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహిస్తున్నారు. 'కళ్యాణ వైభోగమే' చిత్రంతో వెండితెరపై మ్యాజిక్ చేసిన హిట్ జోడి నాగశౌర్య, మాళవిక నాయర్ ఈ చిత్రంలో హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. నాగశౌర్య, శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న మూడో సినిమా ఇది. గతంలో వారి కలయికలో వచ్చిన 'ఊహలు గుసగుసలాడే', 'జ్యో అచ్యుతానంద' సినిమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆ చిత్రాలలోని సన్నివేశాలు, సంభాషణలు, సంగీతం కట్టిపడేశాయి. నటుడిగా శ్రీనివాస్ అవసరాల ఎన్నో సినిమాలతో ఆకట్టుకున్నప్పటికీ.. ఆయన రచనకి, దర్శకత్వానికి ఫిదా అయిన ప్రేక్షకులు ఆయన దర్శకత్వంలో మూడో సినిమా కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ముచ్చటగా మూడోసారి నాగశౌర్యతో కలిసి దర్శకుడిగా వెండితెరపై వెన్నెల వాన కురిపించడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే విడుదలైన 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి' ఫస్ట్ లుక్ కి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. గురువారం సాయంత్రం ఈ చిత్ర టీజర్ విడుదలైంది. హైదరాబాద్ లో జరిగిన టీజర్ విడుదల కార్యక్రమంలో కథానాయకుడు నాగశౌర్య, కథానాయిక మాళవిక నాయర్, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల తదితరులు పాల్గొన్నారు.

## పొన్నియిన్ సెల్వన్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కి డేట్ ఫిక్స్



డైరెక్టర్ మణిరత్నం దర్శకత్వంలో విక్రమ్, ఐశ్వర్య రాయ్ బచ్చన్, జయం రవి, కార్తీ, త్రిష, జయరామ్, ఐశ్వర్య లక్ష్మి, శోభిత ధూళిపాళ, ప్రభు, ఆర్. శరత్ కుమార్, విక్రమ్ ప్రభు, ప్రకాష్ రాజ్ లు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం పొన్నియిన్ సెల్వన్. ఈ పీరియడ్ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్ థియేటర్ల లో విడుదల అయ్యి ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ చిత్రం తమిళనాట సెన్సేషన్ క్రియేట్ చేయడం జరిగింది. అయితే ఈ చిత్రం ఇప్పుడు వరల్ టెలివిజన్ ప్రీమియర్ గా బుల్లితెర ప్రేక్షకులను అలరించడానికి సిద్ధం అవుతోంది. జెమిని టీవీ లో ఫిబ్రవరి 19 న సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానుంది. మద్రాస్ టాకీస్ మరియు లైకా ప్రొడక్షన్స్ ల పై నిర్మించిన ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ. ఆర్ రెహమాన్ సంగీతం అందించారు. బుల్లితెర పై ఈ చిత్రం ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.